ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY






ఆదివారం 03 మే 2026 | సంపుటి: 28 సంచిక: 38 | Sunday 03 May 2026 | Vol.No 28 Issue No .38 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

## బతుమ్మకుంట ముమ్మాటికీ చెరువే

- అక్కడ చెరవు పదెకరాల్లో ఉన్నట్లు నాసా చిత్రాలు ఉన్నాయి
- ఎడ్ల సుధాకర్ హైకోర్టుకు వెళ్లడంపై హైడ్రా కమిషనర్ వివరణ



మిగతా 2లో..

# ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 6వేల కోట్లు చెల్లింపు
- జూన్ 1లోగా ఆరోగ్య భద్రతా కార్డులను అందిస్తాం
- ఉద్యోగ సంఘాలతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్,మే2 : పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సంబంధించిన రూ. 6000 కోట్ల పెండింగ్ బకాయిలను 100 రోజుల్లో చెల్లించడం, అలాగే జూన్ 1 నాటికి ఉద్యోగులందరికీ ఆరోగ్య కార్డులు జారీ చేయడం అనే నాలుగు కీలక నిర్ణయాలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉద్యోగుల జీతాల పెంపుపై నిర్ణయం తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నందున, PRC కమిషన్ తన నివేదికను వెంటనే సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఉద్యోగ సంఘాలు ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశమై, తమ సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని సూచించారు. ఉద్యోగుల జేఏసీతో సమావేశమైన సీఎం, వారి పెండింగ్ డిమాండ్లపై చర్చించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తీసుకున్న తొలి కీలక నిర్ణయాలలో ఒకటి, ప్రతి నెలా మొదటి తేదీనే ఉద్యోగులకు జీతాల

మిగతా 2లో..



## గ్లోబల్ బిజినెస్ హబ్‌గా తెలంగాణ

- ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ లోగో ఆవిష్కరణలో శ్రీధర్ బాబు

హైదరాబాద్,మే2 : తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు 'ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ ఇటూ ఇ ' అనే అంతర్జాతీయ వేదిక లోగోను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ వేదిక ద్వారా తెలంగాణలోని వ్యాపారులు, ఎగుమతిదారులు, విద్యార్థులు, స్టార్టప్‌లు, నిపుణులు అంతర్జాతీయ అవకాశాలను అన్వేషించి ప్రపంచ స్థాయిలో విస్తరించే అవకాశాలు కల్పించబడతాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఇలాంటి అంతర్జాతీయ వేదికలు వ్యాపారవేత్తలకు, ఎగుమతిదారులకు, యువతకు కొత్త అవకాశాలను తీసుకువస్తాయని అన్నారు. తెలంగాణను గ్లోబల్ బిజినెస్ హబ్‌గా నిలబెట్టడంలో ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వ్యాపారులు, ఎగుమతిదారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి ముందుకు తీసుకెళ్తున్న సందీప్ కుమార్ ను ఈ

మిగతా 2లో..

## రైతు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం

- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం



సిద్దిపేట,మే2 : రైతన్నల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర

మిగతా 2లో..

## లేహ్‌లో బుద్ధుని అవశేషాల ప్రదర్శన

- ప్రదర్శనను ప్రారంభించిన అమిత్ షా



మిగతా 2లో..

## సిరిసిల్ల వాసుల మృతిపై కెటిఆర్ సంతాపం

- ఉస్మానియా మార్చురీ వద్ద మృతులకు నివాళి



హైదరాబాద్,మే2 : శంషాబాద్ వద్ద ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆరుగురు సిరిసిల్ల వాసుల పార్థివ దేహాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ మార్చురీ వద్ద ఆయన నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం

మిగతా 2లో..

## సిబ్బంది, ప్రయాణికులతో మర్యాదగా ఉండాలి

- వేధింపులకు గురిచేయడం సరికాదు
- ఆర్టీసీ అధికారులకు మంత్రి పొన్నం హితవు

హైదరాబాద్,మే2 : కిందిస్థాయి ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికుల విషయంలో ఆర్టీసీ అధికారులు సానుకూలంగా ఉండాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సిబ్బందిని వేధింపులకు గురిచేయకుండా ప్రేమతో, సానుకూల దృక్పథంతో పనులు చేయించాలని డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం నిర్వహించారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలకు జరిగిన సమావేశంలో కార్మిక



మిగతా 2లో..

## కర్మన్ ఘాట్ ఆంజనేయుడి సేవలో అభిషేక్ శర్మ

- దర్శనం కల్పించిన ఆలయ అధికారులు



మిగతా 2లో..

## సుప్రీంలో మమతా బెనర్జీకి చుక్కెదురు

- కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయమే - సుప్రీం



న్యూఢిల్లీ,మే2 : సుప్రీంకోర్టులో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఓట్ల లెక్కింపులో కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం

మిగతా 2లో..

## సర్వోదయ తెలంగాణ కోసం పాంచజన్యం పూరించాం

- అన్ని వర్గాల ప్రజల సంక్షేమం లక్ష్యంగా పోరాటం
- ప్రజలకు విద్య, వైద్యం కోసం ప్రత్యేక దృష్టి
- ప్రతి అంశంపైనా స్పష్టమైన విధానంతో సాగుతాం
- మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో కవిత




హైదరాబాద్,మే2 : తెలంగాణ రక్షణసేన ఐదు అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుందని కల్వకుంట్ల కవిత అన్నారు. పాంచజన్యం పూరించామని, ఇక విజయపథంలోకి దూసుకు పోతామని అన్నారు. సర్వోదయ తెలంగాణ లక్ష్యంగా పోరాటం చేస్తామని అన్నారు. ఎంత పెద్ద ఆరోగ్య సమస్య వచ్చినా.. పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కవిత మాట్లాడారు. పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ధాన్యం కొనుగోళ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు రోజులతరబడి పడిగాపులు కాస్తున్నారు. ధాన్యం కుప్పల పైనే ప్రాణాలు విడుస్తున్నారు. ప్రభుత్వాలు ఇస్తున్న హామీల వల్ల ఉపాధి అంటే హాస్యాస్పదమైంది. మేం చెప్పే ఉపాధి కల్పన అంటే.. ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాదు. యువత, మహిళలు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. యువత, మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దే ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రూ. 2 లక్షల

మిగతా 2లో..

## ఉత్తమ్ కెసిఆర్ కోవర్ట్

- పౌరసరఫరాలో అత్యంత అవినీతి,
- నిజామాబాద్ ఎంపి అర్వింద్ ఆరోపణలు



హైదరాబాద్,మే2 : కాంగ్రెస్ నేతలకు ఎంపీ ధర్మపురి అర్వింద్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. దేశవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరగడానికి కారణం తెలియక రాహుల్‌గాంధీ పిల్ల చేష్టలు చేస్తున్నారని మండిపడ్డారు. చెప్పులు, దుస్తులు సరిగా వేసుకోవడానికి రాని వ్యక్తి దేశంలో ప్రధాన విపక్ష పార్టీ లీడర్ అనుకోవడానికి సిగ్గుగా ఉందన్నారు. శనివారం ఎంపీ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక చేసిందేమీ లేదని విమర్శించారు. కుటుంబ సభ్యుల ఆస్తులు పెంచుకోవడంపైనే రేవంత్‌కు శ్రద్ధ అంటూ వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కేసీఆర్ కోవర్ట్ అని ఎంపీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క సివిల్ సప్లై శాఖలోనే అత్యంత అవినీతి జరుగుతోందని అన్నారు. ఇరిగేషన్ శాఖలో కేసీఆర్ కోవర్ట్‌లనే ఉద్యోగులుగా


మిగతా 2లో..

## ఢిల్లీలో యువ జడ్జి ఆత్మహత్య



న్యూఢిల్లీ,మే2 : దక్షిణ ఢిల్లీలోని సప్దర్‌గంజ్ ప్రాంతంలో జడ్జి ఒకరు ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు. జడ్జి అమన్ కుమార్ శర్మ (30) మృతదేహాన్ని ఆయన ఇంట్లో చూసిన బంధువు ఒకరు పోలీసులకు సమాచారం అందించారు. శనివారం మధ్యాహ్నం 1.45 గంటల సమయంలో తమకు కాల్ వచ్చిందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని వారు పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అసలేం జరిగిందో తెలుసుకునేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. జడ్జి అమన్ కుమార్ శర్మ 2018లో సింబయాసిస్ లా స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2019 జూన్ 19న ఢిల్లీ జుడీషియల్ సర్వీసెస్‌లో చేరారు. తన కెరీర్‌లో ఆయన పలు కోర్టుల్లో వివిధ సివిల్, క్రిమినల్ కేసులను డీల్ చేశారు. గతేడాది అక్టోబర్‌లో ఆయన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు.

## పవన్‌కు సిఎం చంద్రబాబు పరామర్శ



హైదరాబాద్,మే2 : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను పరామర్శించారు. ఇటీవల పవన్ కళ్యాణ్‌కు సర్జరీ జరగడంతో ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లోని పవన్ కళ్యాణ్ నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన సీఎం

మిగతా 2లో..

## సంపన్న అమ్మాయిలే టార్గెట్

- ఇన్‌స్టా వేదికగా వలపు వల
- ట్రాప్ చేసి లక్షల్లో వసూళ్లు,
- ఇద్దరు కేడీల్లో ఒకరి అరెస్ట్



హైదరాబాద్,మే2 : ఇన్‌స్టాగ్రామ్ వేదికగా యువతులను, ముఖ్యంగా సంపన్న కుటుంబాలకు చెందిన అమ్మాయిలను మాయమాటలతో ట్రాప్ చేసి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న ముఠా గుట్టును జూబ్లీహిల్స్ పోలీసులు రట్టు చేశారు. ఈ

మిగతా 2లో..

## పవన్‌కు సిఎం చంద్రబాబు పరామర్శ

చంద్రబాబు, తగినంత విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అలాగే వైద్యుల సలహాలను పాటించాలని కూడా చెప్పారు.తనను పలకరించడానికి వచ్చిన సిఎం చంద్రబాబుకు పవన్ కృతజ్ఞతు తెలిపారు.

## ఉత్తమ్ కెసిఆర్ కోవర్ట్

పెట్టుకున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం కంటే భారీ అవినీతి.. ఉత్తమ్ శాఖలో జరుగుతోందని అన్నారు. కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతోంది రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటూ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## గ్లోబల్ బిజినెస్ హబ్‌గా తెలంగాణ

సందర్భంగా మంత్రి అభినందిస్తూ, తెలంగాణ ప్రతిభను ప్రపంచానికి చేర్చే మంచి ప్రయత్నమని ప్రశంసించారు. ఈ సిరీస్‌లో భాగంగా మొదటి అంతర్జాతీయ మిషన్ సింగపూర్‌లో మే 21 నుంచి 24 వరకు నిర్వహించనున్నారు. ఈ పర్యటనలో వ్యాపార అవకాశాలు, భాగస్వామ్యాలు, అంతర్జాతీయ నెట్‌వర్కింగ్, మార్కెట్ అవగాహనపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. తదుపరి దశలో ఇతర దేశాల్లో కూడా ఇలాంటి మిషన్లు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని గ్లోబల్ సిరీస్‌గా విస్తరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ (ఇ2ఇ) అనేది అంతర్జాతీయ మార్కెట్లను పరిచయం చేసే ఒక సమగ్ర కార్యక్రమం. ఇందులో బిజినెస్ డెలిగేషన్లు, ఎగుమతి ప్రోత్సాహక పర్యటనలు, విద్యార్థుల గ్లోబల్ ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్‌లు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు, వ్యూహాత్మక నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ వేదిక స్థానిక ప్రతిభను అంతర్జాతీయ అవకాశాలతో అనుసంధానించే వంతెనగా పనిచేస్తుంది.

## రైతు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం

ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం రుణమాఫీ చారాణ చేసి.. బారాణ ఎగ్గొట్టిందని ఎద్దేవా చేశారు. శనివారం కుకునూర్‌పల్లి మండల కేంద్రంలోని బీరప్ప ఆలయ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు, బీఆర్‌ఎస్ నేత వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. హరీశ్‌రావు సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో పలువురు చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో సిద్దిపేట జిల్లాలో ఎక్కడలేని విధంగా బీరప్ప దేవాలయాన్ని అనాడు కేసీఆర్ చాలా చక్కగా నిర్మించారని తెలిపారు. ఒకప్పుడు గజ్వేల్‌లో మూగజీవాలకు నీరు, గ్రాసం దొరక్క జీవాలను మేపడానికి ఎక్కడికో వెళ్తుండేవారని.. కానీ కొండపోచమ్మ , మల్లన్నసాగర్ ప్రాజెక్టుతో నీరు, గ్రాసం కోసం వేరేవాళ్లు ఇప్పుడు మన దగ్గరకు వస్తున్నారని చెప్పుకొచ్చారు. జీవాలకు నట్టల మందు కూడా ఇవ్వడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చేతకావట్లేదని సెటైర్లు గుప్పించారు. బీఆర్‌ఎస్ హయాంలో భూముల ధరలకు రెక్కలు రాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూములను కోనేవారు, చూసేవారు లేరని హరీశ్‌రావు విమర్శించారు.

## లేహ్‌లో బుద్ధుని అవశేషాల ప్రదర్శన

జమ్మూ,మే2 : క్రీస్తు పూర్వానికి చెందిన గౌతమ బుద్ధుని పవిత్ర భౌతిక అవశేషాలు... ప్రజల సందర్శనార్థం లద్దాఖ్‌లో కొలువుదీరాయి. ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రస్తుత సిద్ధార్థనగర్ ప్రాంతంలో నేపాల్ సరిహద్దుకు సమీపంలో 1898లో లభించిన తథాగత బుద్ధుని అవశేషాలను ఇటీవల లేహ్ ప్రాంతానికి తరలించారు. ఈ బుద్ధ అవశేషాలను విలియమ్ క్లాక్స్‌టన్ పెప్పే అనే బ్రిటిష్ జమీందారు ఒక పురాతన స్తూపంలో కనుగొన్నాడు. అవశేషాల్లో అస్థికలతోపాటు 1500 విలువైన రాళ్లు, బంగారు ఆభరణాలు కూడా ఉన్నాయి. వీటిని గత సంవత్సరం భారత్‌కు అందజేశారు. తాజాగా లేహ్ ప్రాంతంలోని జీవేత్సల్‌లో 2569వ బుద్ధ పూర్ణిమ సంబరాల సందర్భంగా ఈ అవశేషాల ప్రదర్శనను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారం ప్రారంభించారు.

## సుప్రీంలో మమతా బెనర్జీకి చుక్కెదురు

మేరకు నడుచుకోవాల్సిందేనని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై టీఎంసీ నేతలు నమ్మకం ఉంచాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో పర్యవేక్షకులుగా కేవలం కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను మాత్రమే ఎలక్షన్ కమిషన్ నియమించడాన్ని సవాలు చేస్తూ టీఎంసీ వేసిన పిటిషన్‌ను కోల్‌కతా హైకోర్టు కొట్టివేసింది. కోల్‌కతా హైకోర్టు తీర్పును టీఎంసీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. టీఎంసీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ పి.ఎస్. నరసింహ, జయమాల్య బాగ్చీలతో కూడిన ప్రత్యేక ధర్మాసనం తాజాగా విచారించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా తమకు వ్యతిరేకంగా వెళ్తారనే టీఎంసీ వాదన సరికాదని ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగులపై విశ్వాసం ఉంచాలని సూచించింది. పర్యవేక్షకులుగా కేవలం కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను మాత్రమే నియమిస్తూ ఈసీ జారీ చేసిన సర్క్యులర్ నిబంధనలకు విరుద్ధంగా లేదని పేర్కొంది. ఓట్ల లెక్కింపు సమయంలో అక్కడ టీఎంసీ ప్రతినిధులు కూడా ఉంటారని వివరించింది. ఓట్ల లెక్కింపు సిబ్బందిని కేవలం ఒకే వర్గం నుంచి ఎంచుకునే వెసులుబాటు ఎలక్షన్ కమిషన్‌కు ఉందని పేర్కొంది. టీఎంసీ పిటిషన్‌పై తదుపరి ఆదేశాలు అవసరం లేదని పేర్కొంది. ఏప్రిల్ 13 నాటి ఆ సర్క్యులరే అమలవుతుందని స్పష్టం చేసింది.

## కర్మన్ ఘాట్ ఆంజనేయుడి సేవలో అభిశేక్ శర్మ

హైదరాబాద్,మే2 : సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ ప్లేయర్ అభిషేక్ శర్మ హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించాడు. శనివారం స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశాడు. అతడికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలను అభిషేక్ శర్మ.. తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. దీంతో అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గతంలో కూడా అతడు నగరంలోని బల్కంపేట ఎల్లమ్మ, జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దేవాలయాలను దర్శించుకున్నాడు. ఆదివారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఉప్పల్ వేదికగా తలపడనుంది. ఈ నేపథ్యంలో నగరానికి వచ్చిన అభిషేక్ శర్మ.. ప్రముఖ ఆలయాలను దర్శించుకుంటున్నాడు. ఇదిలా ఉండగా, ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత ప్రదర్శనలు చేస్తోంది. ఆడిన తొమ్మిది మ్యాచుల్లో ఆరు గెలిచి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. టోర్నీ ఆరంభంలో కాస్త తడబడినప్పటికీ.. తిరిగి పుంజుకుని గత ఐదు మ్యాచుల్లో వరుసగా విజయాలు సాధించింది. కాగా అభిషేక్ శర్మ 9 మ్యాచుల్లో 425 పరుగులు చేశాడు. ఇందులో 40 ఫోర్లు, 31 సిక్స్‌లు ఉన్నాయి. ఈ సీజన్‌లో అభిషేక్.. ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలు బాది అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడు.

## బతుమ్మకుంట ముమ్మాటికీ చెరువే

హైదరాబాద్,మే2 : హైదరాబాద్ బతుకమ్మ కుంట చెరువు భూమి తనదే అని, అక్కడ తాను వ్యవసాయం కూడా చేసినట్లు హైకోర్టును ఎడ్ల సుధాకర్ ఆశ్రయించిన క్రమంలో అందుకు ఆధారాలు లేవని, అయినా చెరువును ఆక్రమించి వ్యవసయాం చేయడం కూడా నేమేనని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఈ అంశం ఇటీవల పెద్దఎత్తున చర్చకు తెరలేపింది. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా స్పందించారు. బతుకమ్మ కుంటను హైడ్రా అభివృద్ధి చేయడంపై ఎడ్ల సుధాకర్ పిటిషన్ వేశారని తెలిపారు. 1986 నాటి అన్ రిజిస్టర్డ్ సేల్ అగ్రిమెంట్ మాత్రమే ఆయన వద్ద ఉందని.. రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఉంటేనే రూల్ ప్రకారం చెల్లుబాటు అవుతుందని రంగనాథ్ అన్నారు. బతుకమ్మ కుంట అభివృద్ధిపై డివిజన్ బెంచ్‌కు సుధాకర్ వెళ్లారని.. కంటెంప్ట్ ఆర్డర్‌లో కోర్టు తమను తప్పుపట్టిందని హైడ్రా కమిషనర్ చెప్పారు. డివిజన్ బెంచ్ ఆదేశాల ప్రకారం అక్కడ బోర్డులు, ఇతర నిర్మాణాలు తొలగించామని వెల్లడించారు. హైకోర్టు ఆదేశాలను తాము పాటిస్తామని స్పష్టం చేశారు. సుధాకర్ అసలు అక్కడ చెరువే లేదని అంటున్నారని.. కానీ 1990 నాటి నాసా శాటిలైట్ ఫొటోల్లో బతుకమ్మ కుంట కనిపిస్తోందన్నారు. 1970లో భారతీయ సర్వే ఆఫ్ ఇండియా నీటి సర్వేల్లోనూ పూర్వం నుంచే చెరువు ఉన్నట్లు తేలిందన్నారు. ఎర్రకుంట పేరుతో 1975 పహనీలలో 563/-1తో బతుకమ్మ కుంట ఉందన్నారు. సుధాకర్ భూమిని చెరువుగా మార్చామనేది నిజం కాదని.. తమ వద్ద ఉన్న అన్ని ఆధారాలను కోర్టుకు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు నార్సింగ్‌లోని ముష్కిమ్ చెరువు ఆక్రమణ కూల్చివేతలపై ముందుగానే సమాచారం ఇచ్చామని హైడ్రా కమిషనర్ తెలిపారు. సున్నం చెరువు బాధితులతో సమావేశం ఏర్పాటు చేశామని.. సీఎం ఆదేశాలతో వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కూడా ఇస్తున్నట్లు వెల్లడించారు. ఐలాపూర్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణలపైనా డ్రైవ్ చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇప్పటివరకూ హైడ్రా 2,093 ఎకరాల భూమిని రికవరీ చేసిందన్నారు. ఇప్పుడున్న మార్కెట్ ధర ప్రకారం ఆ భూముల విలువ రూ.80 వేల కోట్ల వరకు ఉంటుందని రంగనాథ్ తెలిపారు. హైడ్రా పరిధిలో 90 ఎఫ్ఐఆర్‌లు ఇప్పటివరకు నమోదయ్యాయని వెల్లడించారు. ఫాతిమా కాలేజ్ విషయంలో హైకోర్టు ఆదేశాలతో ఎఫ్‌టీఎల్ డిమార్కింగ్ చేయాలని రంగనాథ్ చెప్పుకొచ్చారు.

# ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

చెల్లింపు అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాల ఎన్నికలను స్వతంత్రంగా నిర్వహించుకునే స్వేచ్ఛను వారికి కల్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి, సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల విజయవంతమైన అమలులో ప్రభుత్వ ఉద్యోగులు అందించిన సేవలను ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియలో ఎటువంటి గందరగోళం, ఆందోళన లేకుండా, ప్రభుత్వం వాటిని ప్రణాళికాబద్ధంగా నిర్వహించింది. ఉద్యోగులందరికీ ఆరోగ్య కార్డులు జారీ చేయాలన్న ప్రతిపాదనకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, జూన్ 1 నాటికి ఉద్యోగులందరికీ ఈ కార్డులు జారీ చేయబడతాయని రేవంత్ రెడ్డి తెలిపారు. 100 రోజుల వ్యవధిలో, ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల కింద ప్రభుత్వం రూ. 6,000 కోట్లను విడుదల చేయనుంది. ఈ నిధులను ఏ విధంగా వినియోగించుకోవాలనే ప్రాధాన్యతలను నిర్ణయించే అధికారం ఉద్యోగ సంఘాలకే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలలో 'ప్రజా ప్రభుత్వం' 67,760 ఉద్యోగాలను భర్తీ చేసిందని గుర్తుచేస్తూ, పే రివిజన్ కమిషన్ (PRC) నివేదికను వెంటనే సమర్పించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు; ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఉద్యోగ సంఘాలు ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశమై, ఏవైనా సమస్యలు లేదా ఆందోళనల గురించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. "ఇది స్నేహపూర్వక ప్రభుత్వం, మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత మాపై ఉంది." జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాటికి పెండింగ్ బిల్లులు సున్నాకు పడిపోతాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. 10 ఏళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు పేరుకుపోయాయి.

ఈ పరిస్థితిని పరిష్కరించి, ఈ సమస్యల పరిష్కారంతో ముందుకు సాగేందుకు మేము సమగ్రమైన కసరత్తు చేపట్టాము. "ఇది ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం" అని భట్టి విక్రమార్క అన్నారు. మీ అన్ని సమస్యల పరిష్కారాన్ని నిర్ధారించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సునిర్ధారిత ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నారని ఆయన తెలిపారు. తమ డిమాండ్లకు సానుకూలంగా స్పందించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, మే 5న జరగాల్సిన సమ్మె, ఇతర నిరసన ప్రదర్శనలను విరమిస్తున్నట్లు ఉద్యోగుల జేఏసీ ప్రకటించింది. సమావేశంలో జేఏసీ చైర్మన్ ఎం జగదీశ్, టీజేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, ఇతర సభ్యులు- ఏ శ్రీనివాసరావు, జీ శ్రీనివాసరెడ్డి, పీ దామోదర్ రెడ్డి, జీ సదానందగౌడ్, వీ రవీందర్‌రెడ్డి వీ రాజశేఖర్, కే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సర్వోదయ తెలంగాణ కోసం పాంచజన్యం పూరించాం

నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ప్రభుత్వాలు భర్తీ చేయని బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తాం అని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం.. వచ్చామని టీఆర్‌ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. . అన్ని అడ్డంకులను అధిగమించి తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20 ఏళ్లుగా కొనసాగుతున్న తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ అలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన పోరాటం చేస్తుందని, సర్వోదయ తెలంగాణ లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్య అంశాలను తీసుకున్నట్లు కవిత తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్షంగా ఉన్నా, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చినా ప్రధాన ఫోకస్‌గా ఉంటాయని చెప్పారు. ప్రజల ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యం కోసమే ఖర్చవుతోందని.. దీని వల్ల సేవింగ్స్ సాధ్యం కావడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఉచిత విద్య ఇస్తున్నా 75 శాతం మంది ప్రైవేటు సంస్థల్లో చదువుతున్నారని, వారందరికీ కూడా ఉచిత విద్య అందించేందుకు అన్ని లెక్కలు వేసినట్లు తెలిపారు. వైద్యం విషయంలో క్యాన్సర్ వంటి వ్యాధులతో చికిత్సకు డబ్బుల్లేక చనిపోతున్న పరిస్థితి ఉందని కవిత అన్నారు. తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని లక్షలు ఖర్చైనా ప్రజల వైద్యం కోసం తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వెనుకడుగు వేయదని హామీ ఇచ్చారు. రైతన్నలకు ఆత్మగౌరవం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కవిత అన్నారు. ప్రస్తుతం కల్లాల దగ్గరే వడ్లు పడి ఉండటం, కొనుగోలు కేంద్రాలు తెరవాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఉందని విమర్శించారు. రైస్ ఎగుమతి చేసే అవకాశాలున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఓ రైతు మక్కల కొనుగోలు కేంద్రంలోనే మరణించిన సంఘటనను ప్రస్తావించిన కవిత.. రైతు ప్రాణానికి విలువ లేకపోవడం బాధాకరమన్నారు. రైతన్నలకు మేలు చేసే విషయంలో తాము చాలా సీరియస్‌గా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉపాధి అంటే ఒక జోక్‌గా మారిందని.. యువత అవసరాలను ప్రభుత్వం అర్థం చేసుకోవడం లేదని కవిత విమర్శించారు. 18-25 ఏళ్ల జెన్ జీ యువతను నమ్ముతున్నట్లు చెప్పారు. మంచి ఆలోచనలతో వచ్చే 25-45 ఏళ్ల వారికి రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. యువత ఉద్యోగాలు వెతకకుండా ఉద్యోగాలు ఇచ్చేలా తయారవ్వాలని.. గూగుల్, వాట్సాప్ లాంటి సంస్థలు తెలంగాణ నుంచి రావాలని ఆకాంక్షించారు. సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. 65 ఏళ్లు దాటి రిటైర్డ్ అయిన ఐఏఎస్, ఐపీఎస్‌లకు కూడా బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. అగ్రవర్ణాల్లోని పేదలు, దివ్యాంగులు, మాజీ మావోయిస్టులు, మాజీ సైనికులు, అందరికీ ఇళ్లు కట్టించడం సామాజిక న్యాయమేనని కవిత వివరించారు. అమ్మలా పాలన చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, తమ పాలన అలాంటిదే అని కవిత పేర్కొన్నారు. ఇకపోతే తండ్రిగా కెసిఆర్‌ను విమర్శించలేదని, బిఆర్‌ఎస్ అధ్యక్షుడిపైనే విమర్శలు చేశామన్నారు. తాతు తలపెట్టిన ఐదు అంశాలపై పెద్ద కసరత్తు చేశామని, తమవద్ద ప్రణాళిక ఉందని అన్నారు.

## సిరిసిల్ల వాసుల మృతిపై కెటిఆర్ సంతాపం

చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సర్దార్‌నగర్‌కు చెందిన బొల్లి శివకుమార్ (40), బొల్లి లాస్య (35) దంపతులకు కూతురు రిషిక (8) ఉన్నారు. వీరు హైదరాబాద్ సనత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. శివకుమార్ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా, లాస్య సివిల్‌సప్లై శాఖలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో సిరిసిల్లలో ఉంటున్న శివకుమార్ సోదరి కోడం తేజశ్రీ (శ్వేత) (36), భర్త శ్రీనివాస్ (41), పిల్లలు కృష్ణచంద్ర (14), మాధవ్ (11)తో కలిసి గురువారం హైదరాబాద్‌కు వెళ్లారు. శుక్రవారం రెండు కుటుంబాలు యాదగిరిగుట్ట, స్వర్ణగిరిలో దైవదర్శనానికి వెళ్లాయి. తిరుగు ప్రయాణంలో సాయంత్రం 4 గంటల ప్రాంతంలో శంషాబాద్ ఓఆర్ఆర్‌పై 16వ ఎగ్జిట్ వద్ద ఆగి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు అతివేగంగా ఢీకొన్నది. దీంతో కారు లారీలో ఇరుక్కొని నుజ్జునుజ్జయింది. అక్కడికక్కడే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. కారులో నుంచి మృతదేహాలను అతికష్టం మీద వెలికితీశారు. ప్రమాదంలో శివకుమార్, లాస్య, శ్రీనివాస్, చిన్నారులు రిషిక, కృష్ణచంద్ర, మాధవ్ మృత్యువాతపడ్డారు. కోడం తేజశ్రీ(శ్వేత) చావు బతుకుల్లో ఉండగా హైదరాబాద్ ఉస్మానియా దవాఖానకు తరలించారు. అనంతరం కిమ్స్‌కు తరలించారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. సిరిసిల్లకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు బొల్లి రామ్మోహన్ సోదరుడు బొల్లి రాజు కొడుకు, కోడలు, అల్లుడి కుటుంబాలు మృత్యువాతపడటంతో తీవ్ర విషాదం నెలకొన్నది. విషయం తెలుసుకున్న శంషాబాద్ డీసీపీ యోగేశ్‌గౌతం ఘటనాస్థలానికి చేరుకున్నారు. డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి అలసిపోయి రెప్పవాల్చడంతో వేగంగా వెళ్లి కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఉంటుందని డీసీపీ వెల్లడించారు. దర్యాప్తులో ప్రమాదానికి గల కారణాలు తెలుస్తాయని చెప్పారు. సూర్యాపేట నుంచి నూకల లోడ్‌తో నంద్యాలకు వెళ్తుండగా లారీపై ఉన్న తాడిపత్రి సరిగాలేకపోవడంతో, సరిచేసేందుకు పక్కకు ఆపుకొన్నట్టు డ్రైవర్ శ్రీనివాస్ తెలిపారు. తాను డ్రైవింగ్ సీట్‌లోనే ఉన్నానని, క్లీనర్ లారీపైకి ఎక్కి తాడిపత్రి సరిచేస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు.. లారీని ఢీకొట్టిందని వెల్లడించారు.

# సంపన్న అమ్మాయిలే టార్గెట్

కేసులో కీలక నిందితులుగా ఉన్న అర్జున్, అతని సోదరుడు రాజీవ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ముఠాలో అర్జున్, రాజీవ్‌ను ప్రధాన సూత్రధారులుగా గుర్తించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆకర్షణీయమైన ప్రొఫైల్‌ను మెయింటెన్ చేస్తూ అమ్మాయిలను బుట్టలో వేసుకోవడం నిందితుల ప్లాన్ అని పోలీసులు చెప్పారు. ఇప్పటికే పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ మోసాల్లో రాజీవ్ క్రియాశీలకంగా వ్యవహరించాడని పోలీసుల దర్యాప్తులో తేలింది. పరారీలో ఉన్న రాజీవ్‌ను పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బెంగళూరులో పట్టుకున్నారు. నిందితులు యువతులను ట్రాప్ చేయడానికి ఒక పక్కా ప్లాన్ ప్రకారం వ్యవహరించేవారని పోలీసులు తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఖరీదైన కార్లు, బ్రాండెడ్ దుస్తులు, విలాసవంతమైన హోటల్స్‌లో దిగిన రీల్స్, ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసేవారని అన్నారు. తాము కూడా పెద్ద ధనవంతులమని యువతులను నమ్మించేవారని చెప్పారు. హైదరాబాద్‌లోని విలాసవంతమైన ప్రాంతాలైన బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లలో నివసించే సంపన్న కుటుంబాల పిల్లలను ఈ నిందితులు ప్రధానంగా లక్ష్యంగా చేసుకునేవారని వెల్లడించారు. అమ్మాయిలను పరిచయం చేసుకున్న కొద్దిరోజులకే ప్రేమ నటిస్తూ, పెళ్లి చేసుకుంటామని నమ్మబలికేవారని అన్నారు. యువతుల నమ్మకాన్ని పొందిన తర్వాత అసలు పని మొదలుపెట్టేవారని తెలిపారు. సాన్నిహిత్యం పెరిగిన తర్వాత అమ్మాయిల వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు సేకరించి, వాటిని అడ్డం పెట్టుకుని భయపెట్టడం, అత్యవసరాల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేసేవారని పోలీసులు వెల్లడించారు. నిందితులు దాదాపు 10 మందికి పైగా యువతులను ఇదే తరహాలో ట్రాప్ చేసినట్లు గుర్తించారు. ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తెను కూడా ప్రేమ పేరుతో వేధించి, బ్లాక్‌మెయిల్ చేస్తూ సుమారు రూ. 13 లక్షల నగదును వసూల్ చేశారని పోలీసులు తెలిపారు. నిందితుడు అర్జున్‌పై కేవలం జూబ్లీహిల్స్‌లోనే కాకుండా, నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యా యని అన్నారు. నిందితులను సమగ్రంగా విచారించేందుకు జూబ్లీహిల్స్ పోలీసులు వారిని కస్టడీలోకి తీసుకున్నారు. వీరు ఇంకా ఎంతమంది దగ్గర డబ్బులు వసూలు చేశారు?, ఈ ముఠాలో ఇంకా ఎవరైనా సభ్యులు ఉన్నారా?, వీరు వసూలు చేసిన సొమ్మును ఏం చేశారు? అనే కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు. రాజీవ్‌ను బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు తరలించి, అర్జున్‌తో కలిపి విచారించే అవకాశం ఉంది.

## సిబ్బంది, ప్రయాణికులతో మర్యాదగా ఉండాలి

సంఘాలు లేవనెత్తిన అంశాలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ అధికారులు కింది స్థాయి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పట్ల దురుసుగా కాకుండా ఫ్రెండ్లీగా స్నేహపూర్వకంగా పనులు చేయించుకోవాలని మంత్రి అన్నారు. డిపో మేనేజర్లు, ఆర్టీసీ సిబ్బంది.. ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. మే 17 లోగా డిపోలు, బస్ స్టేషన్లలో కార్మికులకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని ఆదేశించారు. టాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం, ఎ÷-లాంటేషన్, పరిశుభ్రత పాటించాలన్నారు. 2023 డిసెంబర్ 9 నుంచి ఆర్టీసీలో మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. ఖమ్మం, మెదక్, రంగారెడ్డి, నారాయణఖేడ్, బాన్సువాడ, ఇల్లందు లాంటి కొన్ని డిపోలు నష్టాల్లో ఎందుకు నడుస్తున్నాయో ఆర్ఎంలు, డిపో మేనేజర్లు సమీక్షించుకోవాలన్నారు. టికెట్‌కు సంబంధించి ఏదైనా ఇబ్బందులు జరిగితే చర్యలు తీసుకోవాలని.. సిబ్బంది గొడవలు పెట్టుకోవడం సరికాదన్నారు. సంస్థలో ఇంటర్నల్ ఎటాక్ అనేది ప్రమాదకరమైన విషయమని అన్నారు. ప్రతి రెండో మంగళవారం ఆర్టీసీ సిబ్బంది సమస్యలు వినడానికి అన్ని డిపోల్లో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని.. డిపో మేనేజర్లు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్లు.. గ్రామ సర్పంచ్ నుంచి మొదలు ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంచి ప్రజా సంబంధాలు కొనసాగించాలని సూచించారు. 'ఏదైనా సమస్య మీ స్థాయిలో పరిష్కారం కాకపోతే ఆర్టీసీ ఎండీ స్థాయిలో పరిష్కారం చేద్దాం. సిబ్బంది పట్ల సానుకూలంగా ఉండాలి. మంత్రి నుంచి సిబ్బంది వరకు అందరం కలిసి పని చేద్దాం. ఆర్టీసీ సమ్మెలో కార్మికులు డిమాండ్ చేసిన సమస్యలను పరిష్కారం చేస్తున్నామని.. భవిష్యత్తులో మంచి ఫలితాలను సాధించే దిశగా ముందుకు వెళ్దామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. జూమ్ సమావేశంలోఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడీలు, ఆర్ఎంలు, వివిధ విభాగాల హెచ్ఓడీలు, డీఎంలు పాల్గొన్నారు.

## గంజాయి, మాదకద్రవ్యాల రహిత జిల్లా నిర్మాణానికి చర్యలు.

- గంజాయి వ్యసనానికి అలవాటుపడ్డ 14 మందిని డి అడిక్షన్ సెంటర్ కి తరలింపు.
- కుటుంబ సభ్యుల కోరిక మేరకు డి అడిక్షన్ సెంటర్ కు తరలించిన న్యాయస్థానం.
- గంజాయి తో సంబంధం ఉన్న రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల పై అర్ధరాత్రి గంజాయి కై తనిఖీలు, ప్రత్యేక కిట్లచే పరిశీలన.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 02, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కష్టపడుతూ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా వ్యాప్తంగా గత నెలలో 16 గంజాయి కేసులు నమోదు కాగా అందులో 28 మంది పై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు, గంజాయి వ్యసనం ద్వారా అలవాటుపడ్డ 14 మంది గంజాయి బాధితులను కోర్టు ద్వారా 30 రోజులపాటు డి అడిక్షన్ సెంటర్లకు తరలించడం జరిగిందని, వారి కుటుంబ సభ్యుల కోరిక మేరకు వీరిని డి అడిక్షన్ సెంటర్లను తరలించడం జరిగిందని తెలిపారు. గంజాయి బారిన పడిన, గంజాయి మాదకద్రవ్యాల వ్యసనాలకు అలవాటుపడ్డ వ్యక్తుల తల్లిదండ్రులు నిర్భయంగా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని పోలీసులు సహాయం చేసి వారికి చికిత్స అందజేసే ప్రయత్నం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. జిల్లాలో గంజాయి నిర్మూలన చేయడానికి గంజాయి తాగే వారిచే అలవాటును మార్పించడం, అదేవిధంగా మాదకద్రవ్యాలను గంజాయి లాంటి వాటిని అక్రమంగా తరలించే వారిపై, పండించే వారి, విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయిని జిల్లాలో కనుమరుగు చేసే విధంగా జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు గత నెలలో గంజాయితో సంబంధం ఉండి రౌడీషీటర్లు సస్పెక్ట్ షీటర్లు నమోదైన వారిపై అర్ధరాత్రి ఆకాశం నిర్వహిస్తూ వారి కి గంజాయి సేవించి కిట్లచే పరిశీలిస్తూ, ఒకవేళ గంజాయి సేవించినట్లు వస్తే వారిపై చర్యలు తీసుకుంటూ గంజాయిని కట్టడి చేసే చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గత నెలలో దాదాపు 60 మంది సస్పెక్ట్ షీటర్లు, రౌడీ షీటర్లు తనిఖీ చేసిన సందర్భంలో 15 మంది గంజాయి సేవించినట్టు తనిఖీలో తేలగా వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అన్ని రకాలుగా గంజాయిని కట్టడి చేసి మాదకద్రవ్యాల రహిత జిల్లాగా ఆదిలాబాద్ జిల్లాను రూపుమాపేందుకు జిల్లా పోలీసు వ్యవస్థ కృషి చేస్తుందని తెలిపారు.

# సంపాదకీయం

## ప్రభుత్వాల్లో లోపించిన ఆర్థిక క్రమశిక్షణ !

తెలుగు రాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది. ఉద్యోగుల బకాయిలను చెల్లించలేని దుస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉంది. ఎపిలో కిందామీదా పడి కేంద్రం నుంచి కొన్ని గ్రాంటలు తెచ్చుకుని సర్దుకుంటున్నారు. ఎన్‌డిఎలో చంద్రబాబు కీలకం కావడంతో ఇప్పుడు కేంద్రం ఆయన పాదాక్రాంతం అవుతోంది. చంద్రబాబును కేంద్రమంత్రులు పొగిడేస్తున్నారు. పథకాలకు సంబంధించి నిధులను ఆగమేఘాల మీద విడుదల చేస్తున్నారు. అయినా ఆర్థిక క్రమశిక్షణ ఇరు రాష్ట్రాల్లో కనిపించడం లేదు. తెలంగాణ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క లెక్కలు సరిగా వేయడం లేదు. దుబారా ఖర్చులకు విదల్చడం తప్ప, అసలు వ్యవహారాల్లో పెద్దగా పట్టించుకోవడం లేదు. పెన్షనర్లు, ఉద్యోగులకే 8వేల కోట్ల బకాయలు ఉన్నాయంటే ఎంత దౌర్భాగ్యంగా ప్రభుత్వం నడుస్తుందో చెప్పవచ్చు. ఈ మధ్యే వేయికోట్లు విడుదల చేశారు. ఇకనుంచి నెలనెలా వేయికోట్లు విడుదల చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే ఉద్యోగులకు వారికి చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించకుండా పోవడం దారుణం. అది గత కెసిఆర్ ప్రభుత్వమైనా, ఇప్పుడున్న రేవంత్ ప్రభుత్వమైనా వైఫల్యంగానే చూడాలి. జీతాలు 1వ తారీఖున వేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం మరింత అసమర్థతగా చూడాలి. దుబారా ఖర్చులు, దుబారా పథకాలు, హెలికాప్టర్ తిరుగుళ్లు మాత్రం ఆగడం లేదు. అందుకే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల విషయంలో ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం రెండున్నరేళ్లుగా నాన్చివేత ధోరణి కొనసాగించింది. ఆర్థికంగా భారం పడని సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోకపోవడంతో ఉద్యోగుల్లో అసంతృప్తి పేరుకుపోతోంది. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాల్లో కలెక్టర్లు, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమై ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సి ఉండగా వారూ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ యంత్రాంగంలో జవాబుదారీతనం లోపించడంవల్ల ఇలా జరుగుతోందని అనుకోవాలి. అధికార యంత్రాంగంలో బాధ్యతా రాహిత్యం వారసత్వంగా కొనసాగుతోంది. ఇకపోతే ఉద్యోగులు కూడా లంచాలకు మరిగారు. చిన్నపనికి కూడా లంచం లేనిదే ఫైలు ముట్టడం లేదు. అంతెందుకు మాట్లాడడం లేదు. పంచాయితీల్లో వేయి తడపనిదే మాట్లాడడం లేదంటే అవినీతి ఎంతగా పెరిగిందో చూడవచ్చు. జిల్లాలు పెరిగితే కలెక్టర్లకు పనులు సులువవుతాయని అనుకున్నారు. కానీ అసలు కలెక్టర్లు తమ క్షేత్ర పరిధిలో పర్యవేక్షించడం మానేశారు. గ్రామస్థాయిలో ఉద్యోగులపై అజమాయిషీ కనిపించడం లేదు. ఫలితంగా సమస్యలు పేరుకుపోవడవమే కాకుండా కొత్త సమస్యలు తరుముకు వస్తున్నాయి. దీనికితోడు మంత్రుల్లో కూడా బాధ్యత కనిపించడం లేదు. ఎవరు కూడా సమస్యను పరిష్కరించాలన్న చొరవ చూపడం లేదు. ఆర్థికమంత్రి భట్టి చొరవ చూపి ఉంటే ఉద్యోగుల బకాయిలు ఇలా పేరుకు పోయేవి కావు. ఎంతసేపు ఆరు గ్యారెంటీలను అమలు చేశాం..మాది ప్రజాప్రభుత్వం అంటూ పోజులు ఇవ్వడం తప్ప ఏమీ చేయడం లేదు. అంతెందుకు జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకూడా రెండున్నరేళ్ల అయినా సక్రమంగా పరిష్కరించలేకపోయరు. అసమర్థ మంత్రులు, అధికారుల వల్లనేపరిస్థితి మరింత అయోమయంగా మారింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు కొండల్లా పేరుకుపోతున్నా, రెండున్నరేళ్ళుగా డిప్యూటి సిఎం భట్టి నోరు మెదపలేదు. ఆర్థికశాఖ చూస్తున్న ఆయన దీనిపై దృష్టి పెట్టలేదు. బకాయిలు అందక పలువురు పెన్షనర్లు న్యాయస్థానం తలుపు తట్టడం, ప్రభుత్వానికి కోర్టు అక్షింతలు వేయడం జరిగినా తక్షణంగా సమస్యను పరిష్కరించలేక పోయారు. అందుకు కారణం లేకపోలేదు. ఉన్న డబ్బులు పందేరాలకు సరిపోతోంది. కొత్త పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించేందుకు తయారవుతున్నారు. కమీషన్ల లేనిదే బిల్లులు పాస్ కావడం లేదని లోకం కోడై కూస్తున్నా మేల్కోవడం లేదు. నిజానికి పెన్షన్లు ఆపడం, బకాయిలు చెల్లించకపోవడం అన్నది కెసిఆర్ హయాంలోనే పెద్ద ఎత్తున జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే అమలు చేయడంతో బకాయిలు కొండల్లా పేరుకు పోయాయి. బకాయిల చెల్లింపు అనేది ప్రభుత్వం బాధ్యత. నిధుల కొరత అని ఈ బాధ్యత నుంచి తప్పించుకోలేరు. తెలంగాణ ప్రభుత్వమే కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆర్థిక సంక్షోభంలోనే ఉంది. మిగతా రాష్ట్రాలు కూడా ఈ జాబితాలో చేరబోతున్నాయి. ఇందుకు ఉచిత పథకాలు తెల్ల ఏనుగుల్లా సవారీ చేస్తున్నాయని గుర్తించడం లేదు. ప్రభుత్వాలు అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి రాజకీయ పార్టీల ఉచిత పథకాల తీరే కారణం. ఇందులో ఎటువంటి మొహమాటం అక్కర్లేదు. వివిధ స్థాయిలలో నిర్లక్ష్యం ప్రవేశించడంతో జవాబుదారీ తనం లోపించింది. సమస్య ఏదైనా దాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదే. ఆయన కిందిస్థాయిలో ఏం జరుగుతందో తెలుసుకోవడం లేదు. ప్రభుత్వంపై పట్టు సాధించలేక పోతున్నారు. దీనికితోడు కాంగ్రెస్‌లో సొంత నిర్ణయాలు తీసుకునే వెసలుబాటు ఉండదు. మొత్తంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సమస్యల ఊబిలో చిక్కుకుపోతోంది. ఆర్థిక కష్టాలు ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అలవిగాని హామీల అమలుకు ప్రయత్నించి, అది సాధ్యం కాక ప్రభుత్వం చతికిలపడుతోంది. రైతుబంధు వంటి పథకాన్ని కూడా విడతల వారీగా అమలు చేయాల్సిన దుస్తితి కొనితెచ్చుకున్నారు. అప్పులు చేయడం, వడ్డీలకు చెల్లించడం నిత్యకృత్యంగా మారింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకే ఎనిమిది వేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. బిల్లుల చెల్లింపులో ప్రాధాన్యాలు పాటించకపోవడం,రాజకీయ పలుకుబడిని బట్టి చెల్లింపులు చేయడం వల్ల వివిధ వర్గాల ప్రజల్లో అసంతృప్తి నెలకొంటోంది. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించలేకుండా, అభివృద్ధి పనులు చేయకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని హుంకరిస్తే..ప్రజలు ఆదరించాలని గుర్తించాలి. అధికారం అన్నది ప్రజల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉందని గుర్తించి మసలుకుంటే మంచిది.

# ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్, మే 02 :( విజన్ ఆంధ్ర) జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ శనివారం సందర్శించారు. సాధారణ తనిఖీలో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఈవీఎం గోడౌన్ సీళ్లను, పోలీసు బందోబస్తును పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్‌ వెంట ఎన్నికల విభాగం సిబ్బంది, అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ తదితరులు ఉన్నారు.

## బట్టల నుంచి పెళ్లిళ్ల వరకు ప్రజాసేవలో దూసుకుపోతున్న బాబా ఖాన్‌మానవత్వం అంటే ఇదేములుగులో సేవతో సంచలనం సృష్టిస్తున్న బాబా ఖాన్



ములుగు మే 02;విజన్ ఆంధ్ర ప్రతినిధిములుగు జిల్లా పట్టణ కేంద్రంలో సేవా స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తున్న "అమ్మ బాబాఖాన్ ఫౌండేషన్" చైర్మన్ బాబా ఖాన్ ప్రజా సేవలో అద్భుతమైన కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారు. పేదల పట్ల ఆయన చూపిస్తున్న మానవత్వం, సేవాభావం ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది. నిరుపేదలకు బట్టలు పంపిణీ చేయడం, చలికాలంలో బ్లాంకెట్లు అందించడం ద్వారా వారి కష్టాలను తగ్గిస్తూ, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంచడం ద్వారా మానవత్వాన్ని చాటుతున్నారు. ఆయన సేవలు అవసరమైన చోటే కాదు, అవసరం ఉన్న ప్రతి మనిషి వద్దకు చేరుతున్నాయి. ఇవే కాకుండా, ఇష్టపడ్డ జంటకు స్థానిక పోలీసుల సహకారంతో సాయిబాబా దేవాలయంలో వివాహం జరిపించి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ఇలాంటి కార్యక్రమాలు ఆయన సేవా దృక్పథాన్ని మరింత వెలుగులోకి తీసుకువస్తున్నాయి. ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న బాబా ఖాన్ సేవలు ములుగు జిల్లాలో ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. ఆయన ఇలాగే మరింత సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పలువురు కోరుకుంటున్నారు.

# మౌలిక వసతుల కల్పన కు పెద్ద పీట

## ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ




శేరిలింగంపల్లి. మే 2: (విజన్ ఆంధ్ర)రూ.4 కోట్ల 70 లక్షల రూపాయలతో మియాపూర్ డివిజన్ మరియు మాదాపూర్ డివిజన్ల పరిధిలోని పలు కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం, వరద నీటి కాల్వ నిర్మాణము పనులకు శంకుస్థాపన చేసిన పిఏసి చైర్మన్‌మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీ మరియు లక్ష్మీ నగర్ కాలనీలలో రూ. 1 కోటి 49 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం,వరద నీటి కాల్వ నిర్మాణము పనులకు మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి గల్లీలో మద్యం భద్రత గాలిలోబినామీల ఆట కోట్ల లావాదేవీలు నియంత్రణ వైఫల్యం సిండికేట్ విజయం

## 24 గంటల మద్యం విక్రయాలుశాంతిభద్రతలపై ముప్పు!

కొత్తగూడెం బ్యూరో, మే 03 (విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మద్యం సిండికేట్ దందాపై ఆరోపణలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. జిల్లాలో అక్రమంగా ఏర్పాటుచేసిన బెల్ట్ షాపుల సంఖ్య భారీగా పెరుగుతుండటం, అక్రమ మద్యం విక్రయాలు విస్తరించడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. అధికార యంత్రాంగం నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నప్పటికీ, ప్రత్యక్షంగా పరిస్థితులు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి. గ్రామీణ,గిరిజన ప్రాంతాల్లో మద్యం విక్రయాలపై పర్యవేక్షణ లోపించడం వల్ల బెల్ట్ షాపులు విస్తృతంగా పెరిగిపోయాయి. ముఖ్యంగా చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ రూరల్ మండలాల్లో అధికారిక మద్యం దుకాణాల సంఖ్య తక్కువగా ఉండటంతో అక్రమ విక్రయాలదే ఆధిపత్యం కొనసాగుతోంది. కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా బెల్ట్ షాపులపైనే మద్యం సరఫరా ఆధారపడుతున్న పరిస్థితి నెలకొంది. పాఠశాలలు, ఆంగన్‌వాడీలు, దేవాలయాలు, ఆసుపత్రుల సమీపంలో కూడా మద్యం విక్రయాలు భారీగానే జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నారులు, యువత ఈ వాతావరణానికి గురవుతుండటం భవిష్యత్తుకు ముప్పుగా మారుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. సామాజిక సంస్థలు, మహిళా సంఘాలు ఈ అంశంపై తీవ్రంగా స్పందిస్తూ, గ్రామీణ




కుటుంబాలపై మద్యం ప్రభావం పెరుగుతోందని హెచ్చరిస్తున్న కానీ బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఒక్కో బాటిల్‌పై 50 నుండి 60 రూపాయలు అదనపు ధరలు వసూలు చేస్తూ వినియోగదారులను దోచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొందరు వ్యాపారులు మార్కెట్లో కొన్ని బ్రాండ్ల కొరత సృష్టించి, వాటిని బెల్ట్ షాపుల ద్వారా అధిక ధరలకు విక్రయిస్తున్నారని సమాచారం. దీంతో రోజువారీ కూలీలు, సామాన్య ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇంత పెద్ద ఎత్తున అక్రమ వ్యాపారం కొనసాగుతున్నప్పటికీ సశీబంధిత శాఖలైన ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ విభాగాల నుంచి కఠిన చర్యలు కనిపించకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. తనిఖీలు జరుగుతున్నాయని అధికారులు చెబుతున్నా, అవి తాత్కాలికంగానే పరిమితమవుతున్నాయని విమర్శలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో బెల్ట్ షాపులపై దాడులు జరిగినా, కొద్ది రోజులకే మళ్లీ అదే దుకాణాలు తెరుచుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. బెల్ట్ షాపుల్లో 24 గంటలు మద్యం అందుబాటులో ఉండటం వల్ల శాంతి భద్రతల సమస్యలు పెరుగుతున్నాయి. రాత్రివేళల్లో మద్యం మత్తులో వ్యక్తులు అల్లర్లు సృష్టించడం వల్ల మహిళలు, వృద్ధులు బయటకు రావడానికి భయపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కుటుంబాల్లో గొడవలు, గృహహింస ఘటనలు పెరుగుతున్నాయని మహిళా సంఘాలు పేర్కొంటున్నాయి. సిండికేట్ వ్యవస్థ వెనుక బలమైన రాజకీయ పరమైన మద్దతు ఉన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కొంతమంది ప్రభావవంతుల అండతో ఈ అక్రమ వ్యాపారం నిర్బంధం లేకుండా కొనసాగుతోందని అంటున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా సమగ్ర కఠిన చర్యలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. అక్రమ బెల్ట్ షాపుల గుర్తింపు,వెంటనే మూసివేత, సిండికేట్ వ్యవస్థపై లోతైన దర్యాప్తు, అధికారుల పనితీరుపై సమీక్ష,ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచిస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించి మద్యం విక్రయాల్లో పారదర్శకత తీసుకురావాలని కోరుతున్నారు. మొత్తంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మద్యం సిండికేట్ దందా సామాజిక, ఆర్థిక, భద్రతా సమస్యగా మారింది. ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారా అన్నది వేచి చూడాల్సి ఉంది...అందుబాటులో లేని ఎక్సయిజ్ సీఐ...కొత్తగూడెంలో యాదేచ్ఛగా కొనసాగుతున్న బెల్ట్ షాపుల నిర్వహణలపై వివరణ కోరేందుకు స్థానిక సీఐని ఫోన్లో సంప్రదించడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# ప్రభుత్వం అందించే ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించటమే "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా, మే 02,(విజన్ ఆంధ్రా); శనివారం, ఖానాపూర్ పట్టణంలోని జేకే ఫంక్షన్ హాల్ వేదికగా "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, తెలంగాణ గీతాలాపనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించటమే "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామీణ పట్టణ ప్రాంతాలలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, విద్య, వైద్యం, అరైవ్ అలైవ్ వారోత్సవాల కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించమని అన్నారు. వచ్చేవారం రైతు వారోత్సవాలు, తదితర కార్యక్రమాలు ప్రణాళిక అనుగుణంగా నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందని, త్వరలోనే ఇందిరమ్మ జీవిత బీమా, ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్, తదితర మరిన్ని నూతన పథకాల అమలుకు శ్రీకారం చుట్టబోతుందని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో, డివిజన్ స్థాయిలలో



ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. దరఖాస్తుల పరిష్కారానికి నిర్దిష్ట గడువు ఉంటుందని చెప్పారు. ఇటీవల వెల్లడైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే ఉత్తమ స్థానంలో నిలిచిందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ప్రభుత్వం ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అనే 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమాన్ని అమలుపరుస్తుందని వివరించారు. ప్రభుత్వము అమలు పరుస్తున్న పథకాల వల్ల ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎంతో లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గానికి 6 వేల 155 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. 53 వేల కుటుంబాలకు 200 యూనిట్ల సబ్సిడీ విద్యుత్ అందుతుందని వివరించారు. కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర ఎన్నో పథకాల ద్వారా పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు మొదలుకొని యూనివర్సిటీల వరకు విద్యాభివృద్ధికి చొరవ చూపుతోందని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అధికారుల తోడ్పాటు అవసరం అన్నారు. ఇటీవలి వివిధ ప్రమాదాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ విద్యాసంస్థలకు చెందిన పలువురు విద్యార్థులను ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారులు అభినందించారు. శాలువాలతో సన్మానించారు. మహిళా సంఘాలకు మంజూరైన పలు చెక్కులను పంపిణీ చేశారు. దివ్యాంగులకు మంజూరైన 95 వేల రూపాయల విలువగల స్కూటీలు, ల్యాప్ టాప్ లు పూర్తి సబ్సిడీతో అందించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పడిగెల భూషణ్, లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విశేషంగా అలరించి ప్రశంశలు అందుకున్న "కింగ్ లేయర్" అలాగే " శ్రీక్రిష్ణ రాయబారం" శయన దృశ్యం నాటికలు

హైదరాబాద్ మే 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన "తెలంగాణ ప్రజాకళ" 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో భాగంగా, 01-05-2026 శుక్రవారంనాడు నిర్వహించిన నాటకోత్సవం కార్యక్రమంలో "కింగ్ లేయర్" చారిత్రాత్మక నాటిక ని కళాకారులు అద్భుతంగా ప్రదర్శించి అలరించారు. ఈ "కింగ్ లేయర్" నాటికని 'షేక్స్పియర్' రచించగా దర్శకత్వం ప్రదీప్ కుమార్ వహించారు. అనంతరంశ్రీనిక కళానికేతన్, శంషాబాద్ నిర్వహణలో " శ్రీక్రిష్ణ రాయబారం" పౌరాణిక నాటకంలోని శయన దృశ్యం (పడక సీన్) ఘట్టం లో కళాకారులు నేత్రపర్వంగా




శ్రవణానందకరంగా ప్రదర్శించి ప్రేక్షకుల మనసులను దోచుకున్నారు. ఈ " శ్రీక్రిష్ణ రాయబారం" నాటిక రచన తిరుపతి వేంకటకవులు చెయ్యగా, దర్శకత్వం కెందర్ల అరుణ్ కుమార్, సంగీతం ఎన్.భాస్కర్ రావ్,ఆహారం అక్షయ్ గొప్పగా అందించారు. ఈ ప్రతిభావంతులైన కళాకారులను భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు ఏనుగు నర్సింహా రెడ్డి ప్రశంశించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్, శ్రీనివాస్, దినకర్, పల్లె నర్సింహ్మా, ఎ. రవి కుమార్ ఇతర డిపార్ట్మెంట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని వివేకవంతంగా ఖందుకు నడిపిస్తూ విద్యానందాచారి వ్యాఖ్యానం చేసి సమన్వయం చేశారు.

# ఆదిలాబాద్ ఇందిరా మహిళా మార్ట్ను సందర్శించిన

## ఆదిలాబాద్ ఆర్డిఓ జగదీశ్వర్‌రెడ్డి

బోథ్ ,మే 02, (విజన్ ఆంధ్ర) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా శనివారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభా కార్యక్రమాల నిర్మాణ కోసం వచ్చిన ఆదిలాబాద్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి బోథ్ మండలంలోని పోచ్చారా ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న సాయి ఫంక్షన్ హాల్లో ఆదిలాబాద్ జిల్లా మహిళా వికాస సమాఖ్య తరపున ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ ను ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి డి ఎల్ పి ఓ ఫణిందర్ తహసిల్దార్ లు సుభాష్ చంద్ర ఇమ్రాన్ ఖాన్ తుకారాం మల్లేష్ ఐకెపి సెర్ప్ అడిషనల్ డి ఆర్ డి ఏ గోవిందరావు జిల్లా సమాఖ్య అధ్యక్షులు కార్యదర్శులు లక్ష్మి వందనాతో కలిసి ఆదిలాబాద్ ఇందిరా మహిళా శక్తి మార్ట్ను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలోని గిరిజన మహిళలు స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేస్తున్న ప్రకృతి సహజ సిద్ధ వస్తువులతో తయారు చేస్తున్న మోహ లడ్డు ఇప్ప పూవు లడ్డులు తేనే తిను బండారాలైన పల్లి పట్టి లడ్డులు నువ్వుల లడ్డులు మిల్లెట్ బిస్కెట్లను తదితర మహిళా ఉత్పత్తులు చేస్తున్న ఉత్పత్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గంలోని బోథ్ నేరడిగొండ గుడిహత్నూర్ బజార్హత్నూర్ సిరికొండ ఇచ్చోడ తాంసి భీంపూర్ తలామడుగు మండలాల ఏపీఎంలు గంగాధర్ లీలారాణి సుజాత వెంకటరెడ్డి జగదీష్ కిరణ్ కుమార్ రవీందర్ నాగుల భగవానులు ఎస్వి పి ఏపిఎం గణేష్ పవర్ నాన్ ఫామ్ ఏపిఎం మాధవ్, సీసీలు స్థానిక వివో ఏలు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హార్ముజ్ జలసంధింపై కొత్త నియమాలు పూర్తిగా మా ఆధీనంలోనే ఉండేలా చర్యలు

## ఇస్లామిక్ రివెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ కీలక ప్రకటన

టెహ్రాన్,మే2 పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో ఇస్లామిక్ రివెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ కీలక ప్రకటన చేసింది. చమురు సరఫరాలో కీలక మార్గమైన హార్ముజ్ జలసంధిపై కొత్త సముద్ర నియమాలు అమలు చేయనున్నట్లు వెల్లడించింది. అరేబియా గల్ఫ్, హార్ముజ్ జలసంధి మార్గాలపై తమ నియంత్రణను బలోపేతం చేసే ఉద్దేశంతో ఐఆర్‌జీసీ కొత్త నిబంధనలను అమలు చేయనున్నట్టు ఇరాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది. అరేబియా గల్ఫ్, హార్ముజ్ జలసంధి మీదుగా విస్తరించి ఉన్న దాదాపు 2 వేల కిలోమీటర్ల ఇరాన్ తీర ప్రాంతంపై తమ పర్యవేక్షణ ఉంటుందని ఐఆర్‌జీసీ నావికా దళ కమాండర్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ మార్గంలో రవాణాపై త్వరలోనే కొత్త నిబంధనలను అమలు చేస్తామని తెలిపారు. తమ చర్యలు ఇరాన్ ప్రజలకు గర్వకారణంగా ఉంటాయన్నారు. సముద్ర భద్రతను బలోపేతం చేయడం, విదేశీ జోక్యాన్ని తగ్గించడం, ప్రాంతీయ నియంత్రణను పెంచడం, వాణిజ్య మార్గాలను తమ ఆధీనంలో ఉంచడమే ఆ నిబంధనల లక్ష్యాలని తెలిపారు. హార్ముజ్ జలాలు భద్రత, అభివృద్ధికి మూలంగా మారాలని తాము కోరుకుంటున్నట్టు ఐఆర్‌జీసీ పేర్కొంది

# మే 05 న ICDC
# కార్యాలయంలో నిరాహార దీక్ష



భూపాలపల్లి జిల్లా 02 మే (విజన్ ఆంధ్ర) శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కి మరియు రాహుల్ శర్మ ఐఏఎస్ కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ భూపాలపల్లి జిల్లా ని ×ఙూజ కార్యాలయము లో కలిసి సామూహిక నిరాహార దీక్ష నల్ల బ్యాడ్జిలతో 5 వ తేదీ మంగళ వారం నిరసన కార్యక్రమాన్ని ×ఙూజ లో నిర్వహించే పత్రాన్ని ɹ+జుజీూజ పక్షాన జిల్లా కలెక్టర్ కి అందించడం జరిగింది. అందులో భాగముగా తేదీ 5.5.2026 మంగళ వారం రోజున సామూహిక నిరాహార దీక్ష ఉదయము 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కలెక్టరేట్ (×ఙూజ) లో ɹ+జుజీూజ పక్షాన కార్యక్రమం చేపట్టబడును. ఈ కార్యక్రమంలో ఉద్యోగ గెజిటెడ్ ఉపాధ్యాయ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పెన్షనర్స్ కార్మిక సంఘాల ప్రతినిధులుమరియు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొనడం జరుగుతుంది ɹ+జుజీూజ ప్రధానంగా నాలుగు కీలక డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని+జుజీూజ కోరింది ఈ సమావేశంలో పాల్గొన్న వారు. చైర్మన్ :బరుగు రవి ప్రెసిడెంట్ ɹ+జుజీూజ. సెక్రటరీ :ఏసీఎల్బీ విజయలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారుజిల్లా అధికారుల పక్షాన సముదాని,పి అర్ టి యు జిల్లా అధ్యక్షుడు సుభాకర్ రెడ్డి. కిరణ్ కుమార్, తిరుపతి, సతీష్ కుమార్, రామయ్య, శ్రీనివాసులు, దశరథ రామ రావు,సురేందర్ రెడ్డి, రాజు కుమార్, భార్గవ్, కర్ణాకర్ రావు, మురళీధర్ రెడ్డి, దినేష్ ,టీఎస్ యుటిఎఫ్ జనరల్ సెక్రెటరీ కుమారస్వామి, శ్రీనివాస్, శంకరయ్య, మొండయ్య తదితర సంఘాల బాధ్యులు పాల్గొన్నారు

# లేహ్‌లో బుద్ధుని అవశేషాల ప్రదర్శన ప్రదర్శనను ప్రారంభించిన అమిత్ షా

జమ్మూ,మే2: క్రీస్తు పూర్వానికి చెందిన గౌతమ బుద్ధుని పవిత్ర భౌతిక అవశేషాలు... ప్రజల సందర్శనార్థం లద్దాఖ్‌లో కొలువుదీరాయి. ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రస్తుత సిద్ధార్థనగర్ ప్రాంతంలో నేపాల్ సరిహద్దుకు సమీపంలో 1898లో లభించిన తథాగత బుద్ధుని అవశేషాలను ఇటీవల లేహ్ ప్రాంతానికి తరలించారు. ఈ బుద్ధ అవశేషాలను విలియమ్ క్లాక్స్టన్ పెప్పె అనే బ్రిటిష్ జమీందారు ఒక పురాతన స్తూపంలో కనుగొన్నాడు. అవశేషాల్లో అస్థికలతోపాటు 1500 విలువైన రాళ్లు, బంగారు ఆభరణాలు కూడా ఉన్నాయి. వీటిని గత సంవత్సరం భారత్‌కు అందజేశారు. తాజాగా లేహ్ ప్రాంతంలోని జీవేత్సల్‌లో 2569వ బుద్ధ పూర్ణిమ సంబరాల సందర్భంగా ఈ అవశేషాల ప్రదర్శనను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారం ప్రారంభించారు.

# ఇల్లాలుగా బాధ్యతలు కళలపై పై మక్కువ

## సామాజిక వేదికలో సూర్య కాంతం కోట్ల మంది హృదయాలలో స్థానం సంపాదించిన శ్రీతేజ హరీష్







విజన్ ఆంధ్ర(02)హైదరాబాద్‌నిండు అమాస నాడు ఓ లచ్చ గుమ్మాడి ఆడబిడ్డ పుట్టినాధో ఓలచ్చ గుమ్మడి, అని తల్లిదండ్రులు బవోద్వేగంతో పాడుకునే రోజులు పోయి, మాఇంటిలో ఆడ బిడ్డలే పుట్టాలని కోరుకునే రోజులు ఇవి, వివరాల్లోకి వెళితే మధ్య తరగతి కుటుంబంలో ముగ్గురు కూతుర్లకు జన్మ నిచ్చారు నిర్మల్ కు చెందిన విజయ లక్ష్మి గణేష్ దంపతులు, వారిలో పెద్ద కూతురుగా శ్రీతేజ విద్యా వంతురాలు ఉత్సాహ వంతురాలు, తల్లి విజయ లక్ష్మికి కలలపై ఉన్న మమ కారాన్ని పునికి పుచ్చుకొని, కుటుంబ విలువలతో కూడిన లఘు చిత్రాలను నిర్మించు కుంటూ. కోట్ల హృదయాల్లో స్థానం సంపాదించింది, ఇప్పటి మారిన జీవన శైలి, పాశ్చాత సాంస్కృతులకు అలవాటు పడి, విదేశీ వస్త్రాలను వేసుకొని మురిసి పోతున్న ఈరోజుల్లో, శ్రీతేజ మాత్రం అచ్చ తెలుగింటి మహాలక్ష్మిలా కనిపిస్తూ, ఉత్సాహంతో నిండిన మాటలతో సామాజిక మాధ్య మాలలో పలువురు దృష్టిని ఆకర్షించింది, కుటుంబ విలువలతో కూడిన సన్ని వేశాలను, భర్త హరీష్ సహకారంతో వీక్షకులకు హాస్యాన్ని పండిస్తూ, కుటుంబ మకరందాన్ని పంచుతుంది, జగిత్యాలకు చెందిన హరీష్ ని వివాహం చేసుకున్న శ్రీతేజ, ఉన్నత చదువులు చదివిన కళలపై కూడా మంచి మక్కువ ఉంది, ఆసమయం లోనే తన ఆలోచనలతో నేడు సాంస్కృతికి విరుద్ధంగా పోతున్న కొన్ని బాధించి, సమాజంలో విలువలతో ఇతరులకు స్ఫూర్తిని తెచ్చేలా, సాంస్కృతి అర్థాలు వివరించేలా తల్లి విజయలక్ష్మి ప్రోత్సాహంతో, భర్త హరీష్ సహకారంతో సామాజిక మాధ్యమాలలో. కుటుంబ వ్యవస్థలో ఉన్న భావోద్వేగా భావాలు హాస్య రూపంలో విలువలను తెలియజేస్తూ. కోట్లమంది హృదయాలలో స్థానం సంపాదించు కుంది, ఈసందర్భంగా శ్రీతేజ మాట్లాడుతూ తన భర్త హరీష్ ప్రోత్సాహంతో, నేడు సామాజిక మాధ్యమాల్లో ఉన్న ప్రేక్షక కుటుంబాలకు దగ్గరయ్యానని, భవిష్యత్తులో విలువలతో కూడిన మరిన్ని కార్యక్రమాలు చేయాలని, తనను ఆశీర్వదిస్తున్న వీక్షక కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు

# ఆర్కె నాయుడు కష్టాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం

## జూలూరుపాడు మండల అధ్యక్షులు మంగీలాల్

జూలూరుపాడు మే 3 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి (సెక్రటరీ) గా నూతనం గా నియమితులైన గోపు రామకృష్ణ ( ఆర్కె నాయుడు ) ను అభినందించిన జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగిలాల్ నాయక్. కాకర్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ముత్తినేని నరసింహారావురాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ ల ను ప్రకటించిన నేపథ్యం లోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రటరీ గా నూతనంగా నియమితులైన జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు రామకృష్ణ (ఆర్కె) ను జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం లో శాలువ తో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సహనం సంయమనం ఎంతో అవసరమని, కాంగ్రెస్ పార్టీకి ఎన్ని ఉపద్రవాలు వచ్చినా పార్టీని వీడక , సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో పని చేసిన్నందుకు రామకృష్ణ (ఆర్కె నాయుడు)ను ఈ పదవి వరించిందని, ఇది కాంగ్రెస్ పార్టీ (ఆర్కె )సేవలకు కట్టిన పట్టమని, కష్టపడి పని చేసే వారికి కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ పదవి ద్వారా (ఆర్కె)సామాజిక చైతన్యంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిలోనూ పాటుపడి కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తేవాలని అభిలషించారు. ఈ విధంగా మండల అధ్యక్షుడు తో పాటు, ఆర్కె నాయుడు ను అభినందించిన వారిలో గ్రామ అధ్యక్షుడు ముత్తినేని నరసింహారావు, సేవాదళ్ మండల అధ్యక్షుడు వంకుడోత్ కిషన్ నాయక్, గుండ్లరేవు సర్పంచ్ చంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మిని రాంబాబు, మెంతుల కృష్ణ, అల్లాడి లింగారావు, భుక్య నాని, గుగులోత్ శ్రీను ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కూలర్లు ఆన్ లో ఉండగా నీరు పోయవద్దు

## విద్యుత్తు భద్రత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ విద్యుత్తు డీఈ నాగరాజు



కాటారం, మే 2 (విజన్ ఆంధ్ర) : కూలర్లు కరెంటు స్విచ్ ఆన్ లో ఉండగానే ఎట్టి పరిస్థితుల్లో అందులో నీరు పోయవద్దని విద్యుత్ శాఖ డిఈ నాగరాజు సూచించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారేపల్లి అంబేద్కర్ కూడలి వద్ద విద్యుత్తు భద్రత వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఇళ్లల్లో, వ్యవసాయ పంప్ సెట్లు, బోరు బావుల వద్ద సర్వీస్ వైర్లు జాయింట్ లేకుండా చూసుకోవాలని కోరారు. ఇళ్లల్లో దుస్తులు ఆరబెట్టుకునే క్రమంలో మేకులు కొట్టి విద్యుత్తు వైర్లకు చుట్టడం ద్వారా షాక్ కు గురై చనిపోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. పిల్లలు ఆడుకునే సమయంలో స్విచ్ బోర్డులు వారికి అందకుండా పైకి ఎత్తులో బిగించుకోవాలని కోరారు. బహిరంగ ప్రదేశాలలో మాత్రమే గాలిపటాలను ఎగురవేయాలని పేర్కొన్నారు. సెల్ ఫోన్లు చార్జింగ్ పెట్టుకుని మాట్లాడవద్దని కోరారు. పంటల కోత సమయంలో హార్వెస్టర్లను ఉపయోగించేటప్పుడు విద్యుత్ వైర్లు తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్తు లూజు వైర్లు ఉన్నట్లయితే శాఖ అధికారులకు, సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. మే ఒకటి నుంచి విద్యుత్తు భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఏదైనా సమస్య ఉన్నట్లయితే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ కాటారం డిఈ నాగరాజు తో పాటు ఏడి బి రమేష్, లైన్ ఇన్ స్పెక్టర్ మద్ది కిరణ్ కాంత్, లైన్మెన్ శ్రీనివాస్, అసిస్టెంట్ లైన్మెన్ శ్రీనివాస్, సిబ్బంది చంద్రశేఖర్, శ్రీధర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.


## తెలంగాణ ప్రభుత్వము

**జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)**
**నాగర్ కర్నూల్ జిల్లా**

No.G2/475/2026
Gaz. No.69/2026
తేది. 16.04.2026.

**భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము**

**ఫారం. 6**
**(ప్రాథమిక ప్రకటన)**

నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలములోని మాదారం గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన ఎ.2.08 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 55 (Minor-3) నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ. 2.08 గు॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 55 (Minor-3) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**

గ్రామము: మాదారం　మండలం: ఉర్కొండ　జిల్లా:నాగర్ కర్నూల్

| క్రమ సంఖ్య | సర్వే నెం/ ఎస్. డి. నెం. | పట్టా/ ఇనాం ETC., | భూమి వర్గీకరణ మాట్టా / అరుతడి/ తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 575 | పట్టా | మెట్ట | 0.25 | తేనేటి విష్ణువాసురెడ్డి తండ్రి నారాయణ రెడ్డి (0.08) రొట్టె భారతమ్మ భర్త నాగయ్య (0.17) రొట్టె రేవతమ్మ భర్త వెంకటయ్య తేనేటి కృష్ణమ్మ భర్త విష్ణువాసురెడ్డి జక్క మల్లమ్మ భర్త మాసయ్య తేనేటి మదుసుదన్ రెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి రొట్టె వెంకటయ్య తండ్రి నాగయ్య ఇరిగేషన్ ప్రాజెక్టు | 552 | 584 | 576 | 574 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 576 | పట్టా | మెట్ట | 0.05 1/2 | తేనేటి తిరుపతిరెడ్డి తండ్రి రాంరెడ్డి (0.04) తేనేటి రాఘవేందర్రెడ్డి తండ్రి సత్యనారయ రెడ్డి (0.011/2) తేనేటి శ్రీనివాస్ రెడ్డి తండ్రి రాంరెడ్డి మద్ది జ్యోతి భర్త నారాయణ రెడ్డి | 551 | 584 | 577 | 575 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 584 | పట్టా | మెట్ట | 0.18 1/2 | మల్లెపల్లి మోహన్ రెడ్డి తండ్రి సింగోటం(0.18 1/2) మల్లెపల్లి నర్సమ్మ భర్త మోహన్ రెడ్డి జక్క మాసయ్య తండ్రి బచ్చయ్య | 575 | 583 | 576 | 585 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 583 | పట్టా | మెట్ట | 0.09 1/2 | అంకూరి హుస్సేన్ తండ్రి ఇదమయ్య (0.03) అంకూరి హన్మయ్య తండ్రి చిన్నయ్య (0.03) అంకూరి రాములమ్మ భర్త కర్రె నాగయ్య (0.031/2) మరియు ఇతరులు | 576 | 582 | 579 | 588 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 579 | లావుణి పట్టా | మెట్ట | 0.19 | అనిసెట్టి నాగయ్య తండ్రి నారాయణ (0.06) జక్క మల్లమ్మ భర్త మాసయ్య (0.06) యూసుఫలి తండ్రి మహబూబ్లీ (0.07) మరియు ఇతరులు | 577 | 580 | 578 | 583 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 578 | లావుణి పట్టా | మెట్ట | 0.10 1/2 | పెబ్బేటి సుగుణమ్మ భర్త అల్వాల్ రెడ్డి (0.10 1/2) మరియు ఇతరులు | 577 | VB | VB | 579 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 2.08 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వ నైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్ ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్, గారి ఎదుట ఆభ్యర్ధనలు దాఖలు చేసుకోనవచ్చును. భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము - II మరియు అధ్యాయము -III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాహింపును ఇవ్వడము జరిగినది.

Sd/`
స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్

Sd/`
అదనపు కలెక్టరు నాగర్ కర్నూల్

Sd/`
జిల్లా కలెక్టర్, నాగర్ కర్నూల్


DIPR RO NO.145 -LA/PP/ADVT/PUB/2026-27 తేది 02-05-2026


# హుస్నాబాద్ లక్ష్మీ గార్డెన్ లో నిర్వహించిన ప్రజాపాలనప్రణాళికకార్యక్రమానికిముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 02 మే సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలహుస్నాబాద్పట్టణంలోని లక్ష్మీగార్డెన్స్ లో ప్రభుత్వం హుస్నాబాద్ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్నినిర్వహించారు. కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్నిప్రారంభించారు. అనంతరం హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని ఆర్డీఓ చదివి వినిపించారు. నియోజకవర్గ స్థాయి చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వినిపించారు. ఈ సందర్భంగానియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులుఅధికారులుప్రజలనుద్దేశించి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల ఐదు నెలల పాలనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరియు రాష్ట్ర మంత్రుల సహకారంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గంలో విజయవంతంగా అమలు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. 250 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతులకు అందించామని, మరణించిన 679 మంది రైతు కుటుంబాలకు 49 కోట్ల 96 లక్షల రూపాయల రైతు బీమా అందించామని, 150 కోట్ల రూపాయలతో 3,515 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా కొన్ని ఇలా నిర్మాణాలు పూర్తిగా మరికొన్ని వివిధ నిర్మాణ దశలో ఉన్నాయని ఇప్పటివరకు 74 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు వివిధ దశలలో చెల్లించడం జరిగిందని తెలిపారు. 57,963 గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 45 వేల మందికి పింఛను అందిస్తున్నామని పది సంవత్సరాలు కొత్త పింఛన్లను మంజూరు చేయలేదని త్వరలోనే కొత్తగా మరింత మందికి పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కొత్తగా 13000 మందికి రేషన్ కార్డులను మంజూరు చేసి వాటిలో నమోదైన 38 వేలమందికి మరియు పాత కార్డులలో 23 వేల మందిని అదనంగా చేర్చి మొత్తం 61 వేల మందికి ప్రతినెల 6 కిలోల సన్న బియ్యాన్ని ఉచితంగాఅందిస్తున్నామని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉపాధిని కల్పించడమే కాకుండా పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి డబుల్ వెల్ఫేర్ ఎస్సీ సభ్యులను ద్వారా రోడ్లను అభివృద్ధి చేశామని, కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని హుస్నాబాద్ నుండి అక్కన్నపేట వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి టెండర్లు పిలిచామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి నిర్మాణం తన బాధ్యత అని భూ నిర్వాసితులకు త్వరలోనే పేమెంట్ చేసి కాల్వల నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. కోహెడ మండలం తంగేళ్లపల్లిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం వేగంగా జరుగుతుందని, హుస్నాబాద్ పట్టణంలో శాతవాహన ఇంజనీరింగ్ కాలేజీ గత ఏడాది ప్రారంభమైందని కాలేజీ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని, మెన్ కు, ఉమెన్ కు ప్రత్యేకంగా హాస్టల్ నిర్మాణం చేస్తామని తెలిపారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా ఎల్లమ్మ చెరువు, అర్బన్ పార్క్, పట్టణ సుందరికరణతో పాటు నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తున్నామని, విద్యాభివృద్ధిలో భాగంగా ఏటిసి సెంటర్ నిర్మాణం, న్యాక్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని, 250 పడకలతో ఆసుపత్రి అభివృద్ధి చెందుతుందని మెడికల్ కాలేజ్ కూడా సాంక్షన్ చేసుకొని పీజీ తో ప్రారంభిస్తామని అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం 540 హోటల్లలో మరియు 250 స్వయం సహాయక సంఘాలకు స్టీల్ బ్యాంకులనుపంపిణీ చేశామనివాటినిఉపయోగిం చాలనిసూచించారు. ఒంటిమామిడి లాగా హుస్నాబాద్ లో హోల్సేల్ కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తామని, చిగురుమామిడిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మిస్తామని, ముల్కనూరు, సైదాపూర్, ఎల్కతుర్తి బస్టాండ్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. పార్టీలకు అతీతంగా హుస్నాబాద్ విద్యా, వైద్య, వ్యవసాయం, మౌలిక వసతులు దసరా అన్ని రకాలుగా అభివృద్ధికి అందరం కలిసి పని చేద్దామని అన్నారు. ఉస్నాబాద్ లో కబడ్డీ అకాడమీ ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతుందని, కోతుల బెడదని తగ్గించేందుకు ఆలోచన చేస్తున్నామని ఎలాంటి బెడద లేని ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ద్వారా త్రాగునీరు ఇతర వసతులు ఇబ్బంది కలగకుండా చూస్తున్నామని హుస్నాబాద్ క్లీన్ అండ్ గ్రీన్ గా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని అన్నారు. భీమదేవరపల్లి మండలం వంగరలో నవోదయ విద్యాలయం స్థాపనకు ప్రయత్నం జరుగుతున్నాయని తజిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం చేస్తున్న కృషిని తెలియజేసి ప్రభుత్వ పథకాల అమల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్నినిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో ఐదు అంచెలుగా నిర్వహిస్తున్నామని, 10 ప్రభుత్వ శాఖల థీమ్ లతో నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే జూన్ రెండవ తేదీన పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు ఉదయం అల్పాహారం పంపిణీ పథకం, జూనియర్ కాలేజీలలో మధ్యాహ్న భోజనం, దివ్యాంగ ఇంటర్మీడియట్ విద్యార్థులకు 2 వీలర్ వాహనాల పంపిణీ, కుటుంబ బీమా కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని తెలిపారు. రసాయనిక ఎరువులను వాడి పండించిన పంటల వలన మనుషులకు క్యాన్సర్ ఇతర రోగాలు వస్తున్నాయని ప్రజలకు ఆరోగ్యవంతమైన ఆహారం అందించాలంటే రైతులు ఆర్గానిక్ వ్యవసాయం చేయాలని సూచించారు. సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానం అని జిల్లా ప్రజల రక్షణ మరియు శాంతిభద్రతలపర్యవేక్షణకు సురక్ష నేత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, మూడు నెలల్లో అన్ని గ్రామాలు మరియు ముఖ్యమైన కూడల్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తామని ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులుఅధికారులుసహకరించాలని కోరారు. ఎవరికి ఏలాంటి సమస్యలు వచ్చిన నిర్భయంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలకు 128 కోట్ల రూపాయల విలువైన బ్యాంకు లింకేజి చెక్కులను, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను, నేతన్న భీమా చెక్కులను పంపిణీ చేశారు. 109 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్, మిషన్ వాత్సల్య పోస్టర్లను రిలీజ్ చేశారు. అంతకుముందు వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సందర్శించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత మరియు ప్రమాద నివారణ కొరకు సి ఎస్ వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 2రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలనుతగ్గించి ,మరణాలసంఖ్యని వారించడానికిప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో వినూత్న కార్యక్రమం చేపడుతూ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ కు ఆదేశాలు జారీ చేసిన బిసి మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్గరాష్ట్రవ్యాప్తంగా,ముఖ్యంగా జాతీయ మరియు రాష్ట్ర రహదారులపై రోడ్డు ప్రమాదాలుఆందోళనకరంగా పెరుగుతున్నాయి..రోడ్డు ప్రమాదాలను నివారించే చర్యగా రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలలో ప్రత్యేకంగా కేటాయించిన వేదికలపై ప్రమాదానికి గురైన వాహనాలను హెచ్చరిక సూచికలతో ప్రదర్శించాలని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ కి ఆదేశాలు..ఇది డ్రైవర్లకు, ప్రయాణికులకు యాక్సిడెంట్స్ స్పాట్ దగ్గరగా హెచ్చరికగా పనిచేస్తూ, రహదారి భద్రతపై అవగాహన కల్పించి, ప్రాణాంతక ప్రమాదాలనుతగ్గించడంలో సహాయపడుతుంది అమూల్యమైన ప్రజల ప్రాణాలను కాపాడటానికి, పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని, రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో అటువంటి డిస్ప్లేలను ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది

# 10 వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల ఫీజు గడువు 14 మే వరకు

భూపాలపల్లి జిల్లా 02 మే (విజన్ ఆంధ్ర)జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 10 వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ రోజు నుండి మే 14వ తేదీ వరకు పరీక్ష రుసుములు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యార్థులు చెల్లించవలెనని జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ మరియు ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్ తెలియజేశారు. జూన్ మూడో తేదీ వరకు రు. 50/- ఆలస్య రుసుముతో సంబంధిత ప్రధానోపాధ్యాయులకు ఫీజు చెల్లించవలెనని, జూన్ 5వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించబడునని వారు తెలియజేశారు.

## ప్రజలు ఆరోగ్యం సేవలపై అవగాహన కలిగి ఉండాలి



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 02 ( విజన్ ఆంధ్ర )జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు గారి ఆదేశాలతో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భానుజీపేట పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ నర్సంపేట 2లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమను పర్యవేక్షించి అవగాహన కల్పించినారు. ఇమినైజేషన్ వ్యాక్సిన్లు తీసుకోవడం వలన క్షయ, పోలియో,కామెర్లు,కంటసర్పి,కోరింతదగ్గు,ధనుర్వాతము, మెదడువాపు,న్యుమోనియా ,మీజిల్స్,రూబెల్లా ,జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపునొప్పి, అందత్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని వివరించడం జరుగుతుందని తెలిపినారు.అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వచ్చువరకు, వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డలకు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చేయాలని కోరినారు. ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తమ బిడ్డల ఆరోగ్యం కొరకు వైద్య ఆరోగ్యశాఖ అందించే వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ తమ పిల్లలకు ఇప్పించాలని తెలిపినారు . ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో ఎండాకాలంలో సాధారణంగా వచ్చే వ్యాధులు తీవ్రమైన నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, రక్త విరోచనాలు , వామిటింగ్స్ జ్వరము వ్యాప్తి చెందుతాయి వీటిని అరికట్టాలంటే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కలుషితం కాని ఆహారము, నీరు తీసుకోవాలని తెలిపినారు. ఎవరికైనా పై వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందినీ సంప్రదించి వారి సలహా ప్రకారం తగిన పరీక్షలు, చికిత్సలు చేయించుకోవాలని కోరినారు. హెల్త్ ఎడ్యుకేటర్ వసంత మాట్లాడుతూ ఎండల తీవ్రత వలన వడదెబ్బ తలిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వడదెబ్బ కలిగిన వారు వెంటనే ఇంటి వద్ద అందుబాటులో ఉన్న ఓఆర్ఎస్ ద్రావణం, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం ద్రావణాలు తీసుకోవాలని కోరినారు. ప్రజలు ఎవరు కూడా ఎండలలో ప్రయాణం చేయరాదు ఉదయము 10 గంటల లోపు సాయంత్రం నాలుగు గంటల తర్వాత మాత్రమే బయటికి వెళ్లాలని కోరినారు అత్యవసరమైన పని ఉన్నవారు తలకు రుమాలు టోపీ గొడుగులు ధరించాలని తెలిపినారు.స్త్రీలకు ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ క్లినిక్ లో నిర్వహిస్తున్నారు కాబట్టి ప్రతి స్త్రీ తన ఆరోగ్య స్థితి పైన అవగాహన కలిగి ఉండాలంటే ఆరోగ్యం మహిళ క్లినిక్ లో ఉచితంగా పరీక్షలు చికిత్సలు తగు పౌష్టిక ఆహారము తీసుకొని రక్తహీనత లేకుండా వ్యాధులు రాకుండా ఉండాలని కోరినారు. సంక్రమిత వ్యాధులకు అసంక్రమిత వ్యాధులకు ప్రత్యేకంగా పరీక్షలు చికిత్సలు చేయించుకోవాలని కోరినారు.

## సృజనాత్మక నైపుణ్యాలను అభ్యసించడమే లక్ష్యం

**వేసవి శిక్షణ శారీరక మానసిక నైపుణ్య వికాసానికి తోడ్పాటు**

**నిర్దేశిత సమయపాలన అనుసరించడం**

**కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం**

**భగవద్గీత శ్లోక పఠనంతో పాటు క్రీడా నైపుణ్యం ఆత్మబోధ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సదానంద యోగీశ్వరులు, చిత్ స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో శిక్షణ**

**సిద్దులూరు గ్రామ న్యాయవాది ప్యారం గోవర్ధన్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 02 ( విజన్ ఆంధ్ర ) : విద్యార్థులకు వేసవి సెలవుల్లో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ శారీరక, మానసిక, నైపుణ్య వికాసాలను పెంపొందించడమే లక్ష్యంగా ఉచిత వేసవి శిబిరం నిర్వహిస్తున్నామని సిద్ధులూరు గ్రామ న్యాయవాది ప్యారం గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆత్మబోధ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సదానంద యోగీశ్వరులు చిత్ స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో వికారాబాద్ మండల పరిధిలోగల సిద్ధులూరు గ్రామ న్యాయవాది ప్యారం గోవర్ధన్ రెడ్డి సారధ్యంలో భగవద్గీత ఉచిత శిక్షణ శిబిరం గత ఏడు రోజులుగా కొనసాగుతున్నది. నారాయణపేట జిల్లా పరిధిలో చింతకుంట మండలంలోని బండ్రవల్లి గ్రామంలో గల వెంకటేశ్వర దేవాలయంలో ఉచిత వేసవి శిబిరం కొనసాగుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని న్యాయవాది ప్యారం గోవర్ధన్ రెడ్డి విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. ఆధ్యాత్మిక చింతన నేర్చుకొనుట సంప్రదాయ సంస్కృతి మర్చిపోకుండా ముందు తరాలకు అందించడమే లక్ష్యంగా శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో సుమారు 180 మంది విద్యార్థులు శిక్షణలో పాల్గొన్నారు. సిద్దులూరు గ్రామానికి చెందిన సుమారు 15 మంది విద్యార్థులు వేసవి శిబిరంలో పాల్గొన్నారు. విద్యార్థులు నిర్దిష్ట సమయపాలన అనుసరించడం, ఆధ్యాత్మిక జీవన విలువలను అభ్యసింప చేయడం, భగవద్గీత శ్లోక పఠనంతో పాటు హనుమాన్ చాలీసా సంస్కృతి సాంప్రదాయాలు, క్రీడా నైపుణ్యాలు, ధ్యానం వంటి వాటిని నేర్చుకుంటారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం: వేసవి సెలవుల్లో విద్యార్థులు టీవీ, మొబైల్ ఫోన్‌లకు పరిమితం కాకుండా, అర్థవంతమైన పనులలో నిమగ్నమయ్యేలా చేయడం. కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం: ఏకాగ్రత అలవర్చుకోవడం చతురతతో వ్యవహరించడం సమయస్ఫూర్తితో మసులుకోవడం విషయాసక్తిని పెంపొందించుకోవడం వంటి విషయాలను శిబిరంలో నేర్పిస్తారు.లిక్రీడా ప్రతిభను పెంపొందించడం: కనుమరుగవుతున్న వివిధ రకాల గ్రామీణ ఆటలలో శిక్షణ ఇవ్వడం, నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణను పెంపొందించడం, ఐక్యతతో గెలుపును ఒడిసి పట్టుకునే నైపుణ్యం నేర్పించడం, సమయస్ఫూర్తితో ఎలా వ్యవహరించాలో వంటి విషయాలను శిక్షణార్థులు నేర్చుకుంటారు. వేసవి శిక్షణ విద్యార్థుల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఒక వేదికగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## నోటి ఆరోగ్యంపై నేటి యువత దృష్టి సారించాలి

**-ప్రముఖ ఆరోగ్య నిపుణురాలు డా.సోనియా దత్తా**



హైదరాబాద్, మే 02 (విజన్ ఆంధ్ర) : నోటి ఆరోగ్యంపై నేటి ఆధునిక యువత(జెన్ జెడ్) దృష్టి సారించాలని ప్రముఖ ఆరోగ్య నిపుణురాలు డాక్టర్ సోనియా దత్తా ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆమె మాట్లాడుతూ 'సెల్ఫీలు' వైరల్ వెల్నెస్ హ్యాక్స్‌తో నిండిన ఈ యుగంలో జెన్ జెడ్ యువత విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తోందని అన్నారు. అయితే, సౌందర్యంపై ఉన్న ఈ అధిక శ్రద్ధ, నిజమైన నోటి ఆరోగ్యంపై తగ్గిపోతుందని దంత నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆమోద ముద్రను కలిగిన ఆయుర్వేద డాబర్ రెడ్ పేస్ట్ తో దంత సమస్యలను నివారించవచ్చని తెలిపారు.

## వ్యవసాయం దండగ కాదు పండగ చేస్తూ రైతులకు అండగా నిలబడు తుంది ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి జిల్లా 02 మే (విజన్ ఆంధ్ర) శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లాలో 30 వేల ఎకరాలకు భూమి హక్కులు లేక రైతుల ఇబ్బందులు పడుతున్నారని సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి భూ హక్కు పట్టాలిస్తామని తెలిపారు. సాదా బైనామా భూములకు కూడా పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులకు పట్టాలిస్తే రైతుకంట ఆనందం వెల్లివిరుస్తుందని పేదలు దున్నుకునే భూములకు పట్టాలు ఇచ్చేందుకు సీఎం అంగీకరించారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్నట్లయితే అటువాటికి శాశ్వత భవనాలు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అట్టి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. వ్యాధులు వచ్చిన తర్వాత మందులు వాడే దానికంటే ముందుగానే ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకొని జాగ్రత్త పడటం మంచిదని సూచించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో 12 కోట్లతో ఎమ్మారై, 3.40 కోట్లతో సిటీ స్కాన్, 40 లక్షలతో వెంటి లేటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 165 రకాల పరీక్షలు చేసే పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నూతనంగా క్యాజువాలిటీ నిర్మాణానికి అలాగే 1.90 కోట్లతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. 26 కోట్లతో నర్సింగ్ కళాశాల నిర్మిస్తున్నామని, అలాగే 50 కోట్లతో ఏటీసీ భవనం నిర్మించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 600 ఏటిసి కేంద్రాల నిర్మించినట్లు తెలిపారు. జూన్ 12వ తేదీన పాఠశాలలు పున ప్రారంభం రోజున విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దేందుకు జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేయాలని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం జిల్లాలో దిగ్విజయంగా జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి నుండి గ్రామీణ ప్రాంతం వరకు ఈ కార్యక్రమాలు అమలు జరుగుతున్నట్లు తెలిపారు. వార్డు సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు




ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన కల్పించామని అన్నారు. చేపట్టిన కార్యక్రమాలను అన్ని శాఖలలో అమలు చేశామన్నారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీల్లో గ్రామసభలు నిర్వహించి శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేసి అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా హెల్త్ కార్యక్రమాలు నిర్వహించి వైద్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ రమణా శాఖ ద్వారా అరైవ్ ... అలైవ్ కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రతపై కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. క్రైమ్ కంటే రహదారి ప్రమాదంలో చాలామంది మరణిస్తున్నారని ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రానున్న రోజుల్లో జరగనున్న రైతు వారం, సంక్షేమ వారోత్సవాలు, చైల్డ్ సేఫ్టీ, నో డ్రగ్స్, వ్యవసాయం, యువజన సర్వీసులు, విద్య, మహిళలు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ఉన్నాయని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయి వరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, అభివృద్ధి కోసం ఇన్నోవేషన్ ఐడియాలు అమలు చేయాలని తెలిపారు. అనంతరం నేతన్న భద్రత భీమా క్రింద ఇద్దరికి 10 లక్షలు పంపిణీ చేశారు. అలాగే దత్తత సహాయ కేంద్రం హెల్ప్ డెస్క్ ప్రారంభించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య , అన్ని శాఖల జిల్లా ధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, కౌన్సిలర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి లబ్ది దారులకు సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు జిల్లా కలెక్టర్: హరిత



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి( విజన్ ఆంధ్ర) మే: 02 జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్క లబ్ది దారుడికి సంక్షేమ పథకాలు అందజేస్తామని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం లోని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ప్రజా పాలన ' ప్రగతి ప్రణాళిక నియోజక వర్గ స్థాయి సమావేశామునకు ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవా లక్ష్మి, అదనపు కలెక్టర్లు యువరాజ్ మార్మట్, ఎం.డెవిడ్, , జిల్లా గ్రంధాలయ చైర్మన్ అనిల్, ఆసిఫాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఇరుకుళ్ళ మంగ, ఆసిఫాబాద్ మునిసిపల్ చైర్మన్ మొంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ యం. డి అహ్మద్ , ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వార్ రావు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అర్హులైన లబ్ది దారులకు పథకాలు అందిస్తున్నదని కలెక్టర్ అన్నారు. ఆసిఫాబాద్ నియోజక వర్గ స్థాయి లో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి 24209 మందికి చేయూత పెన్సన్ దారులకు 22 కోట్ల 50 లక్షల రూపాయలను అందించిందన్నారు.ఇటివల ప్రభుత్వం నియోజక వర్గంలో 36179 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం పంపిణి చేస్తున్నామని అన్నారు. రైతు భరోస పథకం ద్వారా లక్ష 22 వేల మంది రైతులకు 221 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. రైతు భీమ పథకం క్రిందా మరణించిన 6791 రైతులకు వారి కుటుంబాలకు 36 కోట్ల 35 లక్షల రూపాయలు రైతు భీమ డబ్బులు జమ చేయడం జరిగిందని కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, పతకం క్రిందా 6957 లబ్ది దారులకు 59 కోట్ల ఊ8 లక్షల రూపాయలను లబ్దిదారులకు చెక్కుల రూపంలో అందించడం జరిగిందన్నారు. నియోజక వర్గంలో ఇప్పటి వరకు మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు 5029 ఇండ్లను మంజూరి చేయడం జరిగిందని అన్ని ఇండ్లూ పురోగతిలో వున్నాయని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు 39223 కుటుంబాలకు ఇప్పటి వరకు 6 కోట్ల 27 లక్షల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. 500 రూపాయలకి గ్యాస్ సిలిండర్ 29161 కుటుంబాలకు సబ్సిడీ రూపాయలు 24 కోట్ల 62 లక్షల రూపాయలు లబ్ది దారుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ఆద్వర్యం లో పాఠశాలఅభివృద్ధి మౌళిక వసతుల కల్పన పనులు కొరకు 50ఊ పాఠశాలలో 163 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం విద్య రంగా అభివృద్ధికి కృషి చేస్తుందని వచ్చే విద్య సంవత్సరములో ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు అల్పాహారం , స్కూల్ కిట్టులను అందించడం జరుగుతుందని ఇంటర్ విద్యార్థులకు మద్యాహ్న భోజనం పథకం ప్రారంబించడానికి చర్యలు తీసుకుంటదన్నారు. 2వ విడతలో ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ది దారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మార్చి 6 నుండి జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా పారిశు ద్యం, ఫైళ్ళ క్లియరెన్స్, రహదారి బద్రత , సంక్షేమ వారం, డ్రగ్స్ నివారణ, వంటి కార్యక్రమాలను ప్రజా ప్రతి నిదుల సహాకారంతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 4 నుండి 9 వరకు రైతు వారోత్సవ కార్యక్రమములో ప్రజా ప్రతి నిధులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గోనాలన్నారు. ఇళ్ళ గణన కార్యక్రమములో భాగంగా వే 10 వరకు ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోవాలన్నారు. ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవా లక్ష్మి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా బాద్యతలు తిసుకున్నప్పటి నుండి కలెక్టర్ గారు ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నారని. అన్నారు. ప్రజా పాలన ' ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి నిధులు మంజూరి చేసి మారు మూల గ్రామాలకు త్రాగు నీరు అందించాలన్నారు. రహదారి సౌకర్యాలు కల్పించడానికి నిధులు మంజూరు చేయాలన్నారు.ఈ కార్యక్రమములో అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు,ఎం పి డి ఓ లు, పంచాయతి కార్యదర్శులు, స్వయం సహాయక మహిళా సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక సంకల్పం పిల్లల భవిష్యత్తుకు గట్టి పునాది

**రాష్ట్రస్థాయి మార్కులతో విజయదుందుభి మోగించిన సంకల్ప్ శ్రేష్ఠులు**


**580కి పైగా ముగ్గురు, 560కి పైగా 13, 550కి పైగా 20, 500కు పైగా 54 మంది విద్యార్థులు ఉత్తీర్ణత**

**87మంది విద్యార్థులతో పరిగి, వికారాబాద్ బ్రాంచి లలో సాధించిన ఘన విజయం**

**100% ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన సంకల్ప్ విద్యాపీఠం**

**సంకల్ప్ విద్యాపీఠం వ్యవస్థాపకులు డైరెక్టర్ మళిగి ధనశెట్టి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 02 ( విజన్ ఆంధ్ర ) : ఒక 'సంకల్పం' పిల్లల భవిష్యత్తుకు గట్టి పునాది కావాలని సంకల్ప్ విద్యాపీఠం వ్యవస్థాపకులు డైరెక్టర్ మళిగి ధనశెట్టి అన్నారు. పోటీ ప్రపంచంతో పరుగెత్తడానికి పిల్లలు ఆసక్తి కనబరచడం అభినందనీయమని ఆయన కొనియాడారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో సంకల్ప్ విద్యాపీఠం వ్యవస్థాపకులు డైరెక్టర్ విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు లక్షలకు లక్షలు ఖర్చు పెట్టిన నగర బాటపడుతున్నారు అని ఆయన గుర్తు చేశారు. వికారాబాద్ పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్నప్పటికీ, నాణ్యమైన విద్య కోసం నగరబాటపడుతున్నారు. తల్లిదండ్రుల అసంతృప్తికి ముగింపు పలుకుతూ, అత్యుత్తమ విద్యనందించే "సంకల్పం"తో మీ ముందుకొచ్చిన "సంకల్ప్ విద్యాపీఠం." అని ఆయన స్పష్టం చేశారు. మనిషి మహర్షిగా మారాలంటే తపస్సు కావాలి. అది ఒత్తిడితోగాక, స్వచ్ఛందంగా రావాలి. అందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తూ, శ్రద్ధాసక్తులను కూడగడుతూ, సర్వాంగీణ వికాసంతోపాటు సర్వోత్తమ శక్తియుక్తులను పెంపొందించేందుకు... అనుభవం, అంకితభావం, వైజ్ఞానికతత్వంగల ఉత్తమోపాధ్యాయులతో పిల్లలను తీర్చిదిద్దేందుకు తిరుగులేని భరోసా కల్పిస్తూ 2020-21 విద్యా సంవత్సరంలో ప్రారంభమైనది. మొక్కైవంగనిది మానైవంగ దన్న సత్యాన్నెరిగి, చిన్న తరగతి నుండే అనుకున్న లక్ష్యానికి అవసరమైన సర్వశక్తులనూ సముపార్జి ంచేందుకు సమాయత్తం చేస్తున్నది "సంకల్ప్ విద్యాపీఠం. "ఐఐటి జేఈఈ ఎన్ఐటి ఏఐఎంఎస్ నీట్ ఎప్ సెట్ లాంటి జాతీయ స్థాయి, రాష్ట్రస్థాయిలో జరిగే పోటీ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయటమే కాకుండా, వారికి నైతిక విలువలతో కూడిన సంస్కారవంతమైన విద్యనందిం చాలనే సంకల్పంతో శిశు తరగతి నుండీ అవసరమైన ప్రయత్నాన్ని మొదలు పెడ్తున్నది. చదువు, క్రమశిక్షణ, సంస్కారంలో.. ఎక్కడా రాజీపడకుండా అప్రతిహతంగా ముందుకు దూసుకు పోతున్న సంస్థ ఇప్పుడు పిల్లల తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు గురుకుల (హాస్టల్) పద్దతిలో విద్యాబోధన నందించేందుకు సిద్దమైందని ప్రకటించేందుకు సంతోషిస్తున్నాం. పిల్లలకు ఇంటివద్ద చదువుకునే వాతావరణం లేకుండటం, మొబైల్ ఫోన్ల నుంచి దూరంగా ఉంచలేకపోవడం, మెరుగైన ఫలితాలను సాధించడంలో పూర్తి స్థాయి శిక్షణ అందజేయలేకపోవడం.. వంటి ప్రతిబంధకాలను అధిగమించేందుకు గత విద్యా సంవత్సరం నుంచే గురుకుల పాఠశాల (హాస్టల్) విధానంలో విద్యాబోధనను ప్రారంభించాము. ఈ నేలతల్లి బిడ్డగా, ఇక్కడి పరిస్థితులన్నీ అనుభవపూర్వకంగా తెలిసిన వాణ్ణి, ముందు తరాలకు ఆదర్శవంతమైన విద్యనందించడమే సంకల్ప శక్తిగా, అంతఃకరణశుద్ధితో మీ ముందుకొచ్చాను. నా సంకల్పం మన సంకల్పం కాగలదన్న విశ్వాసంతో... ధర్మో రక్షతి రక్షితః.



## సుప్రీంలో మమతా బెనర్జీకి చుక్కెదురు

### కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయమే సుప్రీం

న్యూఢిల్లీ,మే2: సుప్రీంకోర్టులో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఓట్ల లెక్కింపులో కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు నడుచుకోవాల్సిందేనని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై టీఎంసీ నేతలు నమ్మకం ఉంచాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో పర్యవేక్షకులుగా కేవలం కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను మాత్రమే ఎలక్షన్ కమిషన్ నియమించడాన్ని సవాలు చేస్తూ టీఎంసీ వేసిన పిటిషన్‌ను కోల్‌కతా హైకోర్టు కొట్టివేసింది. కోల్‌కతా హైకోర్టు తీర్పును టీఎంసీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. టీఎంసీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ పి.ఎస్. నరసింహా, జయమాల్య బాగ్చిలతో కూడిన ప్రత్యేక ధర్మాసనం తాజాగా విచారించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా తమకు వ్యతిరేకంగా వెళ్తారనే టీఎంసీ వాదన సరికాదని ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగులపై విశ్వాసం ఉంచాలని సూచించింది. పర్యవేక్షకులుగా కేవలం కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను మాత్రమే నియమిస్తూ ఈసీ జారీ చేసిన సర్క్యులర్ నిబంధనలకు విరుద్ధంగా లేదని పేర్కొంది. ఓట్ల లెక్కింపు సమయంలో అక్కడ టీఎంసీ ప్రతినిధులు కూడా ఉంటారని వివరించింది. ఓట్ల లెక్కింపు సిబ్బందిని కేవలం ఒకే వర్గం నుంచి ఎంచుకునే వెసులుబాటు ఎలక్షన్ కమిషన్‌కు ఉందని పేర్కొంది.

## తెలంగాణలో రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోంది

### బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఖండించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రహమతుల్లా మొహమ్మద్

హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 02 (విజన్ ఆంధ్ర)తెలంగాణలో రైతుల సంక్షేమాన్ని కేవలం హామీలకే పరిమితం చేయకుండా, కార్యాచరణలో చూపిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రహమతుల్లా మొహమ్మద్ స్పష్టం చేశారు. వరంగల్ బీఆర్ఎస్ నాయకులు తాజా ప్రకటన పూర్తిగా అసత్యాలు, అపోహలతో నిండి ఉందని రహమతుల్లా మొహమ్మద్ తీవ్రంగా ఖండించారు.డిసెంబర్ 2023 నుంచి తెలంగాణ ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమం కోసం రూ.1 లక్ష కోటి కంటే ఎక్కువ నిధులు ఖర్చు చేయడం దేశ చరిత్రలోనే అరుదైన ఘట్టమని పేర్కొన్నారు. కేవలం రెండున్నర సంవత్సరాల వ్యవధిలోనే రైతులకు నేరుగా మరియు పరోక్షంగా ఇంత భారీ మద్దతు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమన్నారు. రైతుల కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసిన ముఖ్య నిధులు:రైతు రుణ మాఫీ రూ. 20,616 కోట్లురైతు భరోసా (యాసంగి) రూ. 12,682 కోట్లురైతు భరోసా (వానాకాలం) రూ. 8,744.13 కోట్లుఉచిత విద్యుత్ రూ. 16,691 కోట్లువరి కొనుగోలు రూ. 42,477 కోట్లు సన్న బియ్యం పంటకు బోనస్ రూ. 1,358 కోట్లురైతు బీమా రూ. 1,455 కోట్లుపంట బీమా రూ. 1,300 కోట్లురైతు రుణ మాఫీ ద్వారా లక్షలాది మంది రైతులను అప్పుల బారినుంచి విముక్తి చేయడం, రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి ఆర్థిక సహాయం అందించడం, 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, రికార్డు స్థాయిలో వరి కొనుగోలు, సన్న బియ్యం పంటకు బోనస్, రైతు బీమా, పంట బీమా వంటి పథకాలతో




రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువచ్చిన ప్రభుత్వం ఇదేనని తెలిపారు.ప్రత్యేకంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎకరానికి రూ.10,000 చొప్పున పరిహారం చెల్లించడం ద్వారా రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను చాటిందన్నారు. అంతేకాకుండా, వేలాది మంది రైతులకు వ్యవసాయ యంత్రాలను అందించడం, ఇన్‌పుట్ సబ్సిడీల ద్వారా ఖర్చులను తగ్గించడం వంటి చర్యలు వ్యవసాయ రంగానికి కొత్త దిశను చూపుతున్నాయని అన్నారు.వరంగల్ రైతు డిక్లరేషన్ సందర్భంగా రాహుల్ గాంధీ గారు ఇచ్చిన హామీలలో ఎక్కువ భాగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే అమలు చేసి చూపిందని, మాట ఇచ్చి నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వరంగల్‌లో బీఆర్ఎస్ నిర్వహిస్తున్న రైతు సభలకు ఎలాంటి ప్రాముఖ్యత లేదని, ప్రజలు ఇప్పటికే వారి వైఖరిని అర్థం చేసుకున్నారని స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ పాలనలో రైతులు ఎదుర్కొన్న సమస్యలను ప్రజలు మరచిపోలేదని, కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో భారీగా ప్రజా ధనం వృథా చేసి, కమిషన్ల కోసం ప్రాజెక్టులను వినియోగించుకున్నారని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతుల పేరుతో చేసిన ఆ ప్రాజెక్టులు వాస్తవానికి వారికి ఎంతమాత్రం ఉపయోగపడలేదని, కానీ రాష్ట్రానికి భారీ అప్పుల భారాన్ని మిగిల్చాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతుల సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని, వారు చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని రహమతుల్లా మొహమ్మద్ అన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు ఖండిస్తున్నారని, రైతులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని పేర్కొన్నారు.తెలంగాణలో రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరింత బలమైన చర్యలతో రైతుల ఆదాయాన్ని పెంచి, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే దిశగా ముందుకు సాగుతామని రహమతుల్లా మొహమ్మద్ తెలిపారు.

# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

### శాసనసభాపతి, ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 02 ( విజన్ ఆంధ్ర ) : సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని శాసనసభాపతి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారము సత్య భారతి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన 99 రోజుల ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక వికారాబాద్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా తెలంగాణా గీతం, రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం, జ్యోతి ప్రజల్వనతో కార్యక్రమాన్ని ప్రారంబించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికను ప్రారంభించింది. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని శాసనసభాపతి స్పష్టం చేశారు. గత రెండున్నర సంవత్సరాలలో 600 కోట్లతో రోడ్లు వేయించాను. ప్రతి గ్రామంలో 50 లక్షలతో సిసి రోడ్లు వేయించామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మీ పథకంలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం, పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయన్నారు.తెలంగాణా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ళమంజూరు చేసి గృహ ప్రవేశాలు జరుగుతున్నాయన్నారు.ఈ ఏడాది నుండి రాష్ట్రంలోని కుటుంబాలన్నింటికి భరోసా ఉండాలనే ఉద్యేశంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నాం.



బడికి వెళ్ళే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి, ఆకలితో ఉండొద్దనే ఉద్యేశంతో ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉదయం పూట అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి భూ భారతిని తీసుకొచ్చాం, తొంబై ఏళ్ళ తరువాత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూములను రీసర్వే చేయిస్తున్నాం.ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామాలు, కాలనీలలోని ప్రజలకు తెలియజేయాలని గ్రామ సర్పంచ్ లకు, మున్సిపల్ కౌన్సిలర్లలకు నా సూచన. వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు అందరూ ప్రభుత్వ సమావేశాలకు హాజరు కావాలన్నారు.నియోజకవర్గంలో 200 కోట్లతో 20 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని,. మెడికల్ కాలేజీ నిర్మాణం వేగంగా జరుగుతున్నది. ప్రతి మండలంలో ఒక పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. అందులో భాగంగా ఇప్పటికే మర్పల్లి మండల కేంద్రానికి ఒక పబ్లిక్ స్కూల్ మంజూరు అయిందని తెలిపారు. పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకుని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందజేయాలని కోరుకుంటూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగాగ్రామ సభలు, మండల సభలు , నియోజక వర్గ సభ నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా లో ప్రతి గ్రామా పంచాయితీ కి ప్రభుత్వ ఆదేశాల మేరకు బోర్వేల్స్ మంజూరు చేసామని, 594 గ్రామా పంచాయతి లలో ప్రభుత్వం అందిస్తున్న ప్రతి స్కీం ను అమలు చేస్తున్నామని, మంజురైన నిదులతో అసంపూర్తిగా ఉన్న స్కూల్ భవనాలను పూర్తి చేస్తామన్నారు.జిల్లా స్నేహ మెహ్రా మాట్లాడుతూ జిల్లా లో ఎక్కడ కూడా రోడ్డు ప్రమాదాలు జరగకుండా అలైవ్ అరైవ్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహనా కలిపించామన్నారు. ముందుగా వివిధ శాఖల జిల్లా అధికారులు తమ శాఖా లకు సంబంధించిన జిల్లా పురోగతి పై పి పి టి ద్వార వివరించారు. సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్జాడ్ పి సి ఇ ఓ సుదీర్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య , మున్సిపల్ కమిషనర్ విక్రం సింహ రెడ్డి, ఎం పి డి ఓ వినయ్ కుమార్ ,వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, వికారాబాద్, మర్పల్లి ఛావీజ చైర్మన్లు చాపల శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, సర్పంచ్ లు, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే నాగరాజు

### దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సురేఖ, జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, ఏమ్మెల్యే నాగరాజు



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 02 ( జన్ ఆంధ్ర)వరంగల్ జిల్లా కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, వికలాంగుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య తదితరులతో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారుల కేఆర్ నాగరాజు పాల్గొని పంపిణీ చేసి చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం, మంత్రులు, ప్రజాప్రతినిధులు రోజుకు 18 గంటలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. దివ్యాంగులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతిభ ఎవరి సొంతం కాదని, దివ్యాంగులు అధైర్యపడాల్సిన అవసరం లేదని అన్నారు.ప్రభుత్వం దివ్యాంగులకు అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు అందిస్తోందని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువుకు అంగవైకల్యం అడ్డంకి కాదని స్పష్టం చేశారు.పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవాంజి పారా ఒలింపిక్స్‌లో ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆమెకు ఉద్యోగం, ఇంటి స్థలం, నగదు నజరానా ప్రకటించడం గర్వకారణమని పేర్కొన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గంలోని దివ్యాంగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని, సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు.ఇక హనుమకొండలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రైతు సదస్సుపై స్పందిస్తూ, రైతు సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. గతంలో వరంగల్ అభివృద్ధిపై హామీలు ఇచ్చిన మాజీ సీఎం కేసీఆర్ మాట తప్పారని విమర్శించారు. ప్రజలు ఇక మాయమాటలు నమ్మే పరిస్థితిలో లేరని, ఓరుగల్లు ప్రజలు చైతన్యవంతులని, డ్రామాలతో మోసగించలేరని కేటీఆర్‌పై ఎమ్మెల్యే నాగరాజు తీవ్ర విమర్శలు గుప్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు, లబ్ధిదారులకు తదితరులు పాల్గొన్నారు.....

## రైతుల ఖాతాల్లో నేరుగా గన్నీ సంచుల చెల్లింపులు,

### గన్నీ సంచుల కొరతను అధిగమిస్తూ కొనుగోలు ప్రక్రియ కొనసాగింపు,
### 68 వేల టన్నుల మొక్కజొన్న కొనుగోలు పూర్తి,
### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,నాగర్‌కర్నూల్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే02 జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించిన మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ వేగంగా కొనసాగుతున్నప్పటికీ, గన్నీ సంచుల కొరత ప్రధాన సమస్యగా ఉన్న నేపథ్యంలో కూడా జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.గన్ని సంచుల కొరతను అధిగమించేందుకు కోసం రైతుల సహకారం అవసరమని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం స్వీకరణను నిరంతరాయంగా కొనసాగించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలో మొత్తం 15 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబడగా, ఇప్పటివరకు సుమారు 68,000 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న విజయవంతంగా కొనుగోలు చేయబడింది. ఈ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే సుమారు 18 లక్షల గన్నీ సంచులు సరఫరా చేసి వినియోగించారు.అయితే మిగిలిన ధాన్యం కొనుగోలు పూర్తి చేయడానికి ఇంకా పెద్ద మొత్తంలో గన్నీ సంచులుఅవసరమవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. సుమారు 30 లక్షల గన్నీ సంచులు అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో సరఫరా తగ్గడం, లభ్యతలో అంతరాయం ఏర్పడడం వల్ల గన్నీ సంచుల కొరత ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం తలెత్తకుండా ఉండేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యామ్నాయ చర్యలను ప్రకటించింది. అన్ని సహకార సంఘాలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మరియు రైతులకు సూచిస్తూ, రైతులు తమ వద్ద ఉన్న గన్నీ సంచులను స్వయంగా సమకూర్చుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.రైతులు తీసుకువచ్చే గన్నీ సంచులను నాణ్యత ప్రమాణాల మేరకు పరిశీలించి స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంగీకరించిన ప్రతి గన్నీ సంచికి ప్రభుత్వం నిర్ణయించిన గన్ని సంచి రేటు ప్రకారం చెల్లింపులు చేయడం జరుగుతుందని, కలెక్టర్ స్పష్టం చేశారు.గన్ని సంచుల వినియోగించిన ఈ మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నట్లు కూడా వెల్లడించారు.అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచుల వినియోగం, నిల్వలపై పారదర్శకత కోసం ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో గన్నీ సంచుల ధరలను స్పష్టంగా ప్రదర్శించడంతో పాటు, రికార్డులను జిల్లా స్థాయిలో నిరంతరం తనిఖీ చేయనున్నట్లు తెలిపారు.మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్,

### లబ్ధిదారుల ఎంపిక వెంటనే పూర్తి చేయాలి,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,

నాగర్‌కర్నూల్, జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే 01జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్సు డిపో వెనుక నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పట్టణంలోని పేదలకు గృహ వసతి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం కింద నిర్మాణంలో ఉన్న యూనిట్ల పనుల స్థితిగతులను విభాగాల వారీగా కలెక్టర్ పరిశీలించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ కు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిపై హౌసింగ్ పిడి తో కలెక్టర్ ఆరా తీశారు. ఇంకా పూర్తికాని పనులపై అధికారులను ప్రశ్నిస్తూ, ఆలస్యం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఆర్టీసీ డిపో వద్ద నిర్మితమైన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు ఇళ్లు సమయానికి అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.డబల్



బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ కాంట్రాక్టర్ ఇటీవలే మరణించిన కారణంగా ముఖ్యంగా విద్యుత్, తాగునీరు, రహదారులు వంటి మౌలిక వసతుల ఏర్పాటు పనులను ఎలా పూర్తి చేయాలి అనే అంశంపై అధికారులకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలనికలెక్టర్ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని హెచ్చరించారు. నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆరు బ్లాకుల్లో నిర్మించిన 192 ఇండ్లును అన్ని అర్హతలు గల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను సజావుగా నిర్వహించేలా కలెక్టర్ అధికారులను ఆదేశించారు జిల్లా కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ సంగప్ప, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## రైతు వారోత్సవాలు సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర ): మే 02 కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో వ్యవసాయ, హార్టికల్చర్, తాగునీటి పారుదల శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ రైతు వారోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మే 4 నుంచి 9 వరకు వ్యవసాయ ప్రత్యేక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలి,మే 4వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రైతు వారోత్సవాలను జిల్లావ్యాప్తంగాసమర్థవంతంగానిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, ప్రభుత్వపథకాలపైఅవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రైతు వారోత్సవాలు కేవలం కార్యక్రమాలుగా కాకుండా రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగించేలా ఉండాలని, రైతు వేదికల్లో సహజవ్యవసాయం, నానో యూరియావినియోగం, మట్టి పరీక్షలు, వివిధ పంటల సాగుపైఅవగాహనకార్యక్రమాలునిర్వహించాల నిఅధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖలైన ఉద్యానవన, పశుసంవర్థక, నీటి వనరుల శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ పథకాల వివరాలు



సమగ్రంగా అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో రైతుల భాగస్వామ్యాన్ని పెంచేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మండలంలో రైతు సదస్సులు, ప్రదర్శనలు, శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కార్యక్రమాల అమలును పర్యవేక్షించాలని, రైతు వారోత్సవాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, సాంకేతిక సహాయం గురించి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ‘సర్‘ ను విజయవంతం చేయాలి : సంచిత్ గంగ్వార్,

### మల్కాజిగిరి జోనల్ కమిషనర్

మల్కాజిగిరి, మే 2,(విజన్ ఆంధ్ర):స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ను విజయవంతంగా ముందుకు తీసుకుని వెళ్ళాలనిమల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ కోరారు. శనివారం ఆయన,మల్కాజిగిరి జోనల్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధు లు హాజరయ్యారు.ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ ఓటరు జాబితా సవరణకు సంబంధించిన ప్రీ–స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ప్రీ –సర్), స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలపై సమగ్రంగా వివరించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శ కత, ఖచ్చితత్వం, సమగ్రత ను పాటించాలని ఆయన సూచించారు.అలాగే, ప్రీ–స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ప్రీ –సర్), స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలలో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బీ ఎల్ ఓలు) ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరించడం, సేకరించడం, నవీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని అధికారు లకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. మల్కాజిగిరి జోన్ పరిధిలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల సహకారం అవసరమని సమావేశం ముగింపు సందర్భంగా జోనల్ కమిషనర్ అన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధు లు తమ అభిప్రాయాలు, సూచనలను వెల్లడించారు. వాటిని పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చారు.

## గుండెపోటుతో హోంగార్డ్ సురేష్ మృతి

### భౌతిక కాయానికి ఎస్పీ రోహిత్ రాజు నివాళులు



కొత్తగూడెం బ్యూరో, మే 03(విజన్ ఆంధ్ర)కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డ్ సురేష్ శనివారం ఉదయం ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందారు. అస్వస్థతకు గురైన వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ప్రాథమిక చికిత్స అందిస్తుండగానే మరణించినట్లు ధృవీకరించారు.తదుపరి ఆయన భౌతిక కాయాన్ని కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమృత ఆసుపత్రిలో ఉంచగా, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అక్కడికి చేరుకుని నివాళులర్పించారు. ఎల్లప్పుడూ చురుకుగా విధులు నిర్వర్తించే సురేష్ ఆకస్మిక మృతి పట్ల ఎస్పీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్పీ, అంత్యక్రియల ఏర్పాట్లు సముచితంగా జరిగేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు కృషి చేయాలి

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాట పట్టాలి

### పోటు రంగారావు




ఖమ్మం, మే 2( జన్ ఆంధ్ర) కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధంగా అవలంబిస్తుందని ఆ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున అశేష ప్రజానీకం పోరుబాట పట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు శనివారం నాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన శాఖా కార్యదర్శుల సమావేశంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ దేశంలో ధరలు ఆకాశానికి ఎగబాకి సామాన్లు నడ్డి విరుస్తున్నాయని, రైతాంగం పండించిన పంటలు కొనే దిక్కు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర వాణిజ్య వినియోగ గ్యాస్ ధరలను భారీగా పెంచడాన్ని ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే గ్యాస్ తరులు పెంచడం అన్యాయమని ఆయన అన్నారు. ఇప్పటికే గ్యాస్ ఖర్చులు పెరగటంతో హోటల్ యజమానులు మరింత ఒత్తిడిలో ఉన్నారని తాజాగా ఈ ధరల పెంపుతో వారి భారాన్ని వినియోగదారిపై మోపుతారని ఫలితంగా హోటల్ ధరలు పెరుగుతాయి ఇలాంటి ప్రజా వ్యతిరేక చర్యలపై దేశవ్యాప్తంగా. ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాబోయే జూన్ రెండు నాటికి తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భూదాన భూమిలో ఇల్లు కోల్పోయిన బాధితులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. దేశంలో పెరుగుతున్న పాసిస్ట్ ప్రమాదాన్ని పార్టీ శాఖలు ప్రజల వద్దకు తీసుకెళ్లి తీసుకెళ్లాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుర్రం మచ్చయ్య ఆవుల వెంకటేశ్వర్లు జి.రామయ్య సివై పుల్లయ్య ఆవుల అశోక్ బందెల వెంకయ్య శివలింగం ఏ వెంకటరెడ్డి ఝాన్సీ శిరోమణి శోభ గంటా శ్రీను లాల్మియా ఎం నాగేశ్వరరావు కే నాగేశ్వరరావు . కే శ్రీను లక్ష్మణ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## కేఎల్ హెచ్ క్యాంపస్ ను సందర్శించిన పరిశ్రమ ప్రముఖులు

హైదరాబాద్, మే 02 (విజన్ ఆంధ్ర) : కేఎల్ హెచ్ క్యాంపస్‌లోని కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో పరిశ్రమ ప్రముఖులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్న ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేఎల్ హెచ్ బాచుపల్లి ప్రిన్సిపాల్ డా.ఎల్.కోటేశ్వరరావు తోకలసి ఆయన మాట్లాడుతూ ప్లేస్‌మెంట్లకే పరిమితం కాకుండా విద్యార్థుల ప్రయాణం, కెరీర్ సిద్ధత, పరిశ్రమ అనుసంధానం వంటి అంశాలను ఈ కార్యక్రమం ప్రధానంగా ప్రతిబింబించిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్‌టీఎం డైరెక్టర్ అపర్ణ వేదం, ఎల్‌టీఎం టాలెంట్ అక్విజిషన్ మేనేజర్(యూనివర్సిటీ రిలేషన్స్, ఎర్లీ కెరీర్స్) కిరణ్ మచర్ల, సీ–విజన్ సంస్థ సీనియర్ క్లయింట్ అకౌంటెంట్ మేనేజర్, యుఎస్ డెలివరీ హెడ్ రేఖా సింగ్ గౌరవ అతిథులుగా విచ్చేశారని తెలిపారు. ఆధాతా కంప్యూటింగ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఎండీ రవి రావెల్ల, పి.శ్రీనివాస రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

**రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోంది**

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**పరకాల మహాదేవ ఫంక్షన్ హాలులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పరకాల నియోజకవర్గ స్థాయి సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి లతో కలిసి పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**




హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 2 ( విజన్ ఆంధ్ర )రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి అందే విధంగా అధికారులు కృషి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా పరకాల పరిధిలోని మహాదేవ ఫంక్షన్ హాలులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పరకాల నియోజకవర్గస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, పలువురు జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు గురించిన వివరాలను వివరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, తదితరులు పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్న తీరును మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు వివరించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో విద్యార్థులకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్ ను తీసుకువస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు, సంక్షేమ పథకాలను అందిస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని, తద్వారా నిరుపేదల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు కళ్లారా చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూనే విద్యా వైద్యానికి అత్యంత ప్రాముఖ్యతను ఇస్తుందన్నారు. సిఎస్ఆర్ ఫండ్స్ తో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఏవైనా సాంకేతికంగా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు తెలియజేయాలని అధికారులకు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు నైపుణ్య శిక్షణతో పాటు స్వయం ఉపాధి సాధించే విధంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళలతో ఏర్పాటు చేస్తున్న డెయిరీ కోసం ఎమ్మెల్యే పట్టుదలతో పని చేస్తున్నారని ఎంపీ కడియం కావ్య అన్నారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేసేందుకు నియోజకవర్గస్థాయి సమావేశాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ప్రజల భాగస్వామ్యతోనే పరిపాలన విజయవంతమవుతుందన్నారు. విద్య, వైద్య, రైతులు మహిళలు, ప్రజా సంక్షేమం కోసం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందన్నారు. మానవ వనరులు పుష్కలంగా ఉన్న మనదేశ ప్రజలు విదేశాల్లోనూ రాణిస్తున్నారని అన్నారు. ప్రతిభ కలిగి దేశాన్ని ముందు తీసుకుపోతున్నారని అన్నారు. మానవ వనరులను రక్షించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. మహిళా సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుంటున్నాయని అన్నారు. అన్ని వర్గాలు, రంగాలు ఆర్థికాభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి కుటుంబం స్వయం ఉ పాధితో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబము ఏదో ఒకటి ఆశించే స్థాయి నుండి అభివృద్ధి చెందే స్థాయికి ఎదగాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ప్రతి రైతును ఆర్థికంగా బలోపేతం చేయాలని రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సన్న వడ్లకు ప్రభుత్వం బోనస్ అందిస్తుందన్నారు. రైతుల కుటుంబాల్లో రాష్ట్రప్రభుత్వం వెలుగులను నింపుతుందని అన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను గురించి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులకు సూచించారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు సన్నబియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. దేశంలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంటు ఇచ్చి ఆదుకున్నారని, నేడు ఇందిరమ్మ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్లీ ఉచిత కరెంటును ఇస్తుందన్నారు. హాస్టల్స్ లో ఉన్న విద్యార్థులకు డైట్ చార్జీలను 40 శాతానికి పెంచి ప్రభుత్వం ఇస్తుందన్నారు. హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తుందన్నారు. కాస్మోటిక్ చార్జీలను 200% పెంచిందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని చెప్పారు. పరకాల నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, వంద శాతం నిర్మాణాలు జరగాలని తెలియజేశారు. నిరుపేదలకు సొంతింటి నెరవేర్చాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పదో తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధిస్తున్నారని అన్నారు. సామాన్య కుటుంబాలు విద్య వైద్యానికే ఎక్కువగా ఖర్చు చేస్తున్నారని, దీంతో ఆ కుటుంబాల్లో ఆర్థిక భారం కలుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాపరంగా అన్ని సౌకర్యాలు ఉన్నాయని, కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు పంపి ఆర్థికంగా ఇబ్బందులు పడొద్దని సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ త్వరలో అందుబాటులో రానుందని తెలిపారు. ప్రైవేటు, హైదరాబాద్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన ఇబ్బందులు తప్పుతాయని అన్నారు. విద్య, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతని ఇస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరకాలలో వంద పడకల ఆసుపత్రిని పూర్తిచేసుకుని త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోబోతున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాలల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారని అన్నారు. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో యంగ్ ఇండియా పాఠశాలలు ఉండబోతున్నాయని అన్నారు. నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ను 45 కోట్లతో పరకాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు, పురుషులు, నిరుద్యోగ యువత విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా శిక్షణ కార్యక్రమాలను ముమ్ముందు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి డెయిరీ ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే మహిళలతో కలిసి డెయిరీ ప్రారంభించుకోబోతున్నట్లు చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూలి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమాలలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే నియోజకవర్గస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి ఇళ్ల పురోగతి, గ్రౌండింగ్ లో పురోగతి కొంత తక్కువగా ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తప్పనిసరిగా ఇండ్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. పీఎం కుసుమ్ పథకం కింద నియోజకవర్గంలోని ఆత్మకూర్ ఎంపికైందని, మోడల్ విలేజ్ కింద ఎంపికైన ఆత్మకూరులో ప్రతి ఇంటికి సోలార్ ద్వారా విద్యుత్ అందుతుందన్నారు. నియోజకవర్గంలో పదివేల రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. జిల్లాలో జనగణన ప్రారంభమైందని, స్వీయ గణనను చేసుకోవాలని ప్రజలకు సూచించారు. స్వీయ గణనలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి డెయిరీ ఏర్పాటు కు, మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అధికారులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన పోస్టర్లను ఎంపీ ఎమ్మెల్యే కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ ఛైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సునంద సుధాకర్ రెడ్డి, గూడెప్పాడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, జడ్పీ సీఈవో శేషాద్రి, డీఆర్డీవో మేన శ్రీను, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, పరకాల ఏసీపీ సతీష్ బాబు, డీపీవో లక్ష్మీ రమాకాంత్, డీడబ్ల్యుఓ విశ్వజ, గృహ నిర్మాణ శాఖ రవీందర్, పరకాల నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీపీఎల్ కుటుంబానికే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గృహం మంజూరు

**హౌసింగ్ పీడీ శ్రీనివాస్**

**సమగ్ర విచారణలో ఆరోపణలు నిరాధారం**

**అసత్య ప్రచారాలను నమ్మవద్దు**

**పాలేరులో మంజూరైన ఇందిరమ్మ ఇంటిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ**




ఖమ్మం, మే 02 ( విజన్ ఆంధ్ర )బీపీఎల్ కుటుంబానికే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గృహం మంజూరు చేసినట్లు, అసత్య ప్రచారాలను నమ్మవద్దనీ హౌసింగ్ పీడీ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పాలేరు గ్రామ పంచాయతీ పరిధిలో ఏప్రిల్ 29న నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారు నీలమ్మ మాట్లాడిన అంశంపై వివిధ మాధ్యమాలలో వస్తున్న ప్రచారాలపై లబ్ధిదారుని అర్హతపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు సమగ్ర విచారణ నిర్వహించారనీ, ఈ మేరకు కూసుమంచి మండల అభివృద్ధి అధికారి టి. జశ్వంత్ కుమార్ పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ ఏఈలతో కలిసి సంబంధిత లబ్ధిదారు పిల్లి నీలమ్మ ఇంటిని ప్రత్యక్షంగా సందర్శించి అర్హతలను పరిశీలించి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించినట్లు తెలిపారు.విచారణలో లబ్ధిదారు కుటుంబం బీపీఎల్ వర్గానికి చెందినదిగా నిర్ధారించబడింది అని, వారి కుటుంబానికి ప్రస్తుతం ఎటువంటి భూమి యాజమాన్యం లేదని తేలిందన్నారు. ఫీల్డ్ విజిట్ సమయంలో గమనించిన నివాస గృహం గతంలో పాడు బడిన స్థితిలో ఉన్నట్లు గుర్తించారు.ఇందిరమ్మ కమిటీతో పాటు సంబంధిత అధికారుల సిఫార్సుల మేరకు గృహం మంజూరు చేపట్టినట్లు, కుటుంబ నేపథ్యం పరిశీలించగా, పిల్లి మల్లయ్య వృత్తిరీత్యా మత్స్యకారుడు కాగా, నీలమ్మ దినసరి కూలి కార్మికురాలిగా జీవనం సాగిస్తున్నారని తెలిసింది.గతంలో జీవనోపాధి అవసరాల కోసం కొంత భూమిని విక్రయించినట్లు, అలాగే ఒక సంతానాన్ని విదేశాలకు పంపేందుకు కొంత మొత్తం రుణం తీసుకున్నట్లు విచారణలో వెల్లడైందనీ, కుటుంబంలోని కుమార్తె ఇంజినీరింగ్ (జుజుజు) పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగంలో లేరనీ తెలిపారు.పై అంశాలన్నింటిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం, గృహ మంజూరు పూర్తిగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే జరిగిందని, అర్హత లేని వారికి ఇళ్లు మంజూరు చేశారనే ఆరోపణలు అసత్యమని హౌసింగ్ పీడీ స్పష్టం చేశారు.ఇంకా, కుటుంబంలోని కుమారుడు ఉన్నత విద్య కోసం లండన్‌కు వెళ్లిన సందర్భంలో, మొత్తం 16,560 పౌండ్ల ట్యూషన్ ఫీజులో 16,000 పౌండ్లు యూనివర్సిటీ ఆఫ్ సాల్ఫోర్డ్ మాంచెస్టర్ నుండి గ్లోబల్ గోల్డ్ ఎక్సెన్స్ స్కాలర్‌షిప్ రూపంలో లభించినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఇది విద్యార్థి ప్రతిభను ప్రతిబింబించే అంశమని హౌసింగ్ పీడీ పేర్కొన్నారు.విచారణ సందర్భంగా లిశ్రీమతి పిల్లి నీలమ్మ మాట్లాడుతూలి తాను మొదటిసారి వేదికపై మాట్లాడడంతో పొరపాటు పడ్డానని తెలిపారు. తమ కుమారుడు లిఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన తర్వాతే లండన్‌కు వెళ్లారని, కుమారుడిని విదేశాలకు పంపేందుకు రుణం, తమ అత్త మామలకు సంబంధించిన సుమారు 1.25 గుంటల భూమిని అమ్మి బంధువులు డబ్బులు సమకూర్చారని వివరించారు.తమ కుమార్తె ఇంజినీరింగ్ (జుజుజు) పూర్తి చేసి ప్రైవేట్ రంగంలో పని చేస్తోందని, ప్రభుత్వ ఉద్యోగంలో లేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం ఎన్నో కష్టాలు అనుభవించిందని, కొన్నిసార్లు ఆహారం కూడా లేక ఇబ్బందులు పడ్డామని, భర్త మత్స్యకారుడిగా పనిచేస్తుండగా తాను కూలి పనులు చేసి పిల్లలను చదివించామని, ఎవరినీ మోసం చేయలేదని, దయచేసి తమపై తప్పుడు ప్రచారం చేయవద్దని ఆమె కోరారు.ఈ విషయంపై అసత్య ప్రచారాలను నమ్మవద్దని హౌసింగ్ పీడీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం అసమర్ధత వలనే వాణిజ్య గ్యాస్ ధరలు పెరుగుదల జె వి చలపతిరావు

ఖమ్మం, మే 2 ( విజన్ ఆంధ్ర) సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జె వి చలపతిరావు పాల్గొని మాట్లాడారు. సామ్రాజ్యవాదుల మధ్య పోటీలో భాగంగా అమెరికా, ఇజ్రాయిల్ కుట్రపూరితంగా ఇరాన్ పై యుద్ధాన్ని కొనసాగిస్తున్నది. చమురు స్థావరాలను ఆక్రమించేందుకే పశ్చిమ ఆసియా దేశాలపై దాడులు చేస్తున్నారు. యుద్ధాలు సంక్షోభాలను సృష్టిస్తున్నాయి. ఇరాన్ పై జరుగుతున్న యుద్ధం కారణంగా అనేక దేశాల్లో గ్యాస్, చమురు ధరలు పెరుగుతున్నాయి. యుద్ధం ప్రభావం భారతదేశంపై పడుతున్నది. భారతదేశంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం అసమర్ధ, దళారీ విధానాల వలన మనదేశంలో వాణిజ్య గ్యాస్ ధరలు 993 రూపాయలు పెంచారు. అంతే కాకుండా పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరిగే ప్రమాదం పొంచి ఉన్నది. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ధరలు ప్రజలు ఊహించిన విధంగానే పెంచుతున్నారు. గ్యాస్ ధరలు, చమరు ధరలు పెరగటం మూలంగా అన్ని రకాల వస్తువులు, నిత్యవసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతున్నారు. మనదేశంలో సంక్షోభం వచ్చే ప్రమాదం పొంచి ఉన్నది. యుద్ధాలకు వ్యతిరేకంగా మాట్లాడాల్సిన ప్రభుత్వం అమెరికాకు తొత్తుగా మారి సామ్రాజ్యోన్మాది, యుద్ధోన్మాది ట్రంప్ కు గులాంగిరిగా, దళారీగా ప్రధాని మోడీ మారిపోయినడు. దేశంలో జరుగుతున్న పరిస్థితులు, పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. యుద్ధాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్, ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, జిల్లా నాయకులు కోలా లక్ష్మీనారాయణ, షేక్ ఖాసిం, ఎం గిరి, వై ప్రకాష్, శీలం సుదర్శన్, గొర్రెపాటి రమేష్, పి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.




## అధికారులు కొంచం వీటి సంగతి చుడండి

**ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా 7 వ వార్డు పరిస్థితి**

**అభివృద్ధి లో వెనుకబడిన 7 వార్డులి**

**పేరుకే పెద్ద వార్డు కానీ అభివృద్ధి లో శూన్యం**




రంగారెడ్డి బ్యూరో, మే02(విజన్ ఆంధ్ర):తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లో వచ్చిన నుండి ప్రతి పట్టణం, ప్రతి గ్రామం అభివృద్ధి పథం లో ముందుకు సాగుతుంది. ఈ క్రమంలో షాద్ నగర్ నియోజకవర్గం కూడా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హయాంలో అభివృద్ధి పథం లో దూసుకుపోతున్న విషయం అందరికి తెలిసిందే. అదే విధంగా షాద్ నగర్ మున్సిపాలిటీ లోని అన్ని కాలనీలో అభివృద్ధి పనులు చక చక సాగుతున్నాయి. కానీ 7 వ వార్డులో మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా అభివృద్ధి లో వెనుకబడిపోయింది. హైటెక్ కాలనీలో ఎక్కడ చుసిన డ్రైనేజీ సమస్య, మురికి నీరు పారుతూ డంపింగ్ యార్డ్ ల మారింది, రోడ్లు సరిగ్గా లేక వచ్చి పోయే వాహనదారులకు ఇబ్బందిగా మారిందని హైటెక్ కాలనీ వాసులు వాపోతున్నారు. పార్కింగ్ స్థలాలు డంపింగ్ యార్డ్ ల మారాయి. ఎక్కడ చూసిన మురికి నీరు పారుతూ చెత్త చెదారం తో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే గారు 10 కోట్లతో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఇప్పటికి ఆ పనులు పూర్తి కాక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇలాగే ఉంటే మురికి నీటి వల్ల దోమలు మరియు ఇతర ప్రమాదకరమైన క్రీములతో ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి వెంటనే పనులు త్వరగా పూర్తి చేయాలనీ కోరుతున్నారు.

## కరుణాకర్ రెడ్డి ని సన్మానించిన ఎమ్ పి జె

ఖమ్మం, మే 02( విజన్ ఆంధ్ర )సమాచార హక్కు చట్టం2005 లీగల్ అడ్వైజర్‌గా నియమితులైన తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది కరుణాకర్ రెడ్డికి మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్, ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేశారు. నిరాడంబరమైన వ్యక్తిత్వంతో, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ సేవలు అందిస్తున్న ఆయన =× రంగంలో విశేష అనుభవం కలిగిన న్యాయవాదిగా గుర్తింపు పొందారని నాయకులు పేర్కొన్నారు. ఆయన నియామకం ప్రజలకు మరింత న్యాయం చేకూర్చే దిశగా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామానికి చెందిన కరుణాకర్ రెడ్డి కి ఈ పదవి దక్కడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో =× రంగంలో విశేష సేవలు అందిస్తున్న ఆయనను ఘనంగా సత్కరించగా, ఈ కార్యక్రమంలో ఆర్ టిఐ కమిషనర్ దేశాల భూపాల్, మాజీ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ వేంకటేశ్వర్లు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ఇదే సందర్భంగా ఖమ్మం జిల్లా మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ అధ్యక్షులు షేక్ ఖాసిం అధ్యక్షతన జరిగిన సమావేశంలో కరుణాకర్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాసర్ అహ్మద్, కోశాధికారి ఎండి హకీమ్, కార్యదర్శులు బి. సతీష్, ఎండి రఫీక్, న్యాయవాదులు, ఆర్టీఐ కార్యకర్తలు మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

## వ్యవసాయ రైతులు అప్రమత్తంగా ఉండాలి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్



ములుగు మే 02;విజన్ ఆంధ్ర ప్రతినిధివిద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు వ్యవసాయ రైతులు,ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్.జి తెలిపారు.99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే 1వ తేదీ నుండి మే 7వ తేదీ వరకు విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, టీజీఎన్పీడీసీఎల్ ఎస్ ఈ బిక్షపతి లతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి మాట్లాడుతూ వ్యవసాయ రైతులు, ప్రజలు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రమాదాల బారీ నుంచి రక్షణ పొందేందుకు తగు జాగ్రత్తలను తూ.చా తప్పకుండా పాటించాలని సూచించారు.వ్యవసాయ రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం,పంపుసెట్లను,విద్యుత్ మోటర్లను,ఇనుప పైపులను, ఫుట్ వాల్ లను ఏమరపాటుగా తాకకూడదని,వాటిలో విద్యుత్ ప్రసారం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని స్వీయ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.వర్షాలు కురిసే సమయంలో విద్యుత్ స్తంభాలను,తెగిపడిన తీగలను,స్టార్టర్ డబ్బాలను ముట్టుకోకూడదని,తెగిపడిన తీగలు చెట్ల కొమ్మలకు తాకి అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఇంటి ఆవరణలో జి ఐ వైర్ ను ఉపయోగించి తడి బట్టలను ఆరవేయడం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు.ముందుగా ఎస్ ఈ బిక్షపతి మాట్లాడుతూ విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద అనధికారికంగా ఫ్యూజులు మార్చడం, కాలిన తీగలను సరి చేయడం అత్యంత ప్రమాదకరమని, వీధి దీపాలను సరి చేసేందుకు ఇతరులు విద్యుత్ స్తం భాలను ఎట్టి పరిస్థితిలో ఎక్కరాదని విద్యుత్ శాఖ సిబ్బంది కి వెంటనే తెలియజేయాలని అన్నారు.ఎవరికైనా కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గర్లోని వ్యక్తులు వారిని రక్షించాలని ఆత్రుతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ఎట్టి పరిస్థితుల్లో ముట్టుకోకూడదని, విద్యుత్ ప్రవహించని వస్తువులతో కరెంట్ షాక్ కు గ్రీన్ వ్యక్తిని వేరు చేయడం సరైన మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, డి ఈ పి నాగేశ్వరరావు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, వైస్ చైర్ పర్సన్ ఆసియా షహీన్, డి.ఎస్.పి రవీందర్, డిపిఆర్ఓ రఫీక్, డి డబ్ల్యు ఓ ప్రేమలత,ఏటూరు నాగారం డి ఈ ఎన్ పురుషోత్తం తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహణ

జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 2 (విజన్ ఆంధ్ర)ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ధర్మపురి నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం శ్రీ లక్ష్మి నరసింహ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశానుసారం జిల్లాలోని ప్రతి గ్రామానికి అధికారులు చేరుకుని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యవేక్షణలో వివిధ శాఖల అధికారులు గ్రామాల వారీగా పర్యటించి ప్రజల సమస్యలను నమోదు చేస్తున్నారని అన్నారు.రేషన్ కార్డులు లేనివారు, రహదారులు లేని గ్రామాలు, స్ట్రీట్ లైట్లు లేకపోవడం, తాగునీటి సమస్యలు, ఇతర మౌలిక వసతుల లోపాలు వంటి అనేక అంశాలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు ప్రారంభించామని అన్నారు.ప్రజల వద్దకే ప్రభుత్వం చేరుకునే విధంగా రూపొందించిన ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, ప్రతి సమస్యను సంబంధిత శాఖ అధికారులు పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలు మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి పంపించాలని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు సమర్పించబడుతాయని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ,ప్రజలకు సంబంధించిన ప్రతి సమస్యను జిల్లా కలెక్టర్ స్వయంగా తెలుసుకుని, వెంటనే ప్రభుత్వానికి పంపించాలి, సమస్యల పరిష్కారంలో ఆలస్యం ఉండకూడదు అని సూచించాలని,2027 లో రానున్న గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తుందని, అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సుమారు 450 కోట్ల అంచనాలతో ధర్మపురిలో పుష్కర ఘాట్లు ఇతర మౌలిక సదుపాయాల కోసం అంచనాలు తయారుచేసి ప్రభుత్వానికి పంపించడం జరిగిందని తెలిపారు. తొలి విడత టైర్ వన్ ద్వారా రూ,,115 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.నియోజకవర్గంలో రూ,,200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో పాటు ధర్మపురికి డిగ్రీ కాలేజీ మంజూరు చేయించామని తెలిపారు.ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, ధర్మపురి నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అడ్మిషన్లు పొందాలని సూచించారు.గడిచిన రెండున్నర ఏళ్ల ప్రజా పాలనలో ధర్మపురి నియోజకవర్గంలోని 474 రైతులకు రైతు బీమా పథకం ద్వారా రూ. 18 కోట్ల 7లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతు భరోసా పథకంలో 1,21,851 మంది రైతులకు రూ 188 కోట్ల 48 లక్షలు అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 21,917 మంది రైతులకు రూ.161



కోట్ల 82 లక్షల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. ధర్మపురి నియోజకవర్గాల్లోని 124 మంది రైతులకు 54 లక్షల 35 వేల విలువైన వ్యవసాయ యంత్రాలను అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 3104 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసి 139 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు.గృహజ్యోతి పథకంలో 49వేల 444 మంది లబ్ధిదారులకు 200 లోపు యూనిట్లకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నట్లు వివరించారు.చేయూత పెన్షన్ పథకం ధర 49 వేల 299 మంది లబ్ధిదారులకు 10 కోట్ల 97 లక్షల రూపాయలను జమ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి పథకంలో 2862 మందికి పదికోట్ల 91 లక్షలు రూపాయలు అందించినట్లు తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో 15,835 మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్నామని వివరించారు.నియోజకవర్గంలోని రైతులు పండించిన దాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.ధర్మపురి నియోజకవర్గంలో మక్కజొన్న రైతులకు మద్దతు ధర చెల్లించడానికి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు నూటికి నూరు శాతం ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత ఊతమిచ్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందుతూ, పారదర్శక పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగవంతంగా పరిష్కరించడం లక్ష్యమని పేర్కొన్నారు.ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, గిరిజన, బీసీ సంక్షేమ రంగాల్లో మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, వాటిని సమయానికి పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెంచాలని అన్నారు.అంతేకాకుండా, మహిళలు, విద్యార్థులు, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ..ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్‌లో సన్నబియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు.ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వచ్చిన సమస్యలను పరిష్కరించామని తెలిపారు.ప్రతి సోమవారం పురోగతికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమీపంలోకి తీసుకువచ్చే ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తోందన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సమావేశాల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సమయపాలనతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా ప్రతి సంబంధిత శాఖాధికారి కట్టుదిట్టంగా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా పింఛన్లు,రేషన్, విద్య, ఆరోగ్యం, తాగునీరు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ స్థాయి సిబ్బంది నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమ సభల్లో ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెంపొందించవచ్చని పేర్కొన్నారు.అనంతరం ఈ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గంలో మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివి 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, డి ఎ ఓ భాస్కర్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ లు, ఎంపిడివో లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం



కోరుట్ల , మే 2 (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని సిఎంఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గస్థాయి సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత మాట్లాడుతూ.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కార్యక్రమాల్లో ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి, నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, పనుల పురోగతిని నిరంతరం సమీక్షించాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించి సమయంలో ప్రజల నుండి వినతులు వస్తే అర్హులైన వారిని గుర్తించి వెంటనే పరిష్కరించాలని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించడంతో పాటు, అర్హత ప్రమాణాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.రెవెన్యూ సంబంధిత సమస్యలను ప్రత్యేక దృష్టితో పరిష్కరించేందుకు మండల స్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు.అలాగే ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, సూచనలను నమోదు చేసి వాటి పరిష్కారానికి గడువులు నిర్ణయించి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.భూ సంబంధిత సమస్యలు, రేషన్ కార్డులు, పింఛన్లు వంటి అంశాలపై వేగవంతమైన పరిష్కారం కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని వివరించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమాల్లో భాగంగా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఏ సమస్య ఉన్నా అధికారులను నేరుగా సంప్రదించాలని వారు సూచించారు.అనంతరం బాలల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వసంత తిరుమల, జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడివోలు, మండల స్థాయి అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డుకు మోక్షం ఎన్నడు

## కంకర తేలి నరకయాతనగా అనంతారం తండా రోడ్డు

## అధికారుల నిర్లక్ష్యంపై స్థానిక ప్రజలు రైతుల ఆగ్రహం...

కారేపల్లి,మే 02 (విజన్ ఆంధ్ర)గోవిందుతండా వయా అనంతారంతండా రహదారి నిర్మాణంపై అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని స్థానిక ప్రజలు,రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే గేట్ కారేపల్లి – గోవిందు తండా వయ అనంతారం రహదారి 2004వ సంవత్సరంలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకంలో భాగంగా రూ.80 లక్షల నిధులతో మెటల్ రోడ్డు నిర్మాణం జరిగింది.ప్రస్తుతం ఆ రోడ్డు కంకర తేలి రైతులు, పాదాచారలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని,20 ఏళ్లు దాటినా కానీ ఇప్పటికీ ఆ రోడ్డుపై బీటీ రోడ్డును మంజూరు చేయలేదని స్థానికులు ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు.వర్షాకాలం అయితే పరిస్థితి దారుణంగా ఉందని,ఆ రోడ్డు గుండా ప్రయాణించాలంటే నరకయాతన పడాల్సి వస్తుందని,అంతేకాక ఈ రహదారి ఇల్లందు డోర్నకల్ ప్రధాన రహదారిని



గేట్ కారేపల్లి మొండి గేటు దగ్గర కలుపుతున్న ప్రధాన రహదారి మార్గమని,చుట్టుపక్కల గ్రామాలకు ఉపయోగకరంగా ఉన్న ఈ రహదారికి బీటీ రోడ్డు మంజూరు చేయకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనమని అన్నారు.ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి బీటీ రోడ్డును మంజూరు చేయాలని అనంతారం,చీమల వారి గూడెం,రేగులగూడెం,రామకృష్ణపురం,గోవిందు తండా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలవాలి

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా..

నిజామాబాద్ మే02:( విజన్ ఆంధ్ర ) ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచి ప్రజాభివృద్ధికి కృషి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని శ్రీరామ గార్డెన్ లో నియోజకవర్గ స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నగరపాలక సంస్థలో అన్ని విభాగాల ఉద్యోగులు సమన్వయంతో పని చేస్తూ రాష్ట్రంలోనే నిజామాబాదును మొదటి స్థానంలో నిలపాలన్నారు. ప్రజలు చెప్పే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అలాగే శాఖ పరంగా ఏదైనా సమస్యలు వస్తే ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా ఉందని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల పనితనం మెరుగుపడాలని, ప్రతి శాఖాధికారి ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. ఆబ్కారీ శాఖ బెల్ట్ షాపులను కట్టడి చేసేందుకు కృషి చేయాలన్నారు. చాలామంది మద్యానికి బానిసలై విలువైన ఇతలను నాశనం చేసుకుంటున్నారు అన్నారు. విద్యాశాఖ పరంగా పేద విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. నగరంలో అనేక అంగన్వాడి కేంద్రాలు అద్దె భవనంలో కొనసాగుతున్నాయని, వాటిని సొంత భవనంలోకి మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమమైన నామమాత్రంగా కాకుండా.. ప్రజలకు



మేలు కలిగేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ ఉమారాణి, నూడా చైర్మన్ కేశ వేణు, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, ఎర్రం సుధీర్, జగదీష్ కులకర్ణి, పసునూరి రాము, శ్రావణ్ కుమార్, జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గడిచిన మూడు వారాల వ్యవధిలో 432 కేసుల నమోదు

## పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి

నిజామాబాద్ మే 02:( విజన్ ఆంధ్ర) పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ పి.ఎస్ లలో గడిచిన 3 వారాలలో డ్రంకన్ డ్రైవ్ లో 432 మంది పట్టు బడగా వారిని నిజామాబాదు , బోధన్ మరియు అర్మూర్ కోర్టులలో వారిని హాజరు పర్చగా ఇందులో 25 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని మిగిలిన వారికీ ₹40,25,000/- జరిమానాలివిధించడం అయినదని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. ఆయన వివరాలు వెల్లడిస్తూ కమిషనరేట్ పరిధిలో చేసిన తనిఖీలలో అధిక మొత్తములో త్రాగి వాహనములు నడిపి పోలీస్ వారికి పట్టుబడటం జరుగుచున్నది అని, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది అని అన్నారు. తేదీ:13-4-2026 నుండి తేదీ: 02-5-2026 వరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 432 కేసుల నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. ప్రజలకు ఆయన కొన్ని గమనికలు తెలిపారు అందులో

1) ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు

2) వాహనాదారులు వాహనానికిసంబంధించినటువంటి పత్రములు సక్రమముగా తమ వద్ద ఉంచుకోగలరు.

3) డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన వారి లైసెన్స్ 6 నెలల పాటు సస్పెండ్ చేయబడును



4) మద్యం త్రాగి వాహనం నడిపి అనుకోని రోడ్ ప్రమాదం జరిగినట్లయితే ఇన్సూరెన్సు లభించదు. 5) మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ వారికి దొరికినట్లైతే మైనర్ మరియు వెహికల్ ఓనర్ పైన ఛార్జ్ షీట్ నమోదు చేయబడును అలాగే జైలు శిక్ష విధించే అవకాశం కలదు.

6) ఒక సారి కంటే ఎక్కువ సార్లు పట్టుబడినట్లయితే జైలు శిక్ష విధించబడును


7) మోటర్ వెహికల్ యాక్ట్ 1989 (చట్టం సవరణ – 2019) అమలులో ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడినట్లయితే 10,000/- జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా జరిమానా తో పాటు జైలు శిక్ష విధించబడును. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండోసారి పట్టుబడినట్లైతే 15,000/- జరిమానా లేదా జైలు శిక్ష లేదా జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తున్నామని ఆయన తెలిపారు.

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో అభివృద్ధి పనులు

ముధోల్:మే 02:విజన్ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి దిశగా పయనించేందుకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల పాలనపై శనివారం బైంసా పట్టణంలోని సురోలోక్ గార్డెన్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల సర్పంచ్ లు, అధికారులు పాల్గొన్నారు. ముధోల్ ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలో 99 రోజు ప్రణాళికల భాగంగా జరిగిన పనుల పైన సర్పంచ్ రావుల లావణ్య -శ్రీనివాస్ ప్రొజెక్టర్ పై సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ కు చేసిన అభివృద్ధి పనులపై వివరించారు. గ్రామంలో తాగునీటి, సిసి రోడ్లు, శానిటేషన్, పారిశుద్ధ్యం, దోమల పిచికారి, గ్రావెల్స్ రోడ్లు, పశువులకు నీటు తొట్టిలు, ఉపాధి హామీ కూలీల సంఖ్య,పెంచేందుకు అవగాహన కార్యక్రమాలతో గ్రామ అభివృద్ధిలో భాగంగా పనులను చేసినట్లు వివరించారు. అష్ట గ్రామాన్ని అభివృద్ధి పథంలో కొనసాగించిన పనులను పర్యవేక్షించాలని కోరారు.దీంతో సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలో అష్ట గ్రామాన్ని సందర్శిస్తాననని సబ్ కలెక్టర్ తెలిపారు.

# గొంతులో ఇరుక్కున్న మాంసం ఎముక తొలగించిన వైద్యులు ఆడెపు నవీన్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 02, (విజన్ ఆంధ్ర )మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రానికి చెందిన రాములు అనే 80 ఏళ్ల వయసు గల వృద్ధుడు శుక్రవారం రాత్రి భోజనం చేస్తుండగా అనుకోకుండా గొంతులో మాంసం ఎముక ఇరుక్కోవడం జరిగింది. దీంతో రాములు అస్వస్థత కు గురి కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే మంచిర్యాల లోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ కు



తరలించారు.వైద్యులు నవీన్ ఆడెపు వైద్య పరీక్షలు నిర్వహించి, ఎండోస్కోపీ ద్వారా గొంతులో ఇరుకున్న మాంసం ఎముకను చాకచక్యంగా బయటికి తీశారు.రాములు ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. శనివారం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేశారు.దీంతో రాములు కుటుంబ సభ్యులు డాక్టర్ నవీన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన డిసిసి బ్యాంక్ భవనాన్ని ప్రారంభించిన ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి




ప్రొద్దుటూరు, మే 02 (విజన్ ఆంధ్ర) ప్రొద్దుటూరు పట్టణంలోని మైదుకూరు రోడ్డు కొత్త ఆటో నగర్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన కడప జిల్లా సెంట్రల్ కో–ఆపరేటివ్ బ్యాంక్ (డీసీసీ బ్యాంక్) భవనాన్ని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఇంతకుముందు మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ ఎదురుగా ఉన్న డీసీసీ బ్యాంక్ శాఖను, ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండే విధంగా కొత్త ఆటో నగర్ ఎదురుగా నూతన భవనానికి మార్చడం జరిగిందనీ తెలిపారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే శ్రీ నంద్యాల వరదరాజుల రెడ్డి మరియు యువ నాయకులు శ్రీ నంద్యాల కొండారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా డీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ బ్యాంక్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం, సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా నూతన భవనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు, మహిళా సంఘాలు మరియు ఖాతాదారులకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బ్యాంక్ సిబ్బంది మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూపతి రెడ్డిని కలిసిన టీపీసీసీ ప్రోటోకాల్ కమిటీ వైస్ చైర్మన్ కిషోర్ రెడ్డి

### పార్టీ బలోపేతమే లక్ష్యం: రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘ చర్చ



కుత్బుల్లాపూర్ మే 2 (విజన్ ఆంధ్ర):తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (ట్రిజజ) ప్రోటోకాల్ కమిటీ వైస్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన బొంగునూరి కిషోర్ రెడ్డి శనివారం మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డికి భూపతి రెడ్డి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీ కేవలం మర్యాదపూర్వకానికే పరిమితం కాకుండా, రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలు పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై లోతైన చర్చకు వేదికైంది. ముఖ్యంగా ఈ క్రింది అంశాలపై నేతలు దృష్టి సారించారు:పార్టీ బలోపేతం: గ్రామ స్థాయి నుంచి పార్టీని ఎలా బలోపేతం చేయాలి, కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని ఎలా నింపాలనే అంశాలపై చర్చించారు. ప్రజా సమస్యలు – పోరాటాలు: ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆలోచనలు పంచుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాల ఎండగట్టడం: ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోషించాల్సిన కీలక పాత్ర గురించి చర్చ సాగింది. ప్రజలకు చేరువయ్యేలా: కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, సంక్షేమ పథకాల ఆశయాలను ప్రతి ఇంటికీ చేరవేసేలా యాక్షన్ ప్లాన్‌ను రూపొందించుకోవాలని నిర్ణయించారు. "పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, సీనియర్ల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను అని"బొంగునూరి కిషోర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి కూడా పాల్గొన్నారు. సీనియర్, యువ నాయకత్వం సమన్వయంతో ముందుకు వెళ్తేనే పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఈ సందర్భంగా నేతలు అభిప్రాయపడ్డారు.

## మే 5న జరిగే ఒక్కరోజు నిరాహార దీక్షను విజయవంతం చెయ్యాలి

### ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ నా శెట్టి సుమన్ కుమార్



నిజామాబాద్ మే02:( విజన్ ఆంధ్ర)రాష్ట్ర ఉద్యోగ,గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక& పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు ఈ నెల 5వ తేదీన నిజామాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో తలపెట్టిన ఒకరోజు నిరాహార దీక్ష విజయవంతం చేయాలని ఉద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా నిరాహార దీక్ష సన్నాహక సమావేశాన్ని శనివారం టీఎన్జీవోస్ జిల్లా కార్యాలయం స్వర్గీయ బి.స్వామినాథం సమావేశ మందిరంలో, టి జి ఈ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న టి జి ఈ భాగస్వామ్య సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. ఈ కింద తెలుపబడిన ప్రధానంగా నాలుగు డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూన్ రెండు లోపు పిఆర్సిని అమలు చేయాలి. పెండింగ్ బిల్లులను ఒకేసారి చెల్లించాలిహెల్త్ కార్డులను వెంటనే అమలు చేయాలి సి పి ఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలి, అలాగే 01.04.2004 కు ముందు నోటిఫికేషన్ వెలువడి ప్రస్తుతం సి పి ఎస్ లో ఉన్న ఉద్యోగులను వెంటనేఓ పి ఎస్ లోనికి తీసుకొని రావాలి ,వీటితో పాటు మిగతా 64 డిమాండ్ల సాధనకు మే 5వ తేదీన చేపట్టబోయే ఒకరోజు నిరాహార దీక్ష ను విజయవంతం చేయుటకు గాను టి జి ఈ జేఏసీ భాగస్వామ్య సంఘాల సభ్యులందరూ పెద్ద ఎత్తున ఉద్యోగులతో తరలి వచ్చి శాంతియుతంగా దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు టిజిఈ జేఏసీ భాగస్వామ్య సంఘాల జె ఎ సి జిల్లా నాయకులూ. మోహన్ రెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్, నేతికుంట శేఖర్, జాకీర్ హుస్సేన్, వనమాల సుధాకర్, శ్రీకాంత్, జమీలుల్లా, రమణాచారి, ఓమాజీ, పోల శ్రీనివాస్, రాజీవ్, గంగాకిషన్, వీరేందర్ సింగ్, అన్వర్ అలీ, వినోద్, జాఫర్ హుస్సేన్, స్వామి, జ్ఞానేశ్వర్, కార్తీక్, శశికాంత్ రెడ్డి, సృజన్ కుమార్, ప్రవీణ్ రాజ్, ధరమ్ సింగ్, శ్రీరాములు, పురుషోత్తం, రవీందర్, సూర్య ప్రకాష్, ఆంజనేయులు, అశ్విన్ కుమార్,సిర్ప రాజు, మహేందర్ ,అనురాధ వినీత, గంగరాజు, మంగమ్మ, వెస్లీ తదితరులు అధిక సంఖ్యలో హాజరై 5వ తేదీన, నిర్వహించబోయే ఒక రోజు నిరాహార దీక్షను విజయవంతం చేయుటకు తమవంతుగా కృషి చేస్తామని తెలిపారు.

## జలధార పనులను నిబద్ధతతో పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి

### రాజంపేట నియోజకవర్గ అధికారులతో జలధార కార్యక్రమం పై సమీక్ష సమావేశం



కడప, మే 02 (విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలధార' కార్యక్రమం పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శనివారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సభా భవనంలో సబ్ కలెక్టర్ భావనతో కలిసి ఆయన రాజంపేట నియోజక వర్గంలోని ఆరు మండలాల ఎంపీడీవోలు, తహశీల్దార్లు , ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశంనిర్వహించారు. జలధార కార్యక్రమంతో పాటు జనగణన, ఎన్ఆర్ఈజీఎస్ (ఉపాధి హామీ) పనుల పురోగతిపై ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జలధార–జలహారతి కార్యక్రమంలో భాగంగా రాజంపేట నియోజక వర్గంలోని ఆరు మండలాలలో గుర్తించిన పనులన్నింటినీ ఉపాధి హామీ పనుల కింద నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. చెరువులలో పూడిక పనులను గుర్తించి, ఆ మట్టిని(సిల్ట్ )రైతులు, గ్రామస్తులు ఉచితంగా తీసుకెళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ అంశంపై అధికారులు గ్రామాల్లో టామ్ టామ్ వేయించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఫీడర్ కెమాల్ లలో మళ్లింపు (డైవర్షన్) లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలనిపేర్కొన్నారు .అదేవిధంగా, ఎంపీడీవోలు ప్రతిరోజూ ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించి ఉపాధి హామీ పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని, పనుల్లో వేగం పెంచేలా గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. జలధార యాప్‌లో ఎటువంటి పెండింగ్ లేకుండా సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. అంతకుముందు, జిల్లా కలెక్టర్ నందలూరు మండలంలోని లేపాకు చెరువు, మర్రిపల్లి ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించి, క్షేత్రస్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి,ఎంపీడీవోలు, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### శిబిరం ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మే 02( విజన్ ఆంధ్ర)విద్యార్థులు చదువుతోపాటు వివిధ కళల్లోను రాణించాలని, బాల భవన్ లో వివిధ అంశాల్లో ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గద్వాల బాలభవన్ లో ఏటా నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అలాగే బాల భవన్ వ్యవస్థాపకులు, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, మాజీ శాసనసభ్యులు పాగ పుల్లారెడ్డి 107వ జయంతి సందర్భంగా మొదట ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో పిల్లలు సెల్ ఫోన్స్, టీవీలు చూస్తూ సమయాన్ని వృధా చేయకుండా బాల భవన్ లో నేర్పించే శాస్త్రీయ, జానపద నృత్యం, చిత్రలేఖనం, సంగీతం, తదితర అంశాలపై తర్ఫీదు పొందితే గొప్ప కళాకారులుగా రాణించేందుకు అవకాశం ఉందన్నారు. ఒకే అంశంలో కాకుండా భిన్న రంగాల్లో శిక్షణ పొంది బహుముఖ ప్రజ్ఞాశాలురు గా పేరుపొందాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తాము నేర్చుకున్న నృత్యం, సంగీతాన్ని వేదికలపై స్టేజ్ ఫియర్ లేకుండా ధైర్యంగా ప్రదర్శించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా త్వరలో విద్యా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో ఒకరోజు బాలభవన్ లో ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాల భవన్ విద్యార్థులతో నేర్చుకునే వివిధ అంశాల గురించి, వారి భవిష్యత్తు లక్ష్యాల గురించి మాట్లాడారు. అంతకుముందు బాల భవన్ పర్యవేక్షకులు విజయలక్ష్మి తమ పూర్వ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చూపిన ప్రతిభ, సాధించిన అవార్డులు, అక్కడ ఇస్తున్న శిక్షణ గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయలక్ష్మి, డాక్టర్ అనంతలక్ష్మి, స్థానిక కౌన్సిలర్ మంజుల రాణి, విద్యాశాఖ అధికారులు శ్రీనివాసులు, మైఖేల్, శిక్షకులు పోలోజు సత్యం, శంకర్, తదితరులు పాల్గొన్నారు. .


## "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో నిర్మల్ పట్టణంలో ఘనంగా నియోజకవర్గ స్థాయి సమావేశం



నిర్మల్ జిల్లా, మే 02,(విజన్ ఆంధ్రా); పట్టణంలోని దివ్య గార్డెన్స్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల కొరకు ఎన్నో పథకాలు అమలుపరుస్తుందని అన్నారు. విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు తదితర అన్ని అంశాల్లో పేదల ఉన్నతికి పాటుపడుతుందని చెప్పారు. త్వరలోనే మరిన్ని కొత్త పథకాలు ప్రారంభిస్తుందన్నారు. 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే వారం నుంచి రైతు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొంటూ విజయవంతం చేస్తున్నారని అన్నారు. ముమ్ముందు ఇదే ఉత్సాహంతో అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారు. మహిళా సంఘాలకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరు పాల్గొన్నారు.

## నకిలీ ధ్రువ పత్రాల తయారీ గుట్టురట్టు

### అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : ఎం. ఆర్.ఓ ఎన్. జ్యోతి





అయిజ మే 02(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో నకిలీ ధ్రువపత్రాలు తయారు చేసిన లక్ష్మీ నరసింహ ప్రింటింగ్ ప్రెస్ పై రెవిన్యూ అధికారులు దాడి చేసి గుట్టురట్టు చేశారు. శనివారం మండల తహసిల్దార్ ఎన్. జ్యోతి ఆదేశాల మేరకు ఆర్. ఐ రజినీకాంత్ రెడ్డి, జీపీవోలు లక్ష్మీనరసింహ ప్రింటింగ్ ప్రెస్ పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వివిధ శాఖలకు సంబంధించిన గవర్నమెంట్ డాక్టర్స్, సర్పంచులు, హెడ్మాస్టర్లు, మ్యారేజ్ సర్టిఫికెట్స్ ఆధార్ కార్డులు, ఎస్ఎస్సి మెమోలు, తదితర నకిలీ ధ్రువ పత్రాలకు సంబంధించిన ముద్రలు రాయలసీమలోని వివిధ జిల్లాలకు సంబంధించిన ముద్రలు, గట్టు మండలం కు ముద్రలు పెద్ద ఎత్తున సుమారు 18 దొరికాయి. అలాగే కంప్యూటర్ ని ఓపెన్ చేయగా సుమారు 150 పైగా వివిధ పత్రాలు నకిలీవి తయారు చేసినట్టు గుర్తించారు. అనంతరం సిపిఓ కంప్యూటర్ తదితర వాటిని స్వాధీనం చేసుకొని దర్యాప్తు నిమిత్తం పోలీస్ డిపార్ట్మెంట్కు అప్పచెప్పినట్లు తెలిపారు. ఈ విషయమై తాసిల్దార్ మాట్లాడుతూ మాకు వచ్చిన నమ్మదగిన సమాచారం, కంప్లైంట్ మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ దాడుల్లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ తో పాటు జిపిఓ లు జ్యోతి, రహమతుల్లా, బాలు ఉన్నారు.

## అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

### నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మే 02( విజన్ ఆంధ్ర)మే 3వ తేదీ జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. పరీక్ష నిర్వహణకు నలుగురు చీఫ్ సూపరింటెండెంట్లు, నలుగురు అబ్జర్వర్లు, 80 మంది ఇన్విజిలేటర్ల ను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఇద్దరు ఎస్ఐలు, కానిస్టేబుళ్ల ను విధుల్లో నియమించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారన్నారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. హాల్ టికెట్‌తో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక పోస్టుకార్డ్ సైజ్ ఫోటో తీసుకురావాలని సూచించారు. ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ వంటి ప్రభుత్వం గుర్తించిన ఏదైనా ఒరిజినల్ గుర్తింపు కార్డులు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. దివ్యాంగ అభ్యర్థులు వైకల్యాన్ని ధ్రువీకరించే సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రానికి ఎలక్ట్రానిక్ ఉపకారణాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ లు ఆభరణాలు వంటివి అనుమతించబడవని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

## నరేంద్ర మోదీ జనాగ్రహ సభను విజయవంతం చేయండి

### ఎంపీ డీకే అరుణమ్మ




గద్వాల మే 01(విజన్ ఆంధ్ర)ఈ నెల 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న బీజేపీ జనాగ్రహ సభను జయప్రదం చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణమ్మ అన్నారు. శనివారం గద్వాలలో పట్టణంలోని డికె. బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ డికె. అరుణమ్మ మాట్లాడుతూమూడవ సారి ప్రధాని బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి సారి తెలంగాణకి వస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అధికారం కోసం అబద్ధపు హామీలిచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకే జనాగ్రహ సభ నిర్వహిస్తున్నామని, ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ జెండా ఎగురవేస్తుందని , దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కేరళలోనూ పార్టీ బలపడుతోందని, అస్సాం, పుదుచ్చేరిలో సానుకూల వాతావరణం ఉందని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి కేంద్ర ప్రభుత్వా నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పీఎం శ్రీ కింద సైన్స్ ల్యాబ్ లు, లైబ్రరీ భవనాలు, డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కొన్ని రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ మళ్లీ మళ్లీ అధికారంలోకి రావడానికి ముఖ్య కారణం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్న సుపరిపాలన అని సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. బిఆర్ ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలను నమ్మి మోసపోయిన ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు. తెలంగాణలో 7,823 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయబోతున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు , జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థులు బలిగేరా శివా రెడ్డి ,రాజగోపాల్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దాస్ తదితరులు హాజరయ్యారు.

## శభాష్ లతీఫ్ బాయ్ మాజీ ఎంపీ నామ అభినందనలు

ఖమ్మం, మే 2( విజన్ ఆంధ్ర)గర్భిణీ స్త్రీల టెస్ట్‌ల కోసం అలాగే డెలివరీ సమయాల్లో ఉచితంగా తన ఆటోలో తీసుకెళ్లి హాస్పిటల్‌కు చేర్చుతున్న లతీఫ్‌ను బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు "శభాష్ లతీఫ్ బాయ్" అంటూ అభినందించారు. మారుమూల గ్రామాల్లో బస్సు సౌకర్యం లేని ప్రాంతాల్లో ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని నామ తెలిపారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన సమయంలో కూడా ఖర్చును పట్టించుకోకుండా, తన పంక్చర్ షాప్‌ను నడుపుతూ అవసరమైన వేళల్లో సేవలు అందించడం ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా నామ స్ఫూర్తితోనే ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు లతీఫ్ నామకు తెలిపారు. నామ ట్రస్ట్ ద్వారా వైరా పట్టణం, రూరల్ మండలానికి చెందిన ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందించడం, నామ తండ్రి ముత్తయ్య పేరుతో గ్రామాల్లో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, బోర్లు వేయించడం, ఆరోగ్య సేవలు వంటి సేవ కార్యక్రమాలను లతీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాగే 17వ లోక్‌సభ కాలంలో నామ గారు తన నిధుల ద్వారా వైరాకు అందించిన అంబులెన్స్ అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయోగపడుతోందని, కోవిడ్ సమయంలో కూడా తాను తన ఆటోతో సేవలు అందించానని వైరా మండలం పరిసర గ్రామాలైన స్టేజి పినపాక, సిరిపురం, కే.జి. సిరిపురం, పూసలపాడు, గౌండ్లపాలెం, నారపనేనిపల్లి, విప్పలమడక, లింగనపాలెం, గరికపాడు, దాచాపురం, సన్నాల లక్ష్మీపురం, ముసలిమడుగు, పుణ్యపురం, పాత పినపాక తదితర గ్రామాల నుండి వైరాకు గర్భిణీలను 24 గంటలు ఉచితంగా తన ఆటోలో తీసుకెళు తున్నాని లతీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ, లతీఫ్ లాంటి సేవాభావం కలిగిన వ్యక్తులు పెరగాలని, భవిష్యత్తులో కూడా లతీఫ్ తన సేవలను మరింత విస్తరించి, మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు

## రెవెన్యూ డివిజన్ స్థాయి ఆర్డిఓ నేతృత్వంలో ప్రతి సోమవారం ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



గద్వాల మే 02(విజన్ ఆంధ్ర)ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రతి సోమవారము నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక శనివారం ప్రకటనలో తెలియజేశారు.ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రజల ఫిర్యాదుల పరిష్కారం కోసం ఆర్డీఓ స్థాయిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అత్యంత ప్రాధాన్యంతో అమలు చేస్తోందని తెలిపారు. వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా ప్రతి సోమవారం సమయపాలన పాటిస్తూ ప్రజావాణికి హాజరై ఫిర్యాదులను స్వీకరించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లా అధికారులు తప్పనిసరిగా కలెక్టర్ ప్రజావాణికి హాజరుకావడంతో పాటు డివిజన్ స్థాయి ప్రజావాణి సమర్థవంతంగా నిర్వహించబడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల సంబంధిత వివరాలను పోర్టల్ లో నమోదు చేసి రసీదు అందించాలని, దరఖాస్తుదారులు ప్రజావాణి పోర్టల్ లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చని అన్నారు.ప్రజల నుండి ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను నెల రోజులలోగా పరిష్కరించాలని, తిరస్కరణకు గురైతే అందుకు గల కారణాలతో దరఖాసుదారుకు సమాచారం అందించాలని అన్నారు. దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు త్రాగునీరు,కుర్చీలు,అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో 04.05.2026 ఉదయం 10.00 గంటల నుంచి ప్రజావాణి కార్యక్రమం ప్రారంభించి,ప్రతి సోమవారం నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా వినియోగించుకుని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## రైతు వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికపై రాష్ట్ర మంత్రుల సమీక్ష



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 02 , (విజన్ ఆంధ్ర) "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రులు అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఇతర ఉన్నతాధికారులతో కలిసి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక, రైతు వారోత్సవాలు, వరి ధాన్యం కొనుగోలు, జనగణన స్వీయ నమోదు, నీట్ పరీక్షల నిర్వహణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షి షా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రణాళిక ప్రకారం అన్ని కార్యక్రమాలు నిర్వహించి రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు.రేపటి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయి సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు వివరించారు. ఉపాధి హామీ పథకం పకడ్బందీగా అమలవుతోందని, కూలీలకు నిరంతరం ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు.జనగణనలో భాగంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ చిత్రు, ఎస్పీ సురేందర్ రావు, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, డిఆర్డిఓ రవీందర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాదు.. ఇది అడుగడుగునా 'ప్రజా వంచన'!

### 99 రోజుల నివేదిక ఓ పచ్చి అబద్ధాల పుట్ట: కాంగ్రెస్ సర్కార్‌పై ఎమ్మెల్యే కేపీ వివేకానంద నిప్పులు

కుత్బుల్లాపూర్, మే 2 (విజన్ ఆంధ్ర):రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్నది 'ప్రజా పాలన' కాదు, ప్రజలను నిలువునా ముంచే 'వంచన పాలన' అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి. వివేకానంద తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ప్రచార ఆర్భాటాల మీద ఉన్న శ్రద్ధ, ప్రజల కనీస అవసరాలు తీర్చడంపై లేదని ఆయన మండిపడ్డారు. శనివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, 99 రోజుల కాంగ్రెస్ పాలన కేవలం మోసపూరిత వాగ్దానాలమయమని విమర్శించారు.

అంకెలు ఉన్నాయి.. కానీ అభివృద్ధి ఎక్కడ?

ప్రభుత్వం ఎంతో గొప్పగా విడుదల చేసిన 99 రోజుల ప్రగతి నివేదికలో పస లేదని, అది కేవలం కాంగ్రెస్ నాయకుల ఆత్మతృప్తి కోసం అల్లుకున్న కట్టుకథ అని వివేకానంద ఎద్దేవా చేశారు. లినిధులు లేని పథకాలు:లి పథకాల ప్రకటనలు తప్ప, వాటి అమలుకు రూపాయి కేటాయించిన దాఖలాలు లేవు అని విమర్శించారు. లిఅయోమయంలో యంత్రాంగం:లి



క్షేత్రస్థాయిలో ఏ పథకం ఎలా అమలు చేయాలో అధికారులకే స్పష్టత లేని దుస్థితి నెలకొంది అన్నారు. లిలినీటి కష్టాల కాలం: సాగు నీరు పారక, తాగు నీరు అందక రైతులు, సామాన్యులు అల్లాడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

పేదవాడి ఇళ్లు.. విదేశీయుల పాలా?

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో జరుగుతున్న భారీ అవకతవకలను ఎమ్మెల్యే ఆధారాలతో సహా ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను పక్కనపెట్టి, తమ సొంత అనుచరులకు, స్థితిమంతులకు ఇళ్లు కట్టబెడుతోందని ఆరోపించారు. "మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందే ఒక లబ్ధిదారురాలు తన కొడుకు లండన్‌లో ఉంటాడని, బిడ్డ ప్రభుత్వ ఉద్యోగి అని గర్వంగా చెబుతుంటే.. ఇదేనా మీరు చూస్తున్న అర్హత?" అని వివేకానంద ప్రశ్నించారు.నిజమైన పేదలు గూడు లేక రోడ్ల మీద పడుతుంటే, ఆర్థికంగా బలంగా ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం ప్రజా ద్రోహమేనని ఆయన దుయ్యబట్టారు.

తిరుగుబాటు తప్పదు!99 రోజుల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, 900 రోజులైనా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు కావడం అసాధ్యమని ఆయన జోస్యం చెప్పారు. అబద్ధపు ప్రచారాలతో ఎంతో కాలం కాలక్షేపం చేయలేరని, త్వరలోనే ప్రజలు ఈ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల అమలు

### ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు

గద్వాల మే 02(విజన్ ఆంధ్ర)ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రత్యేక అధికారి, ఆర్డీవో శ్రీనివాసరావు అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గద్వాల నియోజకవర్గస్థాయి కార్యక్రమాన్ని శనివారం స్థానిక బృందావన్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా వివిధ శాఖలకు సంబంధించి వారోత్సవాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆయా శాఖల పనితీరు మెరుగుపరచడమే కాక అమలు చేస్తున్న వివిధ పథకాలను గురించి పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు తమ కార్యక్రమాలను గురించి వివరించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తమ పాటల ద్వారా వివరించారు. అనంతరం పలువురు చిన్నారులు చేసిన నృత్యాలు



ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించారు. అలాగే ఇందిరా మహిళా శక్తి రుణాలకు సంబంధించిన రూ.4.90 కోట్ల చెక్కును మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ముఖ్య అతిథులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, వైస్ ఛైర్మన్ శంకర్, డీఎస్పీ మొగిలయ్య, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్ , గద్వాల ఇన్చార్జి తహసిల్దార్ మంజుల, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" నియోజకవర్గ స్థాయి సమావేశం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 02, (విజన్ ఆంధ్ర) తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) లో భాగంగా శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక ఎస్టీ యు భవన్ నందు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశానికి, పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హెచ్చరించారు.ప్రజా పాలన దరఖాస్తుల స్థితిగతులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని, పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.నియోజకవర్గ పరిధిలోని తాగునీరు, విద్యుత్,రహదారుల మరమ్మత్తులకు ప్రాధాన్యతనిస్తూ 99 రోజుల ప్రణాళికలో భాగంగా పనులను పూర్తి చేయాలని సూచించారు.సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడానికి యంత్రాంగం నిరంతరం గ్రామ సందర్శనలు చేయాలని ఆదేశించారు.జిల్లా అభివృద్ధిలో అధికారులు ప్రజాప్రతినిధులు ఒకే తాటిపై నడుస్తూ, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు."ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం" అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.గతంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రతి కార్యకర్తనాయకుడు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, టి జి ఎస్ సి పి సి ఆర్ సభ్యురాలు ప్రేమలత అగర్వాల్, అదనపు ఎస్. పి సురేందర్ రావు, సంక్షేమ అధికారి మిల్కా, ఎస్సీ కార్పొరేషన్ ఇ డి మనోహర్ రావు, డిపిఓ రమేష్, అదనపు డి ఎం హెచ్ ఓ డా. సాధన, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగాన్ని వ్యతిరేకించి యువత మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి

### రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 02,(విజన్ ఆంధ్ర )మాదకద్రవ్యాలు, గంజాయి వినియోగాన్ని వ్యతిరేకించి యువత మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల ఎం ఎం గార్డెన్స్ లో జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డ్రగ్ అవగాహన కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, భవిష్యత్తు నష్టాలను తెలుసుకొని సరైన మార్గంలో మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే చట్టపరమైన పరిణామాలు, సామాజిక ప్రభావాలపై విద్యార్థులకు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని, పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు గుర్తించినట్లయితే వారి సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సహాయం అందించడంతో పాటు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను వివరించి, సమాజంలో సన్మార్గాలపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఎక్కడైనా మాదకద్రవ్యాల విక్రయం జరిగినట్లయితే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని, యువత భవిష్యత్తును కాపాడాలని తెలిపారు. అనంతరం డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాలను వివరించే గోడప్రతులను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

### ప్రజలతో మమేకమై అభివృద్ధి సాధించాలి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్. మహేందర్. జి

ములుగు మే 01;విజన్ ఆంధ్ర ప్రతినిధి.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్. మహేందర్. జి తెలిపారు.స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలతో మమేకమై సంపూర్ణ సమగ్ర అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నా 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఆర్డీవో వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి హాజరై రాష్ట్రగేయాలాపనతో



కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సంబంధిత శాఖ అధికారులు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ లో భాగంగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి వివరాలను పి పి టి ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, త్వరలో అమలు చేయబోయే మరిన్ని సంక్షేమ పథకాలకు గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో సమగ్రంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ప్రజాపాలన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జనగణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఏప్రిల్ 26వ తేదీ నుంచి,మే 10వ తేదీ వరకు జరుగుతున్న సెల్ఫ్ ఎన్యునరేషన్ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు రూపొందించిన యాక్షన్ ప్లాన్ తో ముందుకు సాగాలని ప్రజలు అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి కోరారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింత నిప్పుల చంద్రకళ మాట్లాడుతూ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ఏర్పడిన అనంతరం ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని తీసుకురావడం సంతోషకరంగా ఉందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో రెండు కొత్త బోర్ వేల్స్ ను వేయడం జరిగిందని, ఆరు పాత బోర్వెల్స్ ను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేశామని, వేసవికాలం దృష్ట్యా ఐదు చలివేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. 20 వార్డులలోని సమస్యలను స్థానిక కౌన్సిలర్లతో పర్యవేక్షించి పరిశీలించడం జరుగుతుందని వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రవీందర్, మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్ ఆసియా షాహిన్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగుల భద్రత షి టీమ్ లక్ష్యం

### మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 02,(విజన్ ఆంధ్ర )ప్రజా పాలనా-ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని ఢీ మార్ట్ షాపింగ్ మాల్ లో జిల్లా షీ టీమ్ ఎస్సై ఉషారాణి నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రజా పాలనా-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో శనివారం నుంచి ఆరు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా మహిళలు , పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి భాస్కర్ పర్యవేక్షణలో మహిళా భద్రతను పెంపొందించేందుకు, 'షి టీమ్'ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగుల భద్రత షి టీమ్ లక్ష్యం అని ఎస్సై తెలిపారు.మహిళలకు అమలు చేస్తున్న సంబందిత చర్యలు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, ట్రాఫిక్ నియమాలు, టీ -సేఫ్ యాప్ మరియు షీ టీమ్ లపై సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏదైన సహాయం కొరకు హెల్ప్‌లైన్ నంబర్లు డయల్ 100, రామగుండం షి టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700,మంచిర్యాల షి టీమ్ నంబర్ 8712659385మరియు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని మాల్ ఉద్యోగులకు వివరించారు.టీ -సేఫ్ యాప్: మహిళల భద్రత కోసం టీ -సేఫ్ యాప్ ను మొబైల్లో డౌన్లోడ్ చేసుకుని, అత్యవసర పరిస్థితుల్లో దానిని ఉపయోగించే విధానం గురించి ఎస్సై ఉషారాణి వివరించారు. లిసైబర్ నేరాల పై మరియు సోషల్ మీడియా వేధింపులు: సోషల్ మీడియాలో (ఫేస్ బుక్ , ఇన్స్టాగ్రామ్ , వాట్సాప్ ) గుర్తు తెలియని వ్యక్తులతో స్నేహం చేయడం, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు పంచుకోవడం వంటి వాటితో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆన్లైన్ వేధింపులకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షి టీమ్ సిబ్బంది, మహిళా కానిస్టేబుళ్లు వనిత, శ్రీలత మరియు అసిస్టెంట్ స్టోర్ మేనేజర్ శ్రావణ్,డి మార్ట్ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుడు వావిలాల నవీన్ అకాల మృతి పట్ల ఏఐటియుసి నివాళి

### నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలి

### నవీన్ భార్య కృష్ణవేణి ఉద్యోగాన్ని ఎద విధిగా కొనసాగించాలిఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు డిమాండ్.

కోరుట్ల మే 2 (విజన్ ఆంధ్ర)కోరుట్ల మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ కార్మికులుగా కొనసాగుతున్న వావిలాల నవీన్ మృతికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబానికి ప్రభుత్వపరంగా ఇచ్చే మట్టి ఖర్చుల తో పాటు ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని అన్నారు. గత సంవత్సరంలో కూడా కాంట్రాక్ట్ కార్మికులు కృష్ణవేణి కొనసాగుతున్నదని, గత తొమ్మిది నెల క్రితం డెలివరీ అయినందున ఆరోగ్యం బాగాలేక పనిచేయలేక బదిలీ మనిషిని పెట్టడం జరిగిందన్నారు.ఆమెకు యధావిధిగా కొనసాగించాలని కోరారు. ప్రమాదవశాత్తు కరెంటు వైర్లు తగిలి చనిపోవడంతో మృతి చెందిన వావిలాల నవీన్ కు ప్రమాద బీమా ఆర్థిక సాయం ప్రభుత్వపరంగా వెంటనే అందించి ఆదుకోవాలని కోరారు. కార్మికుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ ఉండడం పట్ల ఇట్లాంటి సంఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. డ్యూటీకి వచ్చి హాజరి వెయ్యమని అడిగితే వెళ్ళగొట్టడం సరికాదని,అలాంటి పరిస్థితుల్లో కార్మికుడు మనోవేదనకు గురి అవుతాడని ఆవేదన వ్యక్తం చేశారు. పనిలేని స్థితిలో అయోమయంలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీనికి పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులే వహించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు గంగారాం, రాజం, రమేష్, రవి, నవీన్, తదితరులు పాల్గొని నవీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# శభాష్ లతీఫ్ బాయ్.. మాజీ ఎంపీ నామ అభినందనలు..



ఖమ్మం, మే 2( విజన్ ఆంధ్ర ) : గర్భిణీ స్త్రీల టెస్టల కోసం అలాగే డెలివరీ సమయాల్లో ఉచితంగా తన ఆటోలో తీసుకెళ్లి హాస్పిటల్‌కు చేర్చుతున్న లతీఫ్‌ను బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు "శభాష్ లతీఫ్ బాయ్" అంటూ అభినందించారు. మారుమూల గ్రామాల్లో బస్సు సౌకర్యం లేని ప్రాంతాల్లో ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని నామ తెలిపారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన సమయంలో కూడా ఖర్చును పట్టించుకోకుండా, తన పంక్చర్ షాప్‌ను నడుపుతూ అవసరమైన వేళల్లో సేవలు అందించడం ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా నామ స్ఫూర్తితోనే ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు లతీఫ్ నామకు తెలిపారు. నామ ట్రస్ట్ ద్వారా వైరా పట్టణం, రూరల్ మండలానికి చెందిన ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందించడం, నామ తండ్రి ముత్తయ్య పేరుతో గ్రామాల్లో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, బోర్లు వేయించడం, ఆరోగ్య సేవలు వంటి సేవ కార్యక్రమాలను లతీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాగే 17వ లోక్‌సభ కాలంలో నామ గారు తన నిధుల ద్వారా వైరాకు అందించిన అంబులెన్స్ అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయోగపడుతోందని, కోవిడ్ సమయంలో కూడా తాను తన ఆటోతో సేవలు అందించానని వైరా మండలం పరిసర గ్రామాలైన స్టేజి పినపాక, సిరిపురం, కే.జి. సిరిపురం, పూసలపాడు, గౌండ్లపాలెం, నారపనేనిపల్లి, విప్పలమడక, లింగనపాలెం, గరికపాడు, దాచాపురం, సన్నాల లక్ష్మీపురం, ముసలిమడుగు, పుణ్యపురం, పాత పినపాక తదితర గ్రామాల నుండి వైరాకు గర్భిణీలను 24 గంటలు ఉచితంగా తన ఆటోలో తీసుకెళ్తున్నాని లతీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ, లతీఫ్ లాంటి సేవాభావం కలిగిన వ్యక్తులు పెరగాలని, భవిష్యత్తులో కూడా లతీఫ్ తన సేవలను మరింత విస్తరించి, మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# జిల్లాలో నీట్ పరీక్ష నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధం

**- జిల్లా కలెక్టర్ కె.హరిత**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మే 1, 2026: ఈ నెల 3వ తేదీన జిల్లాలో జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని జనకపూర్ లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల, బాలుర జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు 316 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సెంటర్ లోకి అనుమతించడం జరుగుతుందని, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమతో అడ్మిట్ కార్డు, ఏదైనా ప్రభుత్వ గుర్తింపు గల ఒరిజినల్ ఐడి కార్డ్ (ఆధార్, పాన్, స్టుడెంట్ ఐడీ కార్డ్ మొదలైనవి) వెంట తెచ్చుకోవాలని, ప్రతి అభ్యర్థి అడ్మిట్ కార్డు పై ఒక పోస్ట్ కార్డ్ సైజు ఫోటో అతికించుకొని రావాలని, అదనంగా ఒక పాస్ ఫోటో తెచ్చుకోవాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి చేతి రుమాలు, ఏదైనా మొబైల్ ఫోన్, ఏ రకమైన గడియారం, బెల్టు, ఉంగరం, గొలుసు, చెవిపోగులు మొదలైన ఆభరణాలు, ఎలక్ట్రానిక్ లేదా కమ్యూనికేషన్ పరికరం, పెన్ను, పెన్సిల్, ఎరేజర్, షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్ తీసుకురావద్దని, ఏ అభ్యర్థి వద్దనైనా అటువంటి వస్తువులు ఉన్నట్లు గుర్తిస్తే వారిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని తెలిపారు. పరీక్షా గదిలో మొబైల్ ఫోన్, పైన పేర్కొన్న ఇతర సహాయక సామగ్రి ఏదైనా అభ్యర్థి వద్ద ఉన్నట్లయితే అది తీవ్రమైన ఉల్లంఘనగా పరిగణించబడుతుందని, అభ్యర్థిత్వాన్ని రద్దు చేయడానికి, భవిష్యత్ పరీక్షలకు హాజరు కాకుండా నిషేధించబడుతుందని తెలిపారు. పారదర్శకమైన వాటర్ బాటిల్ కు అనుమతి ఉంటుందని తెలిపారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని, పరీక్ష ప్రారంభం నుండి చివరి వరకు మొత్తం విడియో రికార్డ్ చేయడం జరుగుతుందని, పరిక్షా కేంద్రంలో 22 సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 28 మంది ఇన్విజిలేటర్లు, ఒక పరిశీలకుడు, ఇద్దరు చీఫ్ సూపరింటెండ్స్ ఉంటారని, వీరితో పాటు పరీక్షా విధులలో కేటాయించిన సిబ్బంది మాత్రమే ఉంటారని, ఇతరులకు ఎలాంటి ప్రవేశం లేదని తెలిపారు. పరీక్ష ముగిసే వరకు ఏ అభ్యర్థిని బయటికి పంపడం జరగదని, ప్రతి గదిలో 24 మంది విద్యార్థులు ఉంటారని తెలిపారు. పత్రికా, మీడియా విలేకరులు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు.

# పదోన్నతులు పోలీసుల్లో బాధ్యతను పెంచుతాయి

**- నిజాయితీతో కూడిన సేవలే పోలీసులకు గుర్తింపు**

**-జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**



కామారెడ్డి బ్యూరో మే2 (విజన్ ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించే సిబ్బందికి తగిన గుర్తింపు, గౌరవం తప్పనిసరిగా లభిస్తాయని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు. సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న యన్. రామకృష్ణయ్య గాంధారి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న యస్. రవికుమార్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఇూ×)గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అధికారులు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు సమర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ వారికి ఏఎస్సై హోదా చిహ్నాలను అలంకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థలో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయి. పదోన్నతులు కేవలం హోదా మార్పు మాత్రమే కాదు, అది విధి నిర్వహణలో బాధ్యతను మరింత పెంచుతుంది. పదోన్నతి పొందిన సిబ్బంది తమ జీవనశైలిని మెరుగుపరుచుకుంటూ, ప్రజలకు మరింత చేరువగా ఉండి నిజాయితీతో సేవలు అందించాలి. పదోన్నతి పొందిన అధికారులు తమ విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా, నిజాయితీతో వ్యవహరించడంతో పాటు ప్రజలకు చేరువగా ఉండి సేవలను అందించాలని, శాఖ ప్రతిష్ఠను కాపాడే విధంగా ప్రతి చర్యలో క్రమశిక్షణను పాటిస్తూ ఉన్నత ప్రమాణాలను నెలకొల్పాలని ఆదేశించారు. ప్రజా భద్రత కోసం ఎన్నో ఏళ్లుగా చేసిన కృషికి ఈ పదోన్నతి ఒక గుర్తింపని, దీనిని ప్రేరణగా తీసుకుని భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా క్షేత్రస్థాయిలోబలోపేతం చేయాలి

**- ప్రభుత్వ లక్ష్యాల సాధనలో ప్రతి అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలి**



కామారెడ్డి బ్యూరో మే2 (విజన్‌ఆంధ్ర ) : ప్రజా పాలన ప్రగతికి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం శనివారం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో భాగంగా 57వ రోజు పురోగతిపై సంబంధిత అధికారులు సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కామారెడ్డి, రాజంపేట, బిక్నూర్, దోమకొండ, బీబీపేట, మాచారెడ్డి, రామారెడ్డి మండలాలకు చెందిన అధికారులు, మహిళా సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో గత 57 రోజులుగా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందించిన సేవల వివరాలను సమర్పించారు. శాఖల వారీగా లక్ష్యాల సాధన, పురోగతి, ఇంకా పూర్తి చేయాల్సిన పనులపై చర్చించి రాబోయే రోజుల్లో మరింత చురుకుదనంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 2025-26 సంవత్సరానికి సంబంధించిన వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ కోసం రూ.71,97,307 విలువైన చెక్కును కామారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట, బిక్నూర్, దోమకొండ, బీబీపేట, మాచారెడ్డి, రామారెడ్డి, కామారెడ్డి మండల సమాఖ్య అధ్యక్షులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు ప్రభుత్వ లక్ష్యాల సాధనలో ప్రతి అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు కామారెడ్డి మున్సిపల్ చైర్మన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్, రాజకీయ నాయకులు, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు గ్రామీణ అభివృద్ధి అధికారి , ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు వార్డు సభ్యులు, ఏపీఎంలు, సీసీలు, మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు. ఈ సమీక్ష సమావేశం ద్వారా అభివృద్ధి కార్యక్రమాల అమలుపై స్పష్టమైన దిశానిర్దేశం లభించిందని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా అమలవుతాయని అధికారులు తెలిపారు.

# ముఖ్య మంత్రి పర్యటన పై ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ హరిత**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి( విజన్ ఆంధ్ర) మే:02 జిల్లాలోని కౌటాల మండలం తుమ్మిడి హేట్టి గ్రామం వద్ద ప్రాణహిత నదిపై బ్యారేజ్ ప్రాంతాన్ని రాష్ట ముఖ్యమంత్రి , మంత్రులు, నీటి పారుదల శాఖ ఉన్నత అధికారుల పర్యటన త్వరలో ఉన్నందున పూర్తీ స్థాయి ఏర్పాట్లకు సిద్ధంగా వుండాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్ల పై అధికారు తో నిర్వహించిన సన్నాహక సమావేశం లో ఎస్ పి నితికా పంత్ , అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్ ,యం.డెవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆసిఫాబాద్ ఆర్ డి ఓ లోకేశ్వర్ రావు, తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో ముఖ్య మంత్రి పర్యటన కౌటాల మండలం తుమ్మిడి హెట్టి వద్ద ప్రణహిత నది పై బ్యారేజ్ నిర్మాణ ప్రాంతానికి పర్యటించే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లకు సిద్దంగా వుండాలని కలెక్టర్ అన్నారు. హెలిపాడ్, బాంకేడ్లు, వేదిక, వి ఐ పి, వి వి ఐ పి,గ్యాలరి, అధికారుల పాసులు, మీడియా పాసులు, పారిశుధ్య పనులు త్రాగు నీరు, వి ఐ పి , వి వి ఐ పి లకు త్రాగు నీరు, అల్పాహారం, బోజనాలు, ప్రజలకు త్రాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, వేదిక అలంకరణ, మెడికల్ సిబ్బంది క్యాంపులతో సిద్దంగా వుండాలని విద్యుత్తు సరఫరా ప్రత్యామ్నాయంగా జనరేటర్ అందుబాటులో వుండేలా చర్యలు పర్యటన ఎలాంటి లోపాలు జరుగకుండా ఏర్పాట్లను సిద్దం చేయాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగుల భద్రత షి టీమ్ లక్ష్యం

**- మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 02,(విజన్ ఆంధ్ర ) : ప్రజా పాలనా-ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని డీ మార్ట్ షాపింగ్ మాల్ లో జిల్లా షీ టీమ్ ఎస్సై ఉషారాణి నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రజా పాలనా-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో శనివారం నుంచి ఆరు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా మహిళలు , పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి భాస్కర్ పర్యవేక్షణలో మహిళా భద్రతను పెంపొందించేందుకు, 'షి టీమ్'ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగుల భద్రత షి టీమ్ లక్ష్యం అని ఎస్సై తెలిపారు. మహిళలకు అమలు చేస్తున్న సంబందిత చర్యలు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, ట్రాఫిక్ నియమాలు, టీ -సేఫ్ యాప్ మరియు షీ టీమ్ లపై సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏదైన సహాయం కొరకు హెల్ప్‌లైన్ నంబర్లు డయల్ 100, రామగుండం షి టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700,మంచిర్యాల షి టీమ్ నంబర్ 8712659385 మరియు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని మాల్ ఉద్యోగులకు వివరించారు.

**టీ -సేఫ్ యాప్:**

మహిళల భద్రత కోసం టీ -సేఫ్ యాప్ ను మొబైల్లో డౌన్లోడ్ చేసుకుని, అత్యవసర పరిస్థితుల్లో దానిని ఉపయోగించే విధానం గురించి ఎస్సై ఉషారాణి వివరించారు.

**సైబర్ నేరాల పై మరియు సోషల్ మీడియా వేధింపులు:**

సోషల్ మీడియాలో (ఫేస్ బుక్ , ఇన్‌స్టాగ్రామ్ , వాట్సాప్ ) గుర్తు తెలియని వ్యక్తులతో స్నేహం చేయడం, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు పంచుకోవడం వంటి వాటితో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆన్లైన్ వేధింపులకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షి టీమ్ సిబ్బంది, మహిళా కానిస్టేబుళ్లు వనిత, శ్రీలత మరియు అసిస్టెంట్ స్టోర్ మేనేజర్ శ్రావణ్,డి మార్ట్ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుడు వావిలాల నవీన్ అకాల మృతి పట్ల ఏఐటియుసి నివాళి...

**- నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలి...**

**- నవీన్ భార్య కృష్ణవేణి ఉద్యోగాన్ని ఎద విధిగా కొనసాగించాలి...**

**- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు డిమాండ్...**



కోరుట్ల మే 2 (విజన్ ఆంధ్ర) : కోరుట్ల మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ కార్మికులుగా కొనసాగుతున్న వావిలాల నవీన్ మృతికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబానికి ప్రభుత్వపరంగా ఇచ్చే మట్టి ఖర్చుల తో పాటు ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని అన్నారు. గత సంవత్సరంలో కూడా కాంట్రాక్ట్ కార్మికులు కృష్ణవేణి కొనసాగుతున్నదని, గత తొమ్మిది నెల క్రితం డెలివరీ అయినందున ఆరోగ్యం బాగాలేక పనిచేయలేక బదిలీ మనిషిని పెట్టడం జరిగిందన్నారు.ఆమెకు యధావిధిగా కొనసాగించాలని కోరారు. ప్రమాదవశాత్తు కరెంటు వైర్లు తగిలి చనిపోవడంతో మృతి చెందిన వావిలాల నవీన్ కు ప్రమాద బీమా ఆర్థిక సాయం ప్రభుత్వపరంగా వెంటనే అందించి ఆదుకోవాలని కోరారు. కార్మికుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ ఉండడం పట్ల ఇట్లాంటి సంఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. డ్యూటీకి వచ్చి హాజరి వెయ్యమని అడిగితే వెళ్ళగొట్టడం సరికాదని,అలాంటి పరిస్థితుల్లో కార్మికుడు మనోవేదనకు గురి అవుతాడని ఆవేదన వ్యక్తం చేశారు. పనిలేని స్థితిలో అయోమయంలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీనికి పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులే వహించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు గంగారాం, రాజం, రమేష్, రవి, నవీన్, తదితరులు పాల్గొని నవీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.


# సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ఖమ్మం, మే 02( విజన్ ఆంధ్ర ) : సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలతో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ లో భాగంగా శనివారం సత్తుపల్లి లోని ఎమ్.ఆర్ గార్డెన్స్ నందు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పాల్గొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజలు తమ ప్రాంత సమస్యలను గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 10 ముఖ్యాంశాలను అజెండాగా తీసుకొని 99 రోజులపాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగిందని, గ్రామసభలు కూడా పూర్తి చేశామన్నారు. మండల స్థాయి సమావేశాల అనంతరం నియోజకవర్గ స్థాయిలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా ప్రతి సంబంధిత శాఖాధికారి కట్టుదిట్టంగా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా పింఛన్లు, రేషన్, విద్య, ఆరోగ్యం, తాగునీరు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ స్థాయి సిబ్బంది నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమ సభల్లో ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెంపొందించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం రాబోయే పథకాల అమలుకు ప్రణాళికలు రూపొందిచారని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజనం, ఇందిరమ్మ జీవిత బీమా, వికలాంగ విద్యార్థులకు వాహనాలు తదితర కొత్త పథకాల గురించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ కార్డులు కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని, తొందరగానే మంజూరు చేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ పేర్కొన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే లిమట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూలి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్‌లో సన్నబియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వచ్చిన సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ప్రతి సోమవారం పురోగతికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమీపంలోకి తీసుకువచ్చే ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తోందన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సమావేశాల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సమయపాలనతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అయ్యి, గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందాయని,ఎన్నో సమస్యలకు పరిష్కారం లభించాయని తెలిపారు. నిజమైన పేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పథకాలు అందుతాయని మరెన్నో పథకాలు త్వరలో పేద ప్రజలకు అందుతాయని దీమా వ్యక్తం చేశారు. ప్రజలందరికీ అన్ని శాఖ ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు తీసుకురావద్దని, ప్రభుత్వ అభివృద్ధిలో మీ అందరి సహకారం ఉండాలని స్థానిక ఎమ్మెల్యేగా నా పూర్తి సహాయ సహకారాలు మీ అందరికీ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రయానాబేగం, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మెహన్ నాయక్, సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్లు ఆనంద్ బాబు, నీరజ, కౌన్సిలర్స్, పంచాయతీల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్లు, ఎంపీడీవో లు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## రైతులకు రుణ మాఫీ ,రైతు బంధు వెంటనే విడుదల చేయాలని,పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతు అమరణ నిరాహార దీక్ష




అదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 02 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో... స్థానిక కలెక్టరేట్ ముందర అమరణ నిరాహార దీక్ష చేపట్టిన రైతు..ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండల కేంద్రానికి చెందిన. కే కిశోర్ రావ్..అనే రైతు... రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రబీ రైతు బంధులో మిగిలిన రైతుబంధును వెంటనే విడుదల చేయాలని... రవి పంటలైన శనగలు జొన్నలు చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని... ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనేతరుల కుటుంబాల భూమిని కుటుంబ విభజనకు ప్రభుత్వం అనుమతించాలని... విభజన చేసేటటువంటి భూమి విస్తీర్ణానికి మాత్రమే స్టాంపు డ్యూటీని విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ... ఆమరణ నిరాహార దీక్ష చేపట్టినట్టు రైతు తెలిపారు

## గొంతులో ఇరుక్కున్న మాంసం ఎముక

**- తొలగించిన వైద్యులు ఆడెపు నవీన్**





మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 02, (విజన్ ఆంధ్ర ) : మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రానికి చెందిన రాములు అనే 80 ఏళ్ల వయసు గల వృద్ధుడు శుక్రవారం రాత్రి భోజనం చెస్తూండగా అనుకోకుండా గొంతులో మాంసం ఎముక ఇరుక్కోవడం జరిగింది. దీంతో రాములు అస్వస్థత కు గురి కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే మంచిర్యాల లోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ కు తరలించారు. వైద్యులు నవీన్ ఆడెపు వైద్య పరీక్షలు నిర్వహించి, ఎండోస్కోపీ ద్వారా గొంతులో ఇరుకున్న మాంసం ఎముకను చాకచక్యంగా బయటికి తీశారు. రాములు ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. శనివారం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేశారు. దీంతో రాములు కుటుంబ సభ్యులు డాక్టర్ నవీన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సకల జనులందరికీ సంక్షేమ పథకాలు

**- ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూర్ వెంకట్**





**హైదరాబాద్, మే 2 (విజన్ ఆంధ్ర) :**
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక, అంబర్ పేట్ నియోజకవర్గ స్థాయి సమావేశంకు ప్రభుత్వ విప్ బల్మూర్ వెంకట్, బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు, వీ హనుమంతరావు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఇప్పటి వరకు అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, లబ్ధిదారుల వివరాలు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా కళ్యాణలక్ష్మి,షాదీముబారక్

**- తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**

**- పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్, మలిపెద్ది సుధీర్ రెడ్డి**



బోడుప్పల్,మే02 (విజన్ ఆంధ్ర): అన్నివర్గాల ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి అన్ని తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం కీసర కెబీఆర్ ఫంక్షన్ హాల్ లో మేడ్చల్ నియోజకవర్గంకు సంబంధించిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి లు హాజరై ఆడపడుచులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పం పిణీ పేదింటి ఆడుపచులకు వరమన్నారు. వీటి ని పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిహ్మా యాదవ్, ఆర్టిఏ మెంబర్జైపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,ఫీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,మేడిపల్లి తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి,ఆర్ఐ లు రాకేష్,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత

- ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం బ్యూరో, మే 03(విజన్ ఆంధ్ర) : జిల్లాలో ఆదివారం జరగనున్న నీట్2026 ప్రవేశ పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. పరీక్షలను ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లా పరిధిలోని మూడు కేంద్రాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష సమయంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలుగా నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని ఎస్పీ పేర్కొన్నారు. సింగరేణి ఉమెన్స్ కళాశాల, రామచంద్ర డిగ్రీ కళాశాల, సోషల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాల కేంద్రాల్లో పరీక్ష జరగనుండగా, మొత్తం 1048 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడరాదని, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిషేధమని తెలిపారు. అలాగే కేంద్రాల 500 మీటర్ల పరిధిలోని జిరాక్స్ కేంద్రాలు మే 3 ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మూసివేయాలని ఆదేశించారు. ఆదేశాలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## ప్రజా స్వారాన్ని వినిపిస్తూ నికర్సైన పత్రికేయిని సుజాతకు మంత్రి చేతుల మీదుగా పురస్కారం




విజన్ ఆంధ్ర (02) హైదరాబాద్ : నిజం కోసం పరుగెత్తే అడుగులు నిమిషానికో కథ చెప్పే కాలంలో, తన ప్రతిభతో ప్రజా సమస్యలపై నిరంతరం ప్రయాణం చేస్తూ ప్రతి సంఘటనలో వెలుగు వెతికి ప్రతి ప్రశ్నలో సత్యం కనుగొని సమాజానికి చూపే అద్దంల సుజాత రెడ్డి కొనసాగుతూ, మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా, ఏటా మీడియా రంగంలో ప్రతిభను గుర్తించి ఇచ్చే, హైబిజ్ పురస్కారం అందుకుంది, బిగ్ టీవీలో పాత్రికేయ వృత్తి నిర్వహిస్తూ, తన సామర్థ్యంతో ప్రజ మన్ననలు పొందిన సుజాత రెడ్డిని బిగ్ టివి యాజ మాన్యం మరియు ఆత్మీయులు అభినందనలు తెలిపారు.

# పిల్లలకు కష్టాన్ని అలవాటు చేయాలి

**- సూర్యాపేట పోలీస్ ప్రత్యేక చొరవ**
**- విద్యార్థులకు పోలీసు వేసవి వినోద శిబిరం.**
**- విజయాలను, అపజయాలను తీసుకుని తత్వం నేర్పించాలి.**
**- బాలల మానసిక ఉల్లాసానికి క్రీడలు, వ్యాయామం, డాన్స్ దోహదపడతాయి.**
**- బాలలు క్రమశిక్షణ, నిరంతర కృషితో భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలి.**
**- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ**





సూర్యాపేట మే 02:(విజన్ ఆంధ్ర) : పిల్లలకు వేసవి సెలవులు ప్రారంభమైనాయి విద్యార్థులకు, పోలీసు పిల్లలకు వేసవి వేడిమి నుంచి ఉల్లాసాన్ని కలిగించడానికి సూర్యాపేట జిల్లా పోలీసుల ప్రత్యేక చొరవతో విద్యార్థులకు వేసవి వినోద శిబిరం కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ వినోదవంతమైన శిబిరాన్ని జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పీ నర్సింహా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన యోగా, జుంబా డాన్స్, క్రీడలు మొదలగు ఉల్లాసభరితమైన కార్యక్రమాలలో విద్యార్థులు విల్లాసం, ఆనందోత్సవాలతో గడిపారు. బాలలతో కలిసి జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది జుంబ డాన్స్, యోగ చేసి క్రీడలు ఆడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ వేసవి వేల పిల్లలు రోడ్లపై, ఇతర కార్యక్రమాలలో ప్రమాదకరమైన స్థితిలో ఉండకూడదని విద్యార్థులకు, పోలీసు పిల్లల కోసం ప్రత్యేక చొరవతో ఈ వేసవి వినోద శిబిరాన్ని ఏర్పాటు చేశామని అన్నారు.యోగా చేయడం, డాన్స్, క్రీడలు, నాటికలు, పెయింటింగ్స్ లాంటివి పిల్లల మానసిక ఉల్లాసానికి, జ్ఞాపకశక్తి పెంపొందించడానికి, శారీరక దృఢత్వానికి ఉపయోగపడతాయని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారి అలవాట్లను గమనిస్తూ ఉండాలని తెలిపారు. కష్టపడే తత్వాన్ని అలవాటు చేయాలని, గెలుపు ఓటమిలను ఆస్వాదించే విధంగా ప్రేరేపించాలని సూచించారు. సోషల్ మీడియా, మొబైల్ ఫోన్స్ నుండి దూరంగా ఉంచాలని అన్నారు. పోలీసు కుటుంబాల సంక్షేమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని దీనిలో భాగంగానే జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీస్ సబ్సిడరీ సెంట్రల్ క్యాంటీన్ ఏర్పాటు చేశామని, అత్యాధునిక వ్యాయామశాలను ఏర్పాటు చేశామని, వాలీబాల్ క్రికెట్ మైదానాలను పరేడ్ మైదానాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పోలీసు వినోద శిబిరానికి హాజరైన విద్యార్థులు పిల్లలతో కలిసి స్వయంగా సరదాగా కాసేపు గడిపి క్రీడలు ఆడారు యోగా జుంబా డాన్స్ చేశారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర కారణాలతో అకాలంగా మరణించిన పోలీసు సిబ్బందికి ఈ సందర్భంగా నివాళి ఘటించారు.పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపి మంచి మార్కులు సాధించి పోలీస్ సిబ్బంది పుల్లలను సన్మానించి నగదు ప్రోత్సాహకం అందించారు. ఆర్మూడ్ కానిస్టేబుల్ శ్రీనువాస్ కుమార్తె భవ్యశ్రీ, మోతె పీస్ హోంగార్డ్ సురేష్ రెడ్డి కుమార్తె హర్షిత పదవ తరగతిలో మంచి మార్కులు సాధించారని సన్మానించి అభినందించారు. పిల్లలకు భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, అర్మూడ్ విభాగం డి.ఎస్.పి నరసింహ చారి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు వెంకటయ్య, రాజశేఖర్, అర్ఐ లు ప్రవీణ్ కుమార్, జానయ్య, ఎస్సైలు సాయిరాం, శ్రీకాంత్, ఐలయ్య, మహేష్, సైదులు, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, పోలీస్ ట్రాన్స్పోర్ట్ ఆర్ఎస్ఐ సురేష్, హోంగార్డ్స్ ఆర్ఎస్ఐ అశోక్, స్పెషల్ పార్టీ ఆర్ఎస్ఐ అశోక్, టెక్నికల్ టీం ఆర్ఎస్ఐ రాజశేఖర్, భరోసా సెంటర్ ఎస్సై మౌనిక, షీ టీం సిబ్బంది, ఆర్మూడ్ పోలీస్ సిబ్బంది, సూర్యాపేట పట్టణ రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించం

**- పేదల సంక్షేమానికి ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పథకాలు**
**- అర్హులందరికీ అందితేనే నెరవేరనున్న ప్రభుత్వ లక్ష్యం**
**- ప్రభుత్వ పథకాలు చేరవేసే బాధ్యత అధికారులపైనే ఉంది**
**- విధి నిర్వహణలో అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడాలి**
**- ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి**
**- బొంగ్లూర్ లో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక నియోజకవర్గస్థాయి సమావేశం**





ఇబ్రహీంపట్నం, మే 2 (విజన్ ఆంధ్ర ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రజలకు అందినప్పుడే సర్కార్ లక్ష్యం నెరవేరుతుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ బాధ్యత అధికారులపైనే ఉంటుందన్నారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే సహించబోమని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం మండలం బొంగ్లూర్ గేటు వద్ద ప్రమీదా గార్డెన్స్ లో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అబ్దుల్లాపూర్మెట్, మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ఆర్డీవో అనంతరెడ్డి సమావేశంలో చదివి వినిపించారు. అనంతరం, ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 6నుంచి గ్రామస్థాయిలో, మండల స్థాయిలో చేపట్టిన కార్యక్రమాలపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. వివిధ అంశాలపై అధికారులతో ఆరా తీసిన ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, రైతు భరోసా, పెన్షన్లు, డ్వాక్రా రుణాలు తదితర పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా అధికారులు దృష్టి సారించాలని చెప్పారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగి, పథకాలను ప్రజలకు చేరేలా చూడాలన్నారు. అంతకుముందు, వ్యవసాయ, వైద్యారోగ్య, ఐసీడీఎస్, ఐకేపీ, ఉద్యానవన, తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు గురునాథ్ రెడ్డి, చిలుక మధుసూదన్ రెడ్డి, ఆర్డీవో అనంత రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత ఈసీ శేఖర్ గౌడ్, జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ డీసీ నాయక్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగాన్ని వ్యతిరేకించి యువత మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి

**- రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 02,(విజన్ ఆంధ్ర ) : మాదకద్రవ్యాలు, గంజాయి వినియోగాన్ని వ్యతిరేకించి యువత మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల ఎం ఎం గార్డెన్స్ లో జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డ్రగ్ అవగాహన కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, భవిష్యత్తు నష్టాలను తెలుసుకొని సరైన మార్గంలో మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే చట్టపరమైన పరిణామాలు, సామాజిక ప్రభావాలపై విద్యార్థులకు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని, పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు గుర్తించినట్లయితే వారి సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సహాయం అందించడంతో పాటు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను వివరించి, సమాజంలో సన్మార్గాలపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఎక్కడైనా మాదకద్రవ్యాల విక్రయం జరిగినట్లయితే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని, యువత భవిష్యత్తును కాపాడాలని తెలిపారు. అనంతరం డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాలను వివరించే గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బోరంచు శ్రీకాంత్ రెడ్డి బాధ్యతల స్వీకారం





ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 02 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన లిబోరంచు శ్రీకాంత్ రెడ్డిలి శనివారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా అధికారులు ఆయనతో బాధ్యతలు స్వీకరింపజేసిన అనంతరం, వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య కుటుంబ సభ్యుల సమక్షంలో శ్రీకాంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కి, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కి, ప్రభుత్వ సలహాదారు పెద్ది సుదర్శన్ రెడ్డి కి, రాజ్యసభ సభ్యులు మరియు ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేముల నరేందర్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతుల సమస్యల పరిష్కారానికి తాను కట్టుబడి పనిచేస్తానని, రైతులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది, వివిధ రైతు మరియు కుల రాజకీయ సంఘాల నాయకులు, రైతులు పాల్గొని శ్రీకాంత్ రెడ్డిని శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంకేర్ జిల్లాలో విషాదం

**ఐఈడీ నిర్వీర్యం చేస్తుండగా పేలుడు నలుగురు జవాన్ల వీరమరణం**













చర్ల/ కాంకేర్/రాయపూర్, మే 2 (విజన్ ఆంధ్ర): ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో శనివారం భారీ విషాదం చోటుచేసుకుంది, మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను (ఐ ఈ డి) వెలికితీసి నిర్వీర్యం చేసే క్రమంలో జరిగిన ప్రమాదవశాత్తూ పేలుడులో నలుగురు భద్రతా సిబ్బంది అమరులయ్యారు. కాంకేర్ నారాయణపూర్ సరిహద్దు ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది కాంకేర్ ఎస్పీ నిఖిల్ రాఖేచా తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం చిన్నబెఠియా పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు డీ–మైనింగ్, ఏరియా డామినేషన్ మరియు సెర్చ్ ఆపరేషన్‌ను చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టులు భూమిలో పాతిపెట్టిన ఐఈడీలను గుర్తించిన పోలీసులు, వాటిని నిర్వీర్యం చేసే ప్రక్రియను ప్రారంభించారు.అయితే, ఐఈడీని నిర్వీర్యం చేస్తుండగా అది ఒక్కసారిగా శక్తివంతంగా పేలిపోయింది. ఈ ధాటికి కాంకేర్ డీఆర్‌జీ (డి ఆర్ జి) బృందానికి చెందిన నలుగురు సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు ,వీరిలో ముగ్గురు జవాన్లు ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.

**అమరులైన వీర జవాన్లు**

ఈ ఘటనలో దేశ సేవలో ప్రాణాలర్పించిన వీరులు సుఖ్రామ్ వట్టి (ఇన్‌స్పెక్టర్) కృష్ణా కొమ్రా (కానిస్టేబుల్) సంజయ్ గఢపాలే (బస్తర్ ఫైటర్ కానిస్టేబుల్) పరమానంద్ కొర్రామ్ (బస్తర్ ఫైటర్ కానిస్టేబుల్ - రాయపూర్‌లో చికిత్స పొందుతూ మరణించారు, బస్తర్ రేంజ్ ఐజీ సుందరరాజ్ పట్టిలింగం మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా లొంగిపోయిన మావోయిస్టులు ఇచ్చిన సమాచారం మేరకు అటవీ ప్రాంతాల్లో పోలీసులు వందలాది ఐఈడీలను స్వాధీనం చేసుకుని నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. ప్రజల మరియు భద్రతా దళాల ప్రాణాలను కాపాడే ఉద్దేశంతో సాగిస్తున్న ఈ డీ–మైనింగ్ ప్రక్రియలో శనివారం అనుకోని విధంగా జరిగిన ఈ పేలుడులో నలుగురు జవాన్లను కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో బస్తర్ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. అమర జవాన్ల త్యాగాలను స్మరిస్తూ పోలీస్ శాఖ నివాళులు అర్పించింది.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.